నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 22 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 90 | వెల: రూ.7 | పేజీలు: 12+12
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గాదె ఇన్నయ్య అరెస్ట్



ఉదయం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (NIA) అధికారులు తెలంగాణలోని జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండలంలోని "మా ఇల్లు ప్రజాధరణ ఆశ్రమం" నుంచి ఆశ్రమ నిర్వాహకుడు, తెలంగాణ ఉద్యమకారుడు,సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్య ను అరెస్ట్ చేశారు. ఇన్నారెడ్డి మావోయిస్టులకు మద్దతుగా మాట్లాడాడని,ఇటీవల ఎన్ కౌంటర్ లో మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి (అలియాస్ వికల్ప్) అంత్యక్రియల సభలో మావోయిస్టులకు అనుకూలంగా ప్రసంగించి, ప్రజలను చట్టవిరుద్ధ చర్యలకు ప్రేరేపించారని ఇన్నారెడ్డి పై అన్‌లాఫుల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్ (UAPA) కేసు నమోదు చేశారు.

- హైదరాబాద్, డిసెంబర్ 21 (నినాదం)

2

# నన్ను దూషించడమే కాంగ్రెస్ పని

### ఇవాల్టి దాక కథ వేరు.. రేపట్నుంచి వేరు..

### కాంగ్రెస్ సర్కార్‌కు కేసీఆర్ వార్నింగ్

## తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశం

### నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించి ఉద్యమ కార్యాచరణపై చర్చ



**పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ అధినేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి మౌనంగా ఉన్నానని.. ఇక తప్పనిసరి పరిస్థితి అని బయల్దేరానని తెలిపారు. అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని ఎండగడతానని పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామ గ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతామని తెలిపారు. వాటికి తానే స్వయంగా హాజరవుతానని తెలిపారు. ప్రజా క్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు.**

-హైదరాబాద్, డిసెంబర్ 21 (నినాదం)

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్‌ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం ప్రారంభమైంది. మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేసీఆర్, తనను దూషించడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అసహనం వ్యక్తం చేశారు. తాను చనిపోవాలని శాపాలు పెట్టడమే వారి విధానంగా అర్థమవుతుందని ఆక్షేపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్న ఆయన, పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలైతే బీఆర్ఎస్ సత్తా ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాము ఎక్కడా అహంకార వైఖరి ప్రదర్శించలేదని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఒక్క పాలసీని కూడా

...మిగతా 2లో



బంగ్లాదేశీయుల అక్రమ చొరబాటుదారులకు

## కాంగ్రెస్ సాయం

### కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేడు: మోదీ

### అసోంలో రూ.10,601 కోట్లతో నిర్మించనున్న రియా ప్లాంట్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన

### ఎరువుల ప్లాంట్‌లు మూతపడిన కాంగ్రెస్ పట్టించుకోలేదని ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 (నినాదం):** దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగఢ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి

...మిగతా 2లో

## తెలంగాణలోనే తదుపరి ఎస్‌ఐఆర్



### సీఈసీ జ్ఞానేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబర్ 21 (నినాదం):** తదుపరి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) తెలంగాణలోనే అని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన బీఎల్‌వోల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎస్‌ఐఆర్‌ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సగటున ఒక్కో బీఎల్‌వోకు 930 మంది ఓటర్లు వస్తారని పేర్కొన్నారు.

## మహాజాతర పోస్టర్ విడుదల చేసిన సీఎం

**2026 జనవరిలో జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర పోస్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండాసురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.**

- హైదరాబాద్, డిసెంబర్ 21 (నినాదం)



2

### ప్రశాంత్ కిశోర్

## కొత్త మిషన్

### ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్ హాట్ టాపిక్‌గా

- ప్రియాంకా గాంధీతో పీకే భేటీ
- నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపైనే ప్రధాన చర్చ?
- ఇండియా కూటమిలో జన్ సురాజ్ చేరుతుందనే అంచనాలు

2



## కన్హా శాంతివనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 21 (నినాదం):** భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుందని తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలని సూచనలు చేశారు. రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు

...మిగతా 2లో



## తెలంగాణలో మరో ఎన్నికలకు నగారా!

### ఫిబ్రవరిలో నోటిఫికేషన్..?

2

## కూల్చిన చోటే మమ్మల్నీ చంపేయండి



మీడియా ముందు విలపిస్తున్న మల్లేష్ కుటుంబం

కూతురు పెల్లికోసం దాచుకున్న పైసలతో ఉపాధికోసం ఓ గూడు నిర్మించుకుంటే ఎమ్మెల్యే మనుషులమంటూ వచ్చి కూల్చివేసారని,నలభై ఏళ్ల మా కష్టం నేలపాలుచేసారని,ఇప్పుడు మేమెట్లా బ్రతకాలని,కూల్చిన చోటే మా కుటుంబాన్నీ చంపేయండని ఓ మహిళ రోదిస్తూ మాట్లాడిన మాటలు పెద్ద ప్రజా ఉద్యమాన్ని రేకెత్తించాయి.

- గోదావరిఖని, డిసెంబరు 21 (నినాదం)

### కూతురు పెండ్లి పైసలతో కట్టుకున్నం..

- బ్రతుకుదెరువైన ఆ గూడును అర్ధరాత్రి కూల్చిండ్రు
- నలభై ఏళ్ల మా కష్టం ఒకే రోజు నేలమట్టం చేసారు
- 'ఖని'లో జీవనోపాధికోల్పోయిన ఓ మహిళ ఆవేదన
- న్యాయంకోసం బైటాయింపు, అఖిలపక్షాల మద్దతు

స్థానికంగా ఉన్న అన్నిరాజకీయ పార్టీల నేతలతో పాటు సామాన్య ప్రజల్ని సైతం అందులో భాగస్వాముల్ని చేసాయి. వివరాలిలా ఉన్నాయి.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో కొంత కాలంగా కొనసాగుతున్న కూల్చివేతలలో భాగంగా సిరిశెట్టి మల్లేష్ అనే వ్యక్తి పాన్ షాప్ కూల్చివేతకు గురైంది.దీనిని నిరసిస్తూ ఆదివారం ఉదయం సదరు మల్లేష్ భార్యా పిల్లలతో కలిసి తమ ఉపాధి గూడును అక్రమంగా కూల్చారని,అక్కడే తమనీ చంపేయాలని

...మిగతా 2లో

## ఎంజీనరేగా స్థానంలో జీ రామ్ జీ

### ఆమోదం తెలిపిన రాష్ట్రపతి

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.**

- న్యూఢిల్లీ, డిసెంబర్ 21 (నినాదం)



2



## ఆర్ఎస్ఎస్‌కు రాజకీయ అజెండా లేదు

### సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టి కోణంతో చూడద్దు.. మోహన్ భాగవత్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 (నినాదం):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఎటువంటి రాజకీయ అజెండా లేదని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన సంఘ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారని ఇది చాలా తప్పని మోహన్ భాగవత్ హెచ్చరించారు. ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి కేంద్రంలో అధికారం ఏర్పాటు చేయడంతో పాటు చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. అయితే చాలా మంది బీజేపీకి బ్యాక్‌గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందంటుంటారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ రెండింటి భావజాలాలు

...మిగతా 2లో



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి ఆధ్వర్యంలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సీఎం రేవంత్ తదితరులు

## నన్ను దూషించడమే కాంగ్రెస్ పని

మొదటి పేజీ తరువాయి

తేలేదన్నారు. హిల్ట్ పాలసీని మాత్రం రియల్ ఎస్టేట్ కోసమే తీసుకువచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు యూరియా రైతుల ఇంటికి, చేను వద్దకు వచ్చేదన్న కేసీఆర్, ఇప్పుడు ఏకంగా యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో నిలబడే దారుణమైన పరిస్థితి నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలు ప్రకటించకపోగా, ఉన్న వాటిని ఆపేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గర్వంతో ఎగిరే కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని బీఆర్ఎస్ హయాంలో అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని కేసీఆర్ గుర్తుచేశారు. ఆరోగ్య శ్రీ మొత్తాన్ని రూ. 2 లక్షలు ఉంటే రూ.5 లక్షలకు పెంచామన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని, కేసీఆర్ కిట్ లాంటి పథకాలను కూడా నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాచి రంపాన పెడుతోందని ధ్వజమెత్తారు. రైతులకు నీళ్లు ఇచ్చే చెక్ డ్యామ్‌లను పేల్చివేయడం దారుణమన్న ఆయన మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కూల్చినవాళ్లు పాతాళంలో ఉన్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు, నల్గొండ జిల్లాలను అద్భుతంగా తీర్చిదిద్దామని చెప్పారు. 90 శాతం పనులు పూర్తయిన పాలమూరు–రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వ పెద్దలు ఎందుకు పడావు పెట్టారు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని నిలదీశారు.

**హాజరైన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు :**

ఈ సమావేశానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ ఎంపీలు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించి ఉద్యమ కార్యాచరణ, రాష్ట్రంలో రైతుల సమస్యలు, ఇతర అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సమావేశం అనంతరం పలు విషయాలపై మాజీ సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడనున్నారు.

## బంగ్లాదేశీయుల అక్రమ చొరబాటుదారులకు కాంగ్రెస్ సాయం

మొదటి పేజీ తరువాయి

225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. "కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది" అని నరేంద్ర మోదీ అన్నారు.

## గాదె ఇన్నయ్య అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

ఇన్నయ్య నివాసం కూడా అయిన అనాథాశ్రమంలో NIA అధికారులు సోదాలు నిర్వహించారు. అనేక మంది పోలీసులను ఆశ్రమం చుట్టూ మోహరించి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆశ్రమంలో ఉన్న పిల్లలు మీడియాకు తెలిపారు. పదుల సంఖ్యలో పోలీసులు ఆశ్రమంలోకి దూసుకవచ్చారని వారు ఆరోపించారు. (ఈ ఆశ్రమంలో దాదాపు 200 మంది అనాథ పిల్లలి ఆశ్రయం పొందుతున్నారు.) ఇన్నయ్యకు చెందిన రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆయనను హైదరాబాద్‌కు తరలించి నాంపల్లిలోని NIA స్పెషల్ కోర్టులో హాజరుపరచగా, 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఈ అరెస్ట్ తెలంగాణలో కలకలం రేపింది. ఇన్నయ్య అరెస్టు ను అనేక ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, హక్కుల సంఘాలు ఖండించాయి. ఇన్నయ్యను తక్షణం విడుదల చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసికోవాలని పలువురు తెలంగాణ వాదులు కోరుతున్నారు.

## ఆర్ఎస్ఎస్‌కు రాజకీయ అజెండా లేదు

మొదటి పేజీ తరువాయి

దాదాపు ఒకటే అని అంటుంటారు. అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు. స్వయంసేవక్ సంఘ్ భావనలను సంకుచిత భావజాలంతో చూడడం చాలా తప్పని మోహన్ భగవత్ అన్నారు. "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు. ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు. కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది". అని ఆయన తెలిపారు.

# కన్హా శాంతివనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

మొదటి పేజీ తరువాయి



హాజరయ్యారు. సీపీ రాధాకృష్ణన్, జిష్ణుదేవ్‌వర్మ, శ్రీధర్‌బాబు ఒకే వేదికపై ధ్యానం చేశారు. డిసెంబరు 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రకటించిందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం, యోగాలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. మన దేశం ఓ ఆధ్యాత్మిక కేంద్రమని, వికసిత్ భారత్‌లో ఆర్థిక అభివృద్ధే కాదని, దేశ శాంతి కూడా భాగంగా ఉంటుందని పేర్కొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. శాంతి, సామరస్యం, ఆధ్యాత్మికతను ఈ సంస్థ ప్రోత్సహిస్తోందని అన్నారు. అందరూ ధ్యానం చేసేలా శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్ (దాజీ) చొరవ చూపుతున్నారని తెలిపారు.
"భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తోంది. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలి. డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంగా యూఎన్‌వో ప్రకటించింది. యోగా, ధ్యానం చేయడంలో భారత్ ఎప్పుడూ ముందుంటుంది. భారతదేశం ఓ ఆధ్యాత్మిక కేంద్రం. వికసిత్ భారత్–2047 లక్ష్యంగా ప్రధాని మోదీ పని చేస్తున్నారు. వికసిత్ భారత్‌లో ఆర్థికాభివృద్ధే కాదు, దేశ శాంతి భాగంగా ఉంటుంది." – సీపీ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి

వర్చువల్ ద్వారా లక్ష మందితో ధ్యానం : ధ్యానం వల్ల అన్నింటిని జయించవచ్చన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వేదాలు ,ఉపనిషత్తులు, భగవద్గీత ధ్యానం గురించి ప్రస్తావించాయని తెలిపారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించవచ్చని దాజీ వివరించారు. మనసు కేంద్రంగా ధ్యానం చేస్తే సత్ఫలితాలు ఉంటాయని అన్నారు. రాత్రి 8 గంటలకు కన్హా శాంతివనం వేదికగా వర్చువల్ ద్వారా లక్ష మందితో ధ్యానం చేయిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ధ్యానం కోసం meditationday.global/en లో లాగిన్ అవ్వండి.
మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుంది : ధ్యానంతో ప్రశాంతంగా ఉండొచ్చని కమలేశ్ డి.పటేల్ (దాజీ) అన్నారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించొచ్చని తెలిపారు. మనసు కేంద్రంగా ధ్యానం చేస్తే సత్ఫలితాలు ఉంటాయని, మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుందని అన్నారు. తద్వారా సునాయాసంగా విజయాలు సాధించొచ్చని, ధ్యానం చేశాక వచ్చే మార్పును మనం గమనించొచ్చని తెలిపారు. 170 దేశాలు ఇవాళ మెడిటేషన్ జరుపుతున్నాయని, 2,600 మెడిటేషన్ సెంటర్లలో మెడిటేషన్ చేస్తున్నారని వివరించారు

**ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటంటే? :**

జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకోవచ్చు. మానసిక ఒత్తిడి జయించవచ్చు. నిత్య సాధనతో ఆటపాటలు, చదువులో రాణించవచ్చు. నిద్రలేమిని అధిగమించవచ్చు. పిల్లల్లో ఓపిక, క్రమశిక్షణ, సహనం అలవడుతుంది. రక్తపోటు, గుండె జబ్బులు, ఇతర అనారోగ్య సమస్యలు అధిగమించవచ్చు

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 (నినాదం):** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న దిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.
తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిశోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. ''ఇది కూడా ఒక ప్రశ్నేనా?'' అన్నారు. ''కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?'' అని ప్రియాంక పేర్కొన్నారు.
ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి. ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై



ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియా గాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.
ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయ పరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు.
భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.
ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని 'ఈటీవీ భారత్' పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే ప్రియాంకా గాంధీ, మమతా బెనర్జీ లాంటి నేతలను పీకే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి.
బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు. ఆయన జనవరి 15 తర్వాత రాష్ట్రంలో మళ్లీ పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. బిహార్‌లోని ప్రతీ బ్లాక్‌ను కవర్ చేస్తూ ఈ యాత్ర ఉంటుందని జన్ సురాజ్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలకు పార్టీని ఇప్పుడే విస్తరించాలా వద్దా అనే దానిపైనా జనవరి 15 కంటే పీకే ఒక నిర్ణయాన్ని తీసుకుంటారని తెలుస్తోంది.
"జన్ సురాజ్ పార్టీని దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింప చేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. చాలా రాష్ట్రాల వాళ్లు ఈవిషయంపై పీకేకు విన్నపాలు చేశారు. కానీ ఆ విషయంలో మేం తొందరపడం. తొలుత మా ఫోకస్ మొత్తం బిహార్ రాష్ట్రంపైనే ఉంటుంది. తగిన సమయం వచ్చినప్పుడే బిహార్ అవతల జన్ సురాజ్ పార్టీని

## పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్... ఎస్ఎల్‌బీసీ, దిండి ఎందుకు పూర్తి చేయలేదు?

**నీటిపారుదలశాఖ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, డిసెంబర్ 21 (నినాదం):** పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్.. పాలమూరు, ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని తెలంగాణ నీటిపారుదలశాఖ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కేసీఆర్ చేసిన విమర్శలపై మంత్రి ఉత్తమ్ స్పందించారు.
''పాలమూరు, దిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రజలు కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అవాస్తవాలు చెప్పడం పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్‌కు తగదు. రూ.లక్షల కోట్లు అప్పులు తెచ్చినా.. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. కృష్ణా జలాలు కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా ముందుకెళ్తోంది. కృష్ణా జలాల విషయంలో పాలమూరు, నల్గొండ జిల్లాలకు అన్యాయం చేసింది కేసీఆరే. రాష్ట్ర ఏర్పాటుకు ముందున్న పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు? తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కేసీఆర్.. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోవడానికి కారణం కేసీఆర్. కూలిపోయిన ప్రాజెక్టులు కట్టి ఇప్పుడు ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారు. కాళేశ్వరం నిర్మాణ తీరును నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సుప్రీంకోర్టు జడ్జి కూడా తప్పుబట్టారు. కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టు అంచనాలు పెంచారు'' అని మంత్రి ఉత్తమ్ విమర్శనాస్త్రాలు సంధించారు.

## మహాజాతర పోస్టర్ విడుదల చేసిన సీఎం

ఈ గిరిజన మహాజాతరను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ కుంభమేళాగా పిలిచే సమ్మక్క–సారలమ్మ మహాజాతరకు 2026 జనవరి 28న ప్రారంభం కానుంది. 28 బుధవారం నాడు సారలమ్మ గద్దెలపైకి చేరుకుంటుంది. 29 గురువారం నాడు సమ్మక్క తల్లి గద్దెలపైకి వస్తుంది. జనవరి 30 శుక్రవారం భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. అనంతరం జనవరి 31వ తేదీన దేవతలు తిరిగి వనప్రవేశం చేస్తారు. సమ్మక్క–సారక్క జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇది వరకే రూ.150 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో జాతర జరిగే ప్రాంతంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయనున్నారు. ఆసియాలోని అత్యంత పెద్దదైన ఈ జాతరకు దేశవ్యాప్తంగా భక్తులు తరలివస్తారు.

# కూల్చిన చోటే మమ్మల్ని చంపేయండి






రాత్రయినా దీక్ష విరమించని అఖిల పక్ష నేతలు

మొదటి పేజీ తరువాయి

బైఠాయించారు. కాగా ఇది తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నేతలు సదరు కుటుంబానికి మద్దతుగా నిలిచారు. ఆ కూల్చినచోటే టెంటు వేసుకుని శాంతియుత దీక్ష నిర్వహించారు. వీరిలో బీజేపీ నేతలు కొండపర్తి సంజీవ్, కందుల సంధ్యారాణి, సోమారపు లావణ్య తదితరులు ఉన్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అక్కడినుండి ఖాళీచేయించే ప్రయత్నం చేసినా నేతలు ససేమిరా అనటంతో వెళ్లిపోయారు.

# తెలంగాణలో మరో ఎన్నికలకు నగారా..!

## ఫిబ్రవరిలో నోటిఫికేషన్..?



**హైదరాబాద్, డిసెంబర్ 21 (నినాదం):** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో గెలవగా.. బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. మొత్తం మూడు విడతలుగా ఎన్నికలు జరగ్గా.. 1205 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 11,497 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 1,25,23,137 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 85.360 శాతం పోలింగ్ నమోదైంది. కాంగ్రెస్ మద్దతుదారులు 7,010, బీఆర్ఎస్ మద్దతుదారులు 3502 మంది గెలిచారు. ఇక బీజేపీ 688 స్థానాలను దక్కించుకుంది. సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఓటర్ల సమగ్ర సవరణ జాబితా సిద్ధం చేయాల్సి ఉండటం వల్ల ఈ ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతోంది. వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర సవరణ జాబితా విడుదల చేసే అవకాశముంది. ఈ జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ న్యాయపరమైన చిక్కుల వల్ల ఆగిపోయాయి. ఓటర్ల సవరణ జాబితా వచ్చిన తర్వాత ఈ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఓటర్ల సవరణ జాబితా అందిన తర్వాత వార్డుల వారీగా ఓటర్ల విభజన చేయాల్సి ఉంటుంది. దీంతో జనవరి చివరి నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇక ఫిబ్రవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని తెలుస్తోంది. అలాగే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాల్సి ఉంది. అయితే మున్సిపల్ వార్డుల విభజనకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇంకా ఈసీకి అందించలేదు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. దీంతో ఫిబ్రవరిలో మిగిలిన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశముందని సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన జోష్‌లో కాంగ్రెస్ ఉండగా.. రాబోయే ఎన్నికల్లో కూడా గట్టి పోటీ ఇవ్వాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

## కూల్చివేతల బాధితులంతా ఏకీకృతం కండి

**బీఆర్ఎస్ రాష్ట్ర నేత కౌశిక హరి**



ఆఫ్ట్రాల్ మక్కాన్ సింగ్ కు ఎందుకు భయపడుతుండ్రు. బీఆర్ఎస్ రాష్ట్ర నేత కౌశిక హరి సైతం నిరసన శిభిరంలో భాగస్వాములయ్యారు.స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్,మున్సిపల్,పోలీసు అధికారులపై ధ్వజమెత్తారు. కూల్చివేతలపై నిరంతరం మాట్లాడి తమకే సిగ్గేస్తుందేకానీ ఆ కూల్చేటోనికి అయితే సిగ్గు వస్తలేదన్నారు. అరేయ్ మక్కాన్ సింగ్ నీకు ఏం కోపం రాఈ ఊరు మీద ఇట్లా విరుచుకు పడ్తున్నవ్ అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక్కడి బాధితులంతా ఎందుకోసం భయపడుతున్నారో తనకు అర్థం కావటంలేన్నారు. ఏండ్ల తరబడి ఆయా రకాల చిన్నా చితకా పనులు చేసుకుని జీవనం సాగించేవాళ్ల బ్రతుకుల్ని ఎందుకు కూలగొడుతున్నావంటూ హరి ప్రశ్నించారు. నీలా దొంగతనాలు చేసి విల్లాలు కట్టినట్టు కాదు నిజాయితీతో నిర్మించుకుంటే తెలిసేది నీకు ఇంటి విలువ ఏంటో అని వ్యాఖ్యానించారు. ఇంకా ఈ ఊరుని ఏం చెయ్యదలుచుకున్నావో చెప్పాలన్నారు. కూల్చి వేతలు అభివృద్ధి ఎట్లా అయితది రా బైయ్ అని హరి ప్రశ్నించారు. ఈ కూల్చి వేతలు తప్ప మక్కాన్ సింగ్ చేసింది ఏమీ లేదన్నారు. ఇంత జరుగుతా ఉంటే ఊరు మొత్తం ఎందుకు చోద్యం చూస్తోందో అర్థంకావటం లేదన్నారు. ఎంతో చైతన్యవంతమైన ప్రాంతంగా గుర్తింపుగల గోదావరిఖని నేడు అస పదానికే సిగ్గు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కార్మిక నేతలు, యువకులు,స్థానిక కళాకారులు మొదలగు సమూహాలు దేనికోసం భయపడుతున్నరంటూ మీడియా ముఖంగా అడిగారు. దయ చేసి ఓసారి ఆలోచించండని హరి విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మక్కన్ సింగ్ నేడు తన కుక్కలని పెట్టి మొరిగిస్తాడని ఆయన జ్యోష్యం చెప్పారు.

# అక్రమార్కుల చెట్టాపట్టాల్

**కూకట్ పల్లి జోనల్ టౌన్ ప్లానింగ్ మాయాజాలం**

**సిపి, ఏ సి పి, సెక్షన్ అధికారుల అక్రమ దందా,,,?**

**పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు**

**ప్రభుత్వ ఆదాయానికి తీరని గండి**





**కూకట్ పల్లి, డిసెంబర్ 21 (నినాదం) :** జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ పరిధిలో అక్రమార్కులు చెట్టాపట్టాల్ వేసుకుంటున్నారు. ఇందులో ఒకవైపు కూకట్ పల్లి, మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు కాగా మరోవైపు అక్రమ నిర్మాణదారులు కావడం విశేషం. టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా తమ ఉద్యోగ ధర్మాన్ని గాలికి వదిలేశారు. వీరు భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో పాటు అక్రమ నిర్మాణాలు జరగకుండా చూస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా తమ స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారు. అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయలు అక్రమ ఆస్తులు కూడబెడుతున్నారన్న విమర్శలు మూటగట్టుకున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఈ విమర్శలకు పూర్తి బలాన్ని చేకూర్చేలా ఉన్నాయి. కూకట్ పల్లి, మూసాపేట్ జంట సర్కిళ్లలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇక్కడ సెక్షన్ అధికారులు మొదలుకొని ఏసీపీ, జోనల్ సిపిలు అవినీతి కంపులో మునిగిపోయారు. అక్రమ నిర్మాణాల విస్తీర?ం, అదనపు అంతస్తుల ఆధారంగా ఒక్కో అంతస్తుకు సుమారు ఐదు లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. టీఎస్ బిపాస్ కంటే ముందు వీటిని నివారించడానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించేవారు. టీఎస్ బి పాస్ వచ్చిన తర్వాత ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా తయారైంది పరిస్థితి. ప్రతి 15 రోజులకు ఒకసారి పర్యవేక్షణ చేసి అక్రమ నిర్మాణాల నివేదికలను న్యాక్ ఇంజనీర్లు అధికారులకు అందజేయాలి. దీని ఆధారంగా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు భవన నిర్మాణదారునికి నోటీసులు అందజేయాలి. తదుపరి భవనాలు సీజ్ చేయడం కానీ, కూల్చివేతల ప్రక్రియ చేపట్టడానికి కానీ వారు ఉన్నతాధికారులకు నివేదించాలి. అక్కడి నుండి అనుమతులు వస్తే తప్ప సర్కిల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అవకాశం లేదు. దీనికి తోడు కూల్చివేతలు చేపట్టాల్సి వస్తే కేవలం ఎస్ టి ఎఫ్ బృందాలు మాత్రమే చేయాలి. వెరసి ఈ ప్రక్రియ పూర్తిగా అధికారులకు కావాల్సినంత అవినీతి చేసుకునేందుకు వెసులుబాటును కల్పించినట్లు అయింది. ఎవరు ప్రశ్నించిన ఈ విధానంలో భాగంగా ఒకరిపై ఒకరు బొంకుకొని కాలయాపన చేస్తున్నారు. ఈ కాలయాపన చేయాలి అంటే అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు అధికారులకు సంత ృప్తికరంగా ఆమ్యామ్యాలు ముట్ట చెప్పుకోవాల్సి వస్తుంది. అనుమతులు, టిడిఆర్ లు తదితరాలకు డబ్బులు వెచ్చించడం కంటే, అధికారులకు లంచాలు ఇచ్చుకోవడం అక్రమ నిర్మాణదారులకు కూడా సులువైన మార్గం అయింది. స్థానిక అధికారులకు లంచాలు ఇస్తే వారు ఎలాంటి ఇబ్బంది లేకుండా భవనాలు నిర్మించుకుంటున్నారు. లంచాలు తీసుకున్నందుకు క ృతజ్ఞతగా అధికారులు కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి కావలసిన మెలకువలను ఎప్పటికప్పుడు వారికి అందజేస్తున్నారు. ప్రశ్నించిన వారికి అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. ఈ విధంగా జరుగుతున్న కాలయాపనలో భవన నిర్మాణాలు పూర్తవుతాయి. ఈ రకంగా ఇరుపక్షాలు అక్రమార్కులుగా మారి చెట్టాపట్టాల్ వేసుకోవడంతో ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండి పడుతుంది. లంచం వసూలు చేసే దగ్గర సెక్షన్ అధికారి మాత్రమే కనిపించినప్పటికీ, ఏసిపి, సీపీలతోపాటు ఉన్నతాధికారులకు కూడా అందులో వాటా వెళుతుందన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. అందుకోసమే ఏది ఏమైనా అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉండగా టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అధికారుల కొరత కూడా అదే విధంగా ఉంది. గతంలో ఒక్కో జిహెచ్ఎంసి డివిజన్ కు ఒక్కో సెక్షన్ అధికారి ఉండేది. ఇప్పుడు సర్కిల్ మొత్తానికి కూడా ఒక్క సెక్షన్ అధికారి లేని పరిస్థితి నెలకొంది. కూకట్ పల్లి సర్కిల్ కు సెక్షన్ అధికారిగా వ్యవహరిస్తున్న మధు కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పూర్తిస్థాయి బాధ్యుడుగా ఉంటూ, ఇక్కడ ఇన్చార్జి సెక్షన్ అధికారిగా కొనసాగుతున్నారు. మూసాపేట్ సర్కిల్ కు కిరణ్ కుమార్ రెడ్డి ఒకరే సెక్షన్ అధికారిగా ఉన్నారు. 5, 6 డివిజన్లు కలిగిన ఈ సర్కిల్ లకు ఒక్క సెక్షన్ అధికారి ఏమాత్రం సరిపోరు. వీరు కేవలం ఆఫీసు కార్యకలాపాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన కొరవడింది. క్షేత్రస్థాయిలో న్యాక్ ఇంజనీర్లు పరిశీలన చేసి నివేదికలు అందిస్తున్నప్పటికీ కేవలం చర్యలు తీసుకోవడం కూడా అధికారుల చేత కావడం లేదు. ఐదు సర్కిల్స్ ఉన్న ఈ జోనల్ కు కేవలం మూడు మాత్రమే ఎస్టీఎఫ్ బృందాలు ఉన్నాయి. అవి కూడా టెండర్ కాలం పూర్తయి నెల గడుస్తున్నా ఇప్పటివరకు కొత్త టెండర్లు రాలేదు. అంటే నెల రోజులుగా వాటి కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ పరిణామాలన్నీ అక్రమ నిర్మాణదారులకు వీలైనంత వెసులుబాటును కల్పిస్తున్నాయి. చాలామంది బిల్డర్లు గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఐదు నుండి ఆరు వరకు నిర్మిస్తున్నారు. ఇదే అదునుగా అధికారులకు లంచాల పంట పండుతుంది. ఈ వ్యవహారంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన విజిలెన్స్ అధికారులు ఈ పాపంలో భాగస్వాములైనట్లున్నారు. కనీసం ఇటుపక్క కన్నెత్తి కూడా చూడడం లేదు. ఈ జంట సర్కిల్లో జరుగుతున్న అవినీతిపై ఉన్నతాధికారులు ద ృష్టి సారించి, ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలు జరగకుండా నివారించి, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ కీ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, (ఇప్పుడు టీవిఎస్ ఆటోమొబైల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసినది). దాని కార్పొరేట్ కార్యాలయము నం. 58, ఎల్డమ్స్ రోడ్, తేనంపేట్, చెన్నై-600018 వారి సూచనలమేరకు దిగువ తెలిపిన వాహనాల యాజమానులు (సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీలు, ఫైనాన్షియర్స్ తో కలిపి), సర్వీస్ మరమ్మత్తుల కోసం నా క్లయింట్ వర్క్ షాప్ లో వదిలివేసిన వారు వాహనాల యొక్క మరియు ఈ తేదీ వరకు సదరు వాహనాల డెలివరీ తీసుకొనని వారు మరియు నా క్లయింట్‌కు మరమ్మత్తు బిల్స్ నిమిత్తం రావలసిన బకాయిలు పరిష్కరించని వారికి కూడా ఈ నోటీసు జారీచేయడమైనది. నా క్లయింట్ ద్వారా యజమానులకు విడిగా వ్యక్తిగతంగా రిమైండర్లు పంపినప్పటికి నా క్లయింట్ వర్క్ షాప్ నుండి దిగువ తెలిపిన వాహనాలను తీసుకవెళ్ళుటకు ఎవరు రాలేదు. కావున సంబంధిత యజమానులను ఏవైన చెల్లించదగినవి ఇతర చార్జీలు చెల్లింపు తేది వరకు చెల్లించని మొత్తంపై వడ్డీతో కలిపి మరమ్మత్తుల బిల్స్ నిమిత్తం రావలసిన బకాయి మొత్తాన్ని పరిష్కరించడం ద్వారా నాక్లయింట్ నుండి వారి వాహనాలను తీసుక వెళ్ళల్సిందిగా వారి కోరుతూ ఈ తుది బహిరంగ ప్రకటన జారీచేయడమైది.

తదుపరి ఎవరైన వక్తి / ఫైనాన్స్ కంపెనీ వాహనానికి సంబంధించి క్లయిములు, హక్కు లేదా డిమాండ్ లేదా ఎవరైన వ్యక్తీ చెల్లుబాటగు ఏదైన అక్షేపణ కలిగి ఉంటే ఈ ప్రచురణ తేది నుండి ఏడూ (7) రోజులలోగా పైన తెలిపిన నాక్లయింట్ కార్పొరేట్ ఆఫీస్‌కు లేదా దిగువ సంతకందారుకు మద్దతు డాక్యుమెంట్లతో వ్రాతపూర్వకంగా వాటిని అందించగలరు లేని చో వాహనానికి సంబంధించి ఎవరైన వ్యక్తి నుండి ఏక్లయిములు మరియు ఆక్షేపణలు లేవని భావించబడును.

పైన తెలిపిన కాల వ్యవధిలోగా ఏదైన క్లయిమ్ లేదా ఆక్షేపణలు రాని పక్షములో సంబంధిత వాహనము/ఫైనాన్స్ కంపెనీ/సంస్థ యొక్క యజమాని లేదా వాహనం యొక్క ప్రయోజనం/డిమాండ్ క్లయిమ్ చేసే ఎవరైన వ్యక్తి ధరపై స్క్రాప్‌గా వాహనము పారవేయుట తోసహా తగిన చట్టపరమైన చర్య తీసుకుంటారు. వాహనాల వివరాలు దిగువ ఇవ్వబడినవి.

వాహనాల నంబరు

| వాహనము | రిజిస్ట్రేషన్ నం. | ఔట్‌లెట్/ లోకేషన్ |
|---|---|---|
| Ford - Ecosport | DL10CF4303 | Hafeezpet |
| Toyota - Innova | AP28BH7117 | Hafeezpet |

శ్రీ ఎం. తాజుద్దీన్, అడ్వకేట్, మద్రాస్ హైకోర్టు,
ఆఫీస్ నం. 37బి, గోపాలపురం, 2వ స్ట్రీట్, తిరు.వి.క. నగర్,
చెన్నై - 600082. మొబైల్: 9176049977


## కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిని కలిసిన సర్పంచ్ కుమ్మరి తిరుపతి



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 21( నినాదం):** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామం నుండి బిజెపి పార్టీ నుండి గెలుపొందిన కుమ్మరి తిరుపతి ఆదివారం రోజు కరీంనగర్ పట్టణంలో కేంద్ర హెూంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ను మర్యాదపూర్వకం గా కలిశారు. ఈసందరరే గా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి తెలియచేసి వాటి ఫలితాలు పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సహాయ మంత్రిని కలిసిన వారిలో గ్రామ పంచాయతీపాలకవర్గ సభ్యులు గ్రామ యువకులు ఉన్నారు.

## ఇన్నయ్య అరెస్ట్

# అప్రజాస్వామికం

**ఇది రాజ్యాంగ హక్కులను కాలరాయడమే**

**కాంగ్రెస్ అధికారం లో రావడానికి కృషి చేసిన ఇన్నయ్య**


**విడుదలకు రేవంత్ చొరవ చూపాలి**



ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నానని, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న ఇన్నయ్య అరెస్ట్ ప్రజాస్వామ్యనికే గొడ్డలిపెట్టని, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు .దాదాపు నాలుగు దశబ్దాలుగా వివిధ ఉద్యమాల్లో క్రియాశీలకంగా వున్న ఇన్నయ్య మలిదశ తెలంగాణ ఉద్యమం ఉద ృతం చేయడంలో తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పడం లో ముందున్నారన్నారు. ప్రజాస్వామ్యయుత పోరాటం తోనే తెలంగాణ సిద్దిస్తుంది అని నమ్మిన ఇన్నయ్య ఆ విధంగానే తన ఆచరణను కొనసాగించారనీ, కానీ మావోయిస్టు ల పేరుతో %చీఞూ% అధికారులు అరెస్ట్ చేయడం విడ్డురంగా వుందన్నారు.మావోయిస్టు లు జనజీవనస్రవంతి లో కలవాలని ప్రజాస్వాయుతంగా పోరాడాలని కోరుతూ పుంఖాను పూంకాలుగా ప్రకటనలు ఇస్తూ లొంగిపోయిన మావోయిస్టు ల చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పెడుతున్న కేంద్ర హెూమ్ శాఖ అధికారులు అదే రాజ్యాంగానికి లోబడి పనిచేస్తున్న ఇన్నయ్యను ఎందుకు అరెస్ట్ చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నించడమే నేరమైతే, మీ విధానాలను ఎండగట్టడమే చట్టవ్యతిరేకం అయితే కేంద్రమే రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని ప్రజలు అర్థం చేసుకోవాల్సివస్తుందన్నారు. బిజే పి ప్రభుత్వానికి రాజ్యాంగం కల్పించిన హక్కులపట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో రేవంత్ రెడ్డి అధికారంలో రావడానికి విశేషమైన క ృషి చేసిన ఇన్నయ్య ను అరెస్ట్ చేసినా ముఖ్యమంత్రి స్పందించకపోవడం విడ్డూరంగా వుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ చూపి ఇన్నయ్యను విడుదల చేయించాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.

## గాంధీ పేరును తొలగించే కుట్రలో భాగమే

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు



**కరీంనగర్, డిసెంబర్ 21(నినాదం):** జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్త పథకాన్ని తెస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఆదివారం రోజున నగరంలోని కారా?నా గడ్డ గాంధీ రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్, కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు , చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం , మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందరరేగా మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ పిసిసి అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతరావు మాట్లాడుతూ, ఈ దేశానికి నాయకత్వం వహించి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జవహర్లాల్ నెహ్రూ, గాంధీ కుటుంబం పై కుట్ర చేస్తున్నారు, నాడు తిండి గింజలేని ఈ దేశంలో పరిశ్రమలు స్థాపించడంతో పాటు, వ్యవసాయాన్ని ప్రోత్సహించి ప్రపంచ దేశాలకు ఈ దేశాన్ని పరిచయం చేసిన గొప్ప నేతగా నెహ్రూ చరిత్రలో నిలిచిపోయారు, హిందూ ముస్లిం సిక్ లాంటి అన్ని మతాలవారు ఈ దేశంలో ఉన్నారు అందరూ కలిసి ఐక్యమత్యంగా ఉండాలనేది నాటి నేతల ఉద్దేశం, భారతదేశ సంస్క ృతిలో అన్ని కులాలు అన్ని మతాల వారిని సమానత్వంతో చూడాలని ఒక చట్టం తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రూపంలో ఒక ఆలోచన చేసినారు, బిజెపి పార్టీలో స్వాతంత్రంలో ఎంతమంది పాల్గొన్నారో నరేంద్ర మోడీ చెప్పాలి, స్వతంత్ర ఉద్యమం నుండి పిరికిపందలా బయటకు వచ్చిన వీరసావర్కర్ బిజెపికి దేవుడయ్యాడు, నాడు ఇంతటి మీడియా పరిజ్ఞానం లేకపోయినా మహాత్మా గాంధీ ఆలోచనలను దేశ ప్రజలు గౌరవించారు, అంబేద్కర్ను పార్లమెంటు సాక్షిగా అవమానించిన చరిత్ర అమిత్ షాది, అంబేద్కర్ కూడా ఎంతోమంది చేత దేశంలో దేవునిలా గౌరవించబడుతున్నారు, గాంధీ పేరును తొలగించాలనే కుట్రలో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుండి ఆయన పేరును బిజెపి కేంద్ర ప్రభుత్వం తొలగించింది, ఆనాడు యుపీఏ ప్రభుత్వంలో దేశంలో ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారనే విషయాన్ని గమనించిన సోనియా గాంధీ ఈ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మందికి ఉపాధి కల్పించడంతోపాటు కడుపునిండా అన్నం పెట్టింది, ఈ పథకం ద్వారా గ్రామీణ స్థాయిలో చెరువులు, కుంటలకు పూడికలు తీయడంతో పాటు నీటి విలువ సామర్థ్యం పెంచడం తద్వారా వ్యవసాయం రంగానికి ప్రయోజనకరంగా మారింది.పండిన పంటల ద్వారా ప్రతి బిడ్డ కడుపునిండా అన్నం తిన్నారు వ్యవసాయ ఆధారిత రంగాలు అభివ ృద్ధి చెందినాయి, బిజెపి ఈ చట్టంలో చేసిన మార్పుల ద్వారా రాష్ట్రాలపై ఆర్థిక భారం పడనుంది, భవిష్యత్తులో మహాత్మా గాంధీ పేరును పూర్తిగా తొలగించి కొత్త పార్లమెంటుకు వీరసావర్కర్ పేరు లేదా నరేంద్ర మోడీ పేరును పెట్టే ప్రయత్నాలు బిజెపి చేస్తుంది. అన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని ఎలాంటి మార్పులు చేసినా సహించబోమని డిమాండ్ చేస్తూ, కరీంనగర్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా ఏఐసీసీ పీసీసీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, నాటి యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును పెట్టడం జరిగిందని, సత్యం అహింస ద్వారా ఈ దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహాత్మా గాంధీ చూపించిన మార్గాన్ని ప్రపంచంలోని అనేక దేశాలలో ఒబామా, నెల్సన్ మండేల లాంటి వాళ ృ మహాత్మా గాంధీ సూర్తితో వారు చూపిన మార్గాన్ని ఎంచుకొని ఆ దేశాలకు స్వతంత్రాన్ని తీసుకువచ్చిన చరిత్ర ఉంది, బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి స్వాతంత్రాన్ని తెచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు.నూతనంగా గెలిచిన సర్పంచులు జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలి అని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం రైతు చట్టాలను తీసుకువస్తే దానిపై రాహుల్ గాంధీ నేత ృత్వంలో పోరాటం చేయడం ద్వారా వాటిని బిజెపి ప్రభుత్వం రద్దు చేసుకుంది, పేద ప్రజలకు లాభం జరగకుండా బిజెపి ప్రభుత్వం నేడు చట్టంలో మార్పు తీసుకురావడం జరిగింది.ఇతర దేశాలలో ఉన్న భారతదేశ సంపాదనను తీసుకోవచ్చి ప్రతి భారతీయుడి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేడు ప్రయోజనకరమైన పథకాలను పేర్లు మార్చడంతో పాటు ఆ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగింపు చేయడం పట్ల ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలిపిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంఎల్ ఏ ఆరెపల్లి మోహన్, బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాక్ డ్రిల్‌ను

# ప్రయోగాత్మకంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై సమీక్ష**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 21 (నినాదం):** ప్రక ృతి విపత్తులు సంభవించిన ప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు (డిసెంబర్ 22న) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మ క రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టను న్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశిం చారు.వరదలు, పరిశ్రమ ప్రమాదా ల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివా రం అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందరరేగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విప త్తులు సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారిం చేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహ ణ సంస్థ ఆదేశాలనుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు.ఖమ్మం జిల్లాలోని 2 ప్రదే శాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని, ఖమ్మం బొక్కల గడ్డ ప్రాంత ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించ డం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆ సుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్లను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అద నపు కలెక్టర్ తెలిపారు.మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లైవ్ స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మాక్ డ్రిల్ లో భాగంగా వరదల కారణంగా బొక్క ల గడ్డ మునిగిపోతుందని ఉద యం 9 గంటలకుసమాచారం జిల్లా కంట్రోల్ రూమ్ కు అందుతుందని, ఆ సమాచారం రాగానే ఏ శాఖల ను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవెల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వర గా ఖాళీ చేయించాలి వంటి అంశా లపై సుదీరంగా చర్చించిన అదన పు కలెక్టర్ పలు సూచనలు చేశా రు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు అం దుబాటులో ఉన్న వివిధ మాధ్య మాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల ప్రజ లను సురక్షిత ప్రదేశాలకు తరలిం పు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకల నిషేదం, అంబు లెన్స్, లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు, అందుబాటులో ఉండటం, రెస్క్యూ టీం, మెడికల్ టీం ఏర్పాటు చేయా లని అన్నారు.మైక్ సెట్ లతో వర దపై అనౌన్స్ మెంట్ చేయడం, డ్రో న్స్ ద్వారా పరిశీలన, సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేప ట్టేవిధంగా మాక్ డ్రిల్ ఉండాలని అన్నారు విపత్తుల సమయంలో స్విమ్మర్స్ వినియోగం, వ ృద్ధులను, దివ్యాంగులను వాలంటీర్ల సహా యంతో తరలిస్తున్నట్లు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూ చించారు మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా 40 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కొంత మంది ఎత్తైన బిల్డింగ్ లకు తర లింపు, మరికొంత మందిని పున రావాస కేంద్రం రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసి, అక్కడ ప్రజలకు ఆహారం, త్రాగునీరు, లాకర్స్, టాయిలెట్స్ వంటి ఏర్పా ట్లు చేయాలని అన్నారు. పశువుల తరలింపు గల అవకాశాలు పరిశీ లించాలని అన్నారు.

# ఇక యాప్ ద్వారానే యూరియా



**కోదాడ (నినాదం):** యూరియా కోసం ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల చుట్టూ రైతన్నలు క్యూల్లో నిలబడి ఎదుర్కొంటున్న ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలకాలని నిర?యించింది. ఈ నేపథ్యంలో రైతులు తమ ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునేవిధంగా ఓ ప్రత్యేక మొబైల్ యాప్ను శనివారంప్రారంభించారు. ఈ విధానంతో యూరియా పంపిణీలో మరింత పారదర్శకత పెరగడంతో పాటు రైతులకు సమయం, శ్రమ రెండు ఆదా కానున్నాయని అధికారులు వివరిస్తున్నారు. యాప్ ద్వారా ఏవిధంగా యూరియా పంపిణీ చేస్తారు ఏవిధంగా రైతుల వివరాలు నమోదు చేస్తారు అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**రాష్ట్రస్థాయిలో శిక్షణ..**

గత వానాకాలంలో రైతులకు యూరియా సరిపడా లభ్యం కాకపోవడంతో పలుచోట్ల ఆందోళనలు జరిగాయి. ఈ నేపథ్యంలో గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకుని అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు సరిపడా యూరియా లభించే విధంగా కొత్తగా బుకింగ్ విధానం తీసుకొచ్చింది. దీనిపై రాష్ట్రస్థాయిలో అధికారులకు శిక్షణ పూర్తికాగా, జిల్లాల వారీగా వ్యవసాయాధికారులతో డీలర్లకు యాప్పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం పత్తి పంటలను సాగు చేసిన అన్నదాతలు దాన్ని విక్రయించుకునేందుకు కపాస్ కిసాన్ యాప్లో స్లాట్ బుక్ చేసుకున్నట్లుగానే ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకొని యూరియాను ముందస్తుగా యాప్ లో బుక్ చేయాల్సి ఉంటుంది...

**విడతల వారీగా..**

రైతులకు యూరియాను ఓకేసారి కాకుండా పలు విడతల వారీగా సరఫరా చేయనున్నారు. ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు రెండు విడతల్లో ఐదు నుంచి 20 ఎకరాల భూమి ఉన్న రైతన్నలకు మూడు విడతల్లో, 20 ఎకరాలకు మించిన భూమి ఉన్న రైతులు నాలుగు విడతల్లో యూరియాను బుక్ చేసుకొని తీసుకెళ్లాల్సి ఉంటుంది.యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉంది.

**నమోదు ఇలా...**

సంబంధిత యాప్ లో రైతు పట్టాదారు పుస్తకం నెంబరును నమోదు చేయగానే లింక్ అయిన ఫోన్ నెంబర్ కు ఓ ఓటీపీ(వన్ టైమ్ పాస్ వర్డ్) వస్తోంది.ఆ ఓటీపీని నమోదు చేసిన వెంటనే రైతుకు చెందిన భూమి విస్తీర?ం,సాగు చేసిన పంటకు అవసరమైనటువంటి యూరియా పరిమాణంలో బుకింగ్ ఆధారంగా అధీక ృత రిటైలర్లు లేదా సహకార సంఘాల ద్వారా యూరియాను కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.బుకింగ్ చేసుకున్న యూరియా కేవలం 48 గంటలు(రెండు రోజులు) మాత్రమే ఉంటుంది.ఈ గడువు తేదీలోగా యూరియా తీసుకోనట్లయితే అది తిరిగి స్టాక్ లోకి వెళ్తుంది.

**ఆండ్రాయిడ్ ఫోన్లో వాడే వారి సంఖ్య తక్కువ**

చాలామంది రైతులకు ఆండ్రాయిడ్ ఫోన్లు అందుబాటులో ఉండవు.. వీరికి యూరియా సరఫరా ఏ విధంగా చేయాల్సి ఉంటుందో ప్రభుత్వం నిర?యం తీసుకోవాల్సి ఉంటుంది.

## మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ ప్రారంభించిన వెన్నపూసల సీతారాములు



**పాలేరు, డిసెంబర్ 21 ( నినాదం):** నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ పైనంపల్లి టోల్ గేట్ దగ్గర ప్రారంభించిన,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చెక్ పోస్ట్ ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆయన మాట్లాడుతూ.ప్రతి ఒక్క సిబ్బంది సమయపాలనతో,పనిచేయాలని అందరు సహకరించాలని కోరారు అనంతరం మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ఏ పంతులు,గ్రేడ్ 3 సెక్రటరీ వి నాగేశ్వరి,సూపర్వైజర్ జి భాస్కర,జూనియర్ మార్కెట్ సూపర్వైజర్ ఈ పవన్ కుమార్,మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది మాజీ సొసైటీ చైర్మన్ నల్లని మల్లికార్జున్ పాల్గొన్నారు.

## సంత్ గాడ్గేబాబాకు నివాళి



**ఆర్మూర్, డిసెంబర్ 21 (నినాదం) :** ఆధునిక భారతంలో ప్రజల భాషలో సామాన్యులకు హేతువాదాన్ని నూరి పోసిన మహనీయులు సంత్ గాడ్గేబాబా(దేబుజి). వీరు బాబాసాహెబ్ కు గురువు. అంబేద్కర్ యావత్మల్ జిల్లాకు వస్తే దేబుజి కి, దేబుజి ముంబై వస్తే అంబేద్కర్ ఒకరినొకరు కల్సేవారు. హేతువాదంపై, కార్యక్రమాలపై సుధీర్ఘంగా చర్చించుకొనేవారు. అంబేద్కర్ నిర్వాణం చెందిన తదుపరి డెబుజి బెంగ పెట్టుకుని, ఆయనను స్మరిస్తూనే డిసెంబర్ 20న తుదిశ్వాస వదిలారని మోర్తాడ్ రజక యువ నాయకులు ఎన్నారం బాలకృష్ణ చరిత్రను వల్లించారు. శనివారం ఎస్సి బీసీ సంఘాలు మోర్తాడ్ బస్ స్టాండ్ ఫూలే విగ్రహం వద్ద గాడ్గేబాబా 69వ వర్ధంతి నిర్వహించారు. ప్రారంభంలో కార్యకర్తలు నినాదాలతో దేబుజి కి నివాళార్పించారు. బీసీ సంఘం నాయకులు మేదరి నర్సన్న మాట్లాడుతూ ఆయన జీవిత కాలంలో సాగించిన మూఢనమ్మకాల నిర్మూలన ఉద్యమాన్ని మనమందరం ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. బీసీ మహాసేన నాయకులు బండి నారాయణ పద్మశాలి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం గాడ్గేబాబా పేరున సాగిస్తున్న "స్వచ్ఛత పరుశుభ్రత అభియాన్" వలె తెలంగాణ సర్కార్ కూడా ప్రారంభించాలని ఈ సందర్బంగా అయన డిమాండ్ చేశారు. ఇందులో పాలెం అయుసం అధ్యక్షులు మల్లూరి బాబురావు, డిఎస్ఎస్ నేత జంభవ చమార్, తోట బావయ్య మహారాజ్, ఎం. రాజేందర్, కాన్షిరాం మాలజీ, జర్నలిస్టులైన సామ్రాట్ అశోక్, అంగులి మాలజీ, మామిడి రాజు, ఎం.మాలజీ పాల్గొన్నారు.

## మాలజీని పరామర్శించిన స్థానిక కౌన్సిలర్ ఖాందేశ్ సత్యం



**ఆర్మూర్, డిసెంబర్ 21 (నినాదం) :** ఆర్మూర్ పట్టణం జిరాయత్ నగర్ 2వ వార్డు నంబర్ లోగల వాస్తవ్యురాలు కూన ముత్తుబాయి (నల్ల పోశవ్వ) ఇటీవల నిర్వాణం చెందారు. వీరు ముంబై బహుజన మేధావి, సీనియర్ జర్నలిస్ట్ మూలనివాసీ మాలజీ గారి కన్న తల్లి అనేది అందరికి తెల్సిన విషయమే. అయితే శనివారం సాయంత్రం వారి కుటుంబాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్, క్రియాశీల సోషల్ వర్కర్ ఖాందేశ్ సత్యం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్బంగా తల్లికి నివాళి అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఫ్యామిలీకి ధైర్యాన్ని నూరిపోశారు.


# ప్రజా విశ్వాసాన్ని చూరగొనాలి

**సిపిఎం పార్టీ నుండి గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్‌ల అభినందన కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**



**ఖమ్మం, డిసెంబర్ 21(నినాదం):** గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు,ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రజా సమస్యలు పరిష్కరించి,ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సర్పంచ్ లు,ఉప సర్పంచులు వార్డు సభ్యులకు సూచించారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన నూతనంగా ఎన్నికైన సిపిఎం ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామాల సీపీఎం ప్రజా ప్రతినిధులు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చురగొనాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో రాజీ లేని పోరాటాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అట్టడుగు పేదలను గుర్తించి అందరికి సమన్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.ఎంతో విశ్వాసంతో ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రజల హక్కులను కాపాడడంలో రాజీ లేని ఉద్యమాలు చేయాలని సూచించారు.గెలిచిన ఓడిన ప్రజల మధ్య ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి కోసం పోరాడాలని సూచించారు. భూస్వామ్య భావజాలం, ఆధిపత్య దోరణులతో ప్రజల మధ్య విద్వేష కులం, మతం ప్రాంతం పేర ఎన్ని అడ్డంకులు సృష్టించిన,ప్రజలను సంఘటితం చేసి స్వేచ్ఛయుత ప్రజాస్వామ్యనికి పునాదులు వేసిన చరిత్ర సీపీఎందే అని అన్నారు. ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఆపహస్యం చేస్తున్న తరుణంలో సీపీఎం పోటీలో ఉండటమే కాకుండా, పోటీకి సిద్ధంగా ఉండే వారికి సైతం మద్దతుగా నిలిచారని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రధాన బూర్జువా పార్టీలు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణి చేసినా ప్రజలు సీపీఎం చేస్తున్న పోరాటాలను చూసి ఆదరించారని అన్నారు. జిల్లాలో అధికంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులలో అధికంగా యువత ఉండటం మంచి పరిణామమని, ప్రజా సమస్యలపై అంకిత భావంతో పనిచేసి ప్రజా అభిమానం చూరగొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు ఎలా ఉండాలో సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులను చూసే విధంగా సర్పంచులు ఉప సర్పంచ్లు పనిచేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్ రావు,మాట్లాడుతూ...జిల్లా పరిధిలో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులు పోటీ చేయగా 26 సర్పంచ్లు,36 ఉపసర్పంచ్లు,400 పైగా వార్డులలో గెలుపొందారని, తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణ వెంకటేశ్వరరావు వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు భూక్య వీరభద్రం, మాదినేని రమేష్ ఎర్ర శ్రీనివాసరావు బండి పద్మ,మెరుగు సత్యనారాయణ మడిపల్లి గోపాల్ రావు,జిల్లా కమిటీ సభ్యులు %ంౕ%. బషీరుద్దీన్, నంద్ర ప్రసాద్ సుదర్శన్ రెడ్డి తాళ్ళ పల్లి కృష్ణ నాయకులు తదితరులు హాజరయ్యారు.

## మణుగూరులో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన



**మణుగూరు డిసెంబర్ 21 (నినాదం):** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పేరును తొలగించి జి రాంజీ పేరుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడానికి నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిజెపి గవర్నమెంట్ కి వ్యతిరేకంగా భారీగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తులో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేద బడుగు వర్గాలకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము కేంద్రంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి ఉన్న సందర్భంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రకటించడం జరిగింది. దీంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కొన్ని కోట్ల మంది నిరుపేదలు ఉపాధి కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇంతటి బృహత్తర మహోన్నత పథకానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము జీర్ణించుకోలేక మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పేరుని తొలగించిందని ఆయన ఆరోపించారు. గాంధీ పేరుని తొలగించి కుట్రపూరితంగా జి.రాంజీ పేరును ప్రకటించడం పెద్ద కుట్ర కు తెర లేపిందని ఆయన ఆరోపించారు. ప్రపంచానికే స్ఫూర్తిదాత శాంతి దూత దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు మహాత్మాగాంధీని, బిజెపి ప్రభుత్వము దుర్మార్గంగా ఆ మహోన్నత వ్యక్తి పేరుని తొలగించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు కుతంత్రాలతో దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో కాంగ్రెస్ పార్టీ పేరు ప్రతిష్టలను దెబ్బతీసే విధంగా మోడీ ప్రభుత్వం భారీ కుట్ర కు తెర దించిందనిఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజా ఆగ్రహాన్ని గుర్తించి బిజెపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రాంజీ పేరును తొలగించి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## రోడ్లు, వంతెన పునర్నిర్మాణానికి మంత్రి సీతక్కకు వినతి



**ఆర్మూర్, డిసెంబర్ 21 (నినాదం) :** ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పంచయత్ రాజ్ రోడ్లు, వంతెన పునర్నిర్మాణం- పనుల నిధుల మంజూరుకై మంత్రి సీతక్కకు నియోజకవర్గం ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పంచయత్ రాజ్ డిపార్ట్మెంట్ రోడ్లు గ్రామానికి మరో గ్రామానికి రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య రోడ్లు బాగా లేనందున ప్రజలు ఇబ్బందులవుతు ప్రమాదాలు కావడంలో లెవల్ వంతెన వలన వర్షాకాలం రహదారులు చెడిపోవడం,మునిగి పోవడం వలన ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఆలూర్ మండలం గుత్ప కల్లేడి గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు నిధుల, మాక్లూర్ మండలం మెట్టు ,గొట్టిముక్కలను కలుపుతూ లాక్మపూర్ వరకు సుమారు 1.6 కిలోమీటర్ ల రోడ్డు కోసం 1కోట్ల 52 లక్షల రూపాయలు నిధులు,మాక్లూర్ మండల కేంద్రం,మాక్లూర్ ఎస్సి కాలనీ నుండి ముల్లంగి వరకు సుమారు 1.5 కిలోమీటర్ల రోడ్డు కోసం 1కోట్ల 42 లక్షల 50 వేల రూపాయలు నిధులు, ఆర్మూర్ మండలం మంథాని గ్రామం నుండి సుమారు రామ్ పూర్ వరకు 4.95 కిలోమీటర్ల రోడ్డుకు 4 కోట్ల 70 లక్షల,25వేల రూపాయలు నిధుల కోసండొంకేశ్వర్ మండలం మారంపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి డొంకేశ్వర్ పీ ఆర్ రోడ్డువరకు బైపాస్ సుమారు 3.70 కిలోమీటర్ల రోడ్డును 3కోట్ల 51 లక్షల 50 వేల రూపాయలను నిధుల మంజూరు చేయాలన్నారు.నందిపేట్ మండలం ఖుద్వంపూర్ గ్రామంలో నందిపేట్ మెయిన్ రోడ్డు నుండి ఎల్లమ్మ మందిరం వరకు ఘాట్ రోడ్డు నిర్మాణం కొరకు సుమారు 1.5 కిలోమీటర్ల కోసం 1కోటి 42 లక్షల 50 రూపాయల నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు , డిసెంబర్ 21 (నినాదం):** రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ గా మడత వెంకట్ గౌడ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ జేఏసీ అధ్యక్షుడు నుండి శుక్రవారం నియామక పత్రాలను అందుకున్నారు. సందర్భంగా ఏక్ట్ హౌస్ సభ్యులు అభిమానులు ఆయన అభినందనలు తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ గా నియమించబడిన సందర్భంగా నేడు పట్టణంలో అభినందన, ఉద్యమ కార్యాచరణ సభను ఏర్పాటు చేయనున్నట్లు ఎక్ట్ నిర్వాహకులు తెలిపారు. తోపాటు ఆయన 60వ జన్మదినోత్సవం సైతం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఇక రెండు కార్యక్రమాలను మడత అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హెల్ప్ టు అదర్స్ శ్రీక్రిష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్ని టోపీలు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 21 (నినాదం):** అమెరికాకు చెందిన హెల్ప్ టు అదర్స్ ఫౌండర్ శ్రీలత కోరాడ సమకూర్చిన ఉన్ని టోపీలను శ్రీక్రిష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవత సధన్ డిచ్ పల్లి ఘనపూర్ (140) విద్యార్థిని విద్యార్థులకు, బీసీ వసతి గృహం విలేజ్ డిచ్ పల్లి(100) విద్యార్థులకు పంపిణీ చేశారు.హెల్ప్ టు అదర్స్ తెలంగాణ కోఆర్డినేటర్ విజయానంద్ మాట్లాడుతూ నవంబర్ నెలలో చలిని దృష్టిలో ఉంచుకొని పిల్లకు హెల్ప్ టు అదర్స్ ద్వారా రగ్గులు ఇవ్వడం జరిగిందనీ, శ్రీక్రిష్ణ ఫౌండేషన్ బాలకృష్ణ విద్యార్థులకు ఉన్ని టోపీలను ఇద్దామని అనడం దానికి మా ఫౌండర్ శ్రీలత కోరాడ త్వరగతిన సమకూర్చారు. శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణ మాట్లాడుతూ చలిని దృష్టిలో ఉంచుకొని పిల్లకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన H2O అధ్యక్షురాలు శ్రీలత కోరాడకి తెలంగాణ కోఆర్డినేటర్ విజయానంద్ కి ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా పిల్లలకు గ్రాఫ్ పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మనవత సాధన్ డిచ్ పల్లి ఘనపూర్ ఇన్చార్జి రమేష్, బీసీ వసతి గృహం విలేజ్ డిచ్పల్లీ ఇన్చార్జి దివ్య, శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యులు సత్యనారాయణ, రాజేశ్వర్, పవన్ కుమార్, దయాకర్, నరతోమ్ రెడ్డి, రాకేష్, తోడుకునూరి శ్రీనివాస్, రామ్ మోహన్, గణేష్, తులసి శ్రీనివాస్,రమేష్ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ఉప్పు కాదు నిప్పులాంటి వారు





**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**పోరాడే తత్వాన్ని కొత్త నాయకత్వంలో పెంచాలి**
**ఇల్లందు నాయకత్వంపై అసంతృప్తి**

**ఇల్లందు , డిసెంబర్ 21 (నినాదం):** కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై పోరాడే తత్వం కలిగి నిప్పు కనికల రగులుతుంటారే తప్ప ఎవరికో ఉపయోగపడే రుచికరమైన ఉప్పు లాంటి వాళ్ళం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సారయ్య అధ్యక్షతన ఇల్లందు పట్టణంలో ఏపూరి బ్రహ్మం ప్రధమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభ ఏపూరి బ్రహ్మం స్థూపం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఐ ని ఉప్పుతో పోల్చడం బాధించిందన్నారు. తాము ప్రభుత్వానికి మద్దతుగా ఉంటున్నామని అలా అని తమని ఉప్పుతో పోల్చడం సరైనది కాదన్నారు. నాడు కమ్యూనిస్టు అవసరాన్ని గుర్తించి పొత్తు పెట్టుకున్నారని ఒకవేళ వారు కాదన్న పోటీలో నిలిచేవారం అన్నారు. గెలుపోవటం లని పక్కకు వెళితే కమ్యూనిస్టులు ఎప్పుడు పోరాట తత్వం కలిగి ఉంటారన్నారు. నేడు కమ్యూనిస్టులు అలాంటి నాయకత్వం దశలవారీగా కనుమరుగవుతుందని సాహసిద్ధంగా నాయకుల మరణాలతో పాటు పాత తరం పోరాట తత్వం కలిగినటువంటి నాయకులు తయారు చేయడంలో నేటితరం కమ్యూనిస్టు నాయకులు విఫలం చెందుతున్నారన్నారు. ఇటీవల కాలంలో బలమైన నాయకత్వం ధైర్యం కలిగి పోరాడే శక్తి ఉన్నటువంటి ఏపూరి బ్రహ్మం లాంటి నాయకులు ఎందరో పార్టీకి భౌతికంగా దూరమయ్యారన్నారు. వారి లో ఉన్నటువంటి పోరాట ప్రతిమ కలిగిన నాయకులు నేడు కనిపించకపోవడంతో పార్టీ బలహీన పడుతుందన్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్క విధమైనటువంటి స్వభావం ఉన్నటువంటి కమ్యూనిస్టు నాయకులు కనుమరుగవుతుంటే పార్టీ నాయకత్వం సైతం పట్టుకోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు లోని నాయకత్వ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుందని యువకులను ప్రజాసంఘాలను కార్మిక సంఘాలను బలోపేతం చేయడంలో ఇక్కడ నాయకత్వం విఫలం చెందిందని పరోక్షంగా ఇల్లందు నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే కొనసాగితే పార్టీ మనుగడ ప్రశ్నార్థకంలో పడుతుందన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్కడక్కడ సిపిఐ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందినప్పటికీ అసెంబ్లీలో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలకు వచ్చేసరికి అక్కడున్నటువంటి స్థానిక పరిస్థితులను బట్టి వారికి అనుకూలంగా ఉన్న పార్టీలతో చేతులు కలిపి ఎన్నికలకు వెళ్లిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు ఎదురైన సిపిఐ ఒంటరిగా పోరాటం చేసేందుకు సైతం సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం గత ఏడాది మృతి చెందిన ఏపూరి బ్రహ్మం స్మారక స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మం లేని లోటు ఇల్లందు నాయకత్వంలో కనిపిస్తుందని ఆయన చూపిన ధైర్యం తెగువ పోరాట ప్రతిమ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ నేటి నాయకత్వం బ్రహ్మం బాటలో నడుస్తేనే ఆయనకి ఘనమైన నివాళిని అర్పించిన వారమవుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి, ఖమ్మం మహబూబాబాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి లు షాబీర్ భాష, సురేష్, విజయ సారధి లతోపాటు నాయకులు హేమంతరావు, ఏపూరిలత, రంగయ్య, దేవరకొండ శంకర్, దాసరి రాజారాం, నాగయ్య, భాస శ్రీను, కుమ్మరి రవీందర్, చాట్ల గణపతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీది గాడ్సే వారసత్వం

**గాంధీ పేరు అంటే అంత అయిష్టమా**
**దేశం నుండి బిజెపిని బహిష్కరించాలి**
**డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం, డిసెంబర్ 21(నినాదం):** బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని నేడు బిజెపి ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు టిపిసిసి ఆదేశానుసారం ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ నందు గాంధీ విగ్రహం దగ్గర నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది లిఈ కార్యక్రమం %ూ%బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన, జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూలి ఈ దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ. పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వమే, పేదరికాన్ని పెంచి పోషిస్తుంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి మరియు ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించి తద్వారా వారి జీవన శైలిని మార్చే విధంగా ఆకలి మరణాలు ఉండకూడదని ఓ బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందిస్తే ఈనాడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం పనితీరును ఖచ్చితంగా ఎండగడతాం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఇలాంటి ద్వంద వైఖరిని మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తావని ఈ సందర్భంగా గాంధీ గారి విగ్రహం దగ్గర బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావులి ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లాలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు,మలీదు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మీ వెంకన్న,పల్లెబోయిన భారతి చంద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ రజి భాయ్, నున్నా మాధవరావు, బెడద సత్యనారాయణ,కిలారి అనిల్ కుమార్, నాళం సతీష్,షేక్ రషీద్, ఏలూరి రవికుమార్,వసీం,మహమూద్, బెజ్జం గంగాధర్, విప్లవ కుమార్,రాకేష్ , ఫజల్,వెంకట్రావు, ఫరీద్ ఖాద్రి, సందీప్, షఫీ,కే నారాయణ, బొమ్మ ఉదయ్, పండు, భూక్యా సురేష్ నాయక్, జాని,ఊరుకొండ చంద్రిక,మంగ,అన్నపూర్ణ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ అనే నేను..

**నందాతండా పంచాయతీ సర్పంచ్‌గా నేడు ప్రమాణ స్వీకారం**



**కొత్తగూడెం, డిసెంబర్21(నినాదం):** తండ్రి నేర్పిన రాజకీయ ఓనమాలు.. తల్లి ఆశీస్సులు.. ప్రజల విశ్వాసం, ఆశీర్వాదంతో చుంచుపల్లి మండల పరిధిలోని నందతండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన బలరాం నాయక్ సోమవారం ఘనంగా పండుగ వాతావరణంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం నందతండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల అపూర్వమైన మద్దతుతో విజయం సాధించిన బలరాం నాయక్, అధికారిక కార్యక్రమంలో సర్పంచ్ పదవికి సంబంధించిన ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఈ వేడుకకు సంబంధించి ఏర్పాట్లు ఎంతో ఘనంగా చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో యువత పోటీచేయాలి



**ఆర్మూర్, డిసెంబర్ 21 (నినాదం) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి పరిచే యువత, అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉన్నవారు వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో రంగంలో పోటీ చేయాలని ఆర్మూర్ అమ్ ఆద్మీ పార్టీ ఇన్చార్జి నాయకులు అవేజ్ పిలుపునిచ్చారు. ఆయన విలేకరుల సమావేశంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి రాజ్యమేలుతుందని, అనరులకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రతి ఒక్కరు, ముఖ్యంగా అభివృద్ధి పరిచేందుకు యువకులు రాజకీయ రంగ ప్రవేశం చేసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు. పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తమ పార్టీ అండగా ఉండి ప్రచారం చేస్తుందన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమైనని, పోటీ చేసేవారు అమ్ ఆద్మీ పార్టీ తరపున పోటీ చేస్తే తాము అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ అమ్ ఆద్మీ పార్టీ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# వైసీపీకి షాక్ ఇచ్చిన ఎన్నికల అధికారి



విశాఖ, (నినాదం): గ్రేటర్ విశాఖ కార్పొరేటర్ల పార్టీ ఫిరాయింపులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గతంలో 26 మంది ఫిరాయింపు కార్పొరేటర్లతో మేయర్ పదవిని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుంది. ఫిరాయింపు కార్పొరేటర్లను అనర్హులుగా ప్రకటించాలని ఏప్రిల్ లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వైసీపీ ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో వైసీపీ ఫిర్యాదును ఎన్నికల అధికారి తిరస్కరించారు. సభ్యులు నేరుగా విప్ ధిక్కరణ నోటీసులు పొందకపోవడంతో తిరస్కరించినట్లు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ సాధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఫిరాయింపుల పర్యంతో మేయర్ పీఠాన్ని కోల్పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ చెందిన దాదాపు 26 మంది కార్పొరేటర్లు పార్టీ ఫిరాయించి తెలుగుదేశం, జనసేన పార్టీల్లో చేరారు. ఈ పరిణామంతో కార్పొరేషన్ లో బలాబలాలు తారుమారయ్యాయి. ఫిరాయింపుదారుల అండతో మేయర్ పదవిని కూటమి తన ఖాతాలో వేసుకుంది. అయితే పార్టీ ఫిరాయించిన 26 మంది కార్పొరేటర్లపై వేటు వేయాలని, వారిని తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని వైకాపా నాయకత్వం పట్టుబడుతోంది. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఇప్పటికే అధికారికంగా ఫిర్యాదు చేసింది. వైసీపీ కార్పొరేటర్ల ఫిరాయింపులపై గత ఏప్రిల్ నెలలోనే ఆ పార్టీ నేతలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. పార్టీ విప్ ను ధిక్కరించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు.

అయితే సుదీర్ఘ పరిశీలన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ ఫిర్యాదును తిరస్కరించడం విశేషం. విప్ ధిక్కరణకు సంబంధించి సాంకేతిక కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత సభ్యులు నేరుగా విప్ ధిక్కరణ నోటీసులను అందుకోలేదని, అందువల్ల వారిపై అనర్హత వేటు వేయడం సాధ్యం కాదని అధికారులు స్పష్టం చేశారు. ఈ పరిణామం వైకాపాకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. అధికారుల నిర్ణయంపై వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మేయర్ పదవిని కైవసం చేసుకున్న కూటమి నేతలు మాత్రం ఇది ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ప్రక్రియ అని సమర్థించుకుంటున్నారు. ఫిరాయింపుల వెనుక ఎలాంటి అక్రమాలు లేవని, స్వచ్ఛందంగానే కార్పొరేటర్లు తమతో కలిశారని వారు పేర్కొంటున్నారు. మరోవైపు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదును తిరస్కరించడంపై వైసీపీ న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది. విప్ జారీ చేసినా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా, విశాఖ కార్పొరేషన్ వేదికగా జరుగుతున్న ఈ రాజకీయ చదరంగం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో ఈ వివాదం ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

## వైయస్ జగన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు



అమరావతి, (నినాదం): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మాజీ సీఎం వైయస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. జగన్ కు శుభాకాంక్షలను తెలియజేస్తే ఎక్స్ వేదికగా తన ఖాతాలో పోస్ట్ చేశారు. వైయస్ జగన్ దీర్ఘ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ప్రతిపక్ష నేతలకు కూడా వ్యక్తిగత స్పేస్ లో గౌరవం ఇవ్వడం సీఎం చంద్రబాబు మంచితనానికి అద్దం పడుతోందని టీడీపీ కార్యకర్తలు అంటున్నారు. మాటల్లో మంటలు కురిపించినా, మనసులో కల్మశం ఉండకూడదనే సందేశాన్ని సీఎం ఇచ్చారని చెబుతున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి స్నేహితుడైన సీఎం చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో కూడా వైయస్ఆర్ కు సమవుజ్జీవులు. ఇద్దరూ రాజకీయ వేదికపై బలమైన ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ వ్యక్తిగత ద్వేషాలను పోయిన దాఖలాలు లేవు. వేదికలపై మాటల మంటలు పుట్టించినప్పటికీ వ్యక్తిగతంగా మాత్రం రాష్ట్ర అభివృద్ధి కోసం ఒకే మాటపై ఉండేవారని రాజకీయ వర్గాలవారు అంటున్నారు. రాష్ట్రంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం సృష్టించే ప్రయత్నంలో భాగంగా తొలుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో శుభాకాంక్షలు తెలియజేయించారని.. తరువాత వీలు చూసుకొని తనే స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి రావాలని సీఎం పలు వేదికలపై వైసీపీకి పిలుపునిచ్చారు. రాష్ట్ర సంక్షేమం, ప్రగతిలో భాగస్వాములు కావాలని వివిధ సందర్భాల్లో కోరారు. ఏపీకి పెట్టుబడులు కూడా వస్తున్న నేపథ్యంలో.. అందరినీ కలుపుకొని వెళ్లే ఆలోచనలో సీఎం ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలోనే అటు వైపుగా మరో ముందడుగు వేశారని చెబుతున్నారు. అందులో భాగంగానే మాజీ సీఎం జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి లౌక్యం ప్రదర్శించారని చెప్పుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ సీఎం శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కూడా వైయస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలను ఎక్స్ వేదికగా తెలియజేశారు. మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు ఉండాలని ఆకాంక్షించారు.

## ఆకస్మిక తనిఖీలు.. ఫ్రిస్కింగ్ ఆపరేషన్లు



అనంతపురం, (నినాదం): అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆదివారం తెల్లవారుజామున మెరుపు తనిఖీలు, ఫ్రిస్కింగ్ ఆపరేషన్లు నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల పరిసరాల్లో సీఐలు, ఎస్సైల నేతృత్వంలో ఈ తనిఖీలు కొనసాగాయి. ముఖ్యంగా అనుమానాస్పద వ్యక్తులు, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, రద్దీ ప్రదేశాలలో నిఘాను ముమ్మరం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ఉండేలా జిల్లా సరిహద్దుల్లో కూడా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఉంచింది. గంజాయి, డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడంతో పాటు ప్రజల భద్రతను మెరుగుపరచడమే ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని పోలీసు అధికారులు వెల్లడించారు. బహిరంగ ప్రదేశాలలో అనుమానాస్పదంగా కనిపించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికల పట్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. జిల్లాలో ఇటీవల గంజాయి స్మగ్లింగ్ ఉనిక బయటపడిన నేపథ్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## అధికారుల తనిఖీల్లో విస్తుపోయే నిజాలు!

బాపట్ల, (నినాదం): బాపట్ల పట్టణంలోని చికెన్, మటన్ దుకాణాలపై మున్సిపల్ అధికారులు, మాంసాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాశ్ నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ పలు దుకాణాల్లో నిల్వ ఉంచిన కుళ్లిన మాంసాన్ని, నాణ్యత లేని చికెన్, మటన్‌ను విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో నిల్వ ఉంచిన పాడైపోయిన మాంసాన్ని మున్సిపల్ సిబ్బంది వెంటనే సీజ్ చేశారు. వారం రోజుల నాటి మాంసాన్ని ఫ్రిజ్‌లలో భద్రపరిచి విక్రయించడంపై అధికారులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. పరిశుభ్రత పాటించని దుకాణదారులకు అధికారులు అక్కడికక్కడే భారీగా జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాశ్ మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన మాంసం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. లాభాపేక్షతో వినియోగదారుల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదని అన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయించే షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు.

# తండ్రీ కొడుకులిద్దరిదీ ఓన్లీ పబ్లిసిటీ.. నో యాక్టివిటీ

### వైఎస్ అవినాష్‌రెడ్డి



వైఎస్సార్ జిల్లా, (నినాదం): పులివెందులలో వాటర్ గ్రిడ్ పనులకు మళ్లీ శంకుస్థాపనకు చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నాడని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. ఈ పథకాన్ని వైఎస్ జగన్ సీఎంగా 50 శాతం పనులు పూర్తి చేశారు. అసలు ఆ వాటర్ గ్రిడ్ పథకాన్ని వీళ్లే కనిపెట్టినట్లు, దాన్ని వీళ్లే మంజూరు చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని చంద్రబాబు ప్రభుత్వంపై అవినాష్‌రెడ్డి మండిపడ్డారు. పులివెందులలోని వైఎస్సార్ ఆడిటోరియంలో జరిగిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కూటమి సర్కార్ తీరును ఎండగట్టారు. "గూగుల్ డేటా సెంటర్ నుంచి అన్నింటిలో క్రెడిట్ చోరీ కార్యక్రమం పెట్టుకున్నారు. ఆ క్రెడిట్ చోరీలో భాగంగానే పులివెందులలో రూ.450 కోట్లతో జగన్ చేపట్టిన వాటర్ గ్రిడ్‌కు మళ్లీ శంకుస్థాపన చేస్తారట. ఎవరి హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో పులివెందుల ప్రజలందరికీ తెలుసు. గతంలోనూ వైఎస్సార్ పూర్తి చేసిన చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలను చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశాడు..ఆనాడు చంద్రబాబు చేసిన ప్రారంభోత్సవాలకు నేనే స్వయంగా వెళ్లి వైఎస్సార్ ఏం చేశాడో చెప్పా.. ప్రజల్లో విపరీతమైన స్పందన వచ్చింది. వీళ్లు ఎన్ని కాకమ్మ కబుర్లు చెప్పినా ప్రజలకు అన్నీ తెలుసు.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచిత పంటల బీమా ఒక హక్కుగా ప్రతి ఒక్కరికీ వచ్చేది. డిసెంబర్ 15 నాటికి వరి మినహా అన్ని పంటలకు బీమా గడువు పూర్తయ్యింది. ఈ ప్రభుత్వం రైతు బీమా చేసుకునేందుకు ఎటువంటి అవగాహన కార్యక్రమం చేపట్టలేదు. ..ఫలితంగా రైతులు బీమా ప్రీమియం కట్టుకోలేని పరిస్థితి నెలకొంది. రైతులు ప్రీమియం కట్టుకునేలే జనవరి 15వరకూ గడువును పెంచాలని నా డిమాండ్. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి బీమాపై స్పష్టత ఇవ్వాలి. చంద్రబాబు.. అమరావతి, 99 పైసలకే భూముల పందేరంలో బిజీగా ఉన్నాడు. అదేమన్నా అంటే సంపద సృష్టించాను అంటాడు. తండ్రీ కొడుకులిద్దరిదీ ఓన్లీ పబ్లిసిటీ...నో యాక్టివిటీ. ..విదేశాలకు వెళ్లి ఓ ఫోటో దిగి పచ్చ పత్రికల్లో వేయించుకుని చెమటోడుస్తున్నట్లు కలరింగ్ ఇస్తారు. ఇండిగో సంక్షోభంలో ఇలా క్రెడిట్ చోరీకి పాల్పడాలని అర్నాబ్ గోస్వామి వద్ద అడ్డంగా దొరికారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. వీరికి బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని అవినాష్‌రెడ్డి హెచ్చరించారు.

## బాలికకు వేధింపులు.. ఇద్దరి అరెస్ట్



పల్నాడు, (నినాదం): తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను ప్రేమ పేరుతో వేధించారు ఇద్దరు యువకులు. వారిలో హద్దులు దాటి బెదిరింపులకు కూడా దిగాడు. యాసిడ్ పోస్తానంటూ బాలికను భయభ్రాంతులకు గురి చేశాడు. ఇదంతా భరించలేని ఆయన బాలిక తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ ఘటన పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం సత్తెనపల్లికి చెందిన ఓ బాలిక స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లొస్తూ ఉంది. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకుల కన్ను ఆమెపై పడింది. ఇక అది మొదలు ప్రేమ పేరుతో బాలికను వేధించడం ప్రారంభించారు. పాఠశాలకు వెళ్లొచ్చే క్రమంలో విద్యార్థిని వేధింపులకు గురి చేసేవారు. నిత్యం వారి వేధింపులు ఎక్కువ కావడంతో బాలిక ఇబ్బందులకు గురయ్యేది. తనలో తాను వేదనను అనుభవించేది. ఈ క్రమంలో ఇద్దరు యువకుల్లోని ఓ యువకుడు బాలికను బెదిరించాడు. ప్రేమించకపోతే యాసిడ్ పోసి చంపేస్తానంటూ హెచ్చరించాడు. దీంతో ఆ బాలిక భయభ్రాంతులకు గురైంది. విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలియజేసింది. విషయం తెలుసుకున్న వారు ఆందోళనకు గురయ్యారు. స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారిపై పోక్సో చట్టం కింద కేసును నమోదు చేశారు. నిందితులైన కోటేశ్వర రావు (20), కోటయ్య (21)లను అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరు పరిచారు. దీంతో కోర్టు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది.

# ఇల్లు ఇచ్చి.. సోదరిగా బట్టలు పెట్టారు



ప్రత్తిపాడు, (నినాదం): సామర్లకోట జగనన్న కాలనీకి చెందిన బండి విశాల భర్త సింహాచలం కోవిడ్ సమయంలో మరణించారు. ఎటువంటి ఉపాధీ లేక, దిక్కు లేని స్థితిలో ఉన్న ఆమె కుటుంబానికి నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ప్రత్తిపాడు రోడ్డులో ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాకుండా స్వయంగా ఆమె ఇంటిని ప్రారంభించారు. గృహప్రవేశ సమయంలో సోదరిగా భావించి, తనకు బట్టలు పెట్టడం ఎప్పటికీ మరచిపోలేనని విశాల చెమర్చిన కళ్లతో చెప్పారు. అటువంటి ముఖ్యమంత్రినే ప్రజలు కోరుకుంటారని అన్నారు. మహిళా సంఘంలో సభ్యురాలు కావడంతో బ్యాంకు నుంచి తీసుకున్న రుణానికి ఉచిత వడ్డీ సైతం ఆమెకు అమలు చేశారు. దీంతో నాలుగు వాయిదాల్లోనే విశాల రుణ బకాయి మొత్తం చెల్లించారు. మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉండటంతో ఇంటి నిర్మాణానికి రుణం సైతం సులభంగానే లభించింది. ప్రస్తుతం ఆ రుణ బకాయి ఉండటంతో నోటీసులు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే విశాల పెద్ద కుమార్తె మేఘన ఫీజు రీయింబర్స్‌మెంట్ సాయంతో బీఎస్సీ పూర్తి చేసి, డిప్లమో చేసింది. చిన్న కుమార్తె కీర్తిప్రియకు అమ్మ ఒడి పథకం అమలైంది. ప్రస్తుతం ఆమె బీకాం చదువుతోంది. ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదు. తమ ఒక్క కుటుంబానికి ఇన్నివిధాల సాయం చేసిన జగన్ మేలును జీవితాంతం గుర్తుంచుకుంటామని, తమ ఆయుష్షు కూడా పోసుకుని, ఆయన నూరేళ్లు సంపూర్ణ జీవితం గడపాలని విశాల ఆకాంక్షించారు.

# కచ్చితంగా మళ్లీ అధికారంలోకి వస్తాం: సజ్జల



తాడేపల్లి, (నినాదం): వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి భారీ కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మురుగుడు హనుమంతరావు, కల్పలతారెడ్డి, దొంతిరెడ్డి వేమారెడ్డి, గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాల్లో జరగాల్సిన అభివృద్ధిని జగన్ ఐదేళ్లలోనే చేసి చూపించారని.. ఒక ప్రణాళికా బద్ధంగా రూపొందిన విధానాలతోనే అది సాధ్యమైందన్నారు. "రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్ష తెలిసిన నేత జగన్. ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన నేత. ప్రతి కుటుంబం తనదిగా భావించి వారి మేలు ఆశించారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే జగన్ పోరాటాలు చేస్తున్నారు" అని సజ్జల అన్నారు. "2014లో అధికారంలోకి రాలేకపోయాం. నంద్యాల ఉప ఎన్నికలలో చంద్రబాబు చేయాల్సిన కుట్రలన్నీ చేశారు. అన్నీ ఛేదించుకుని 2019లో అధికారంలోకి వచ్చాం. మేనిఫెస్టోని ఖురాన్, బైబిల్, భగవద్గీత గా భావించిన నాయకుడు జగన్. ఐదేళ్ల తర్వాత మేనిస్టోని మళ్ళీ ప్రజల ముందుకు తీసుకెళ్లారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామో లేదో చెప్పమనిప్రజల్నే అడిగారు. మళ్ళీ అధికారంలోకి కచ్చితంగా వస్తాం. భారీ సీట్లతో గెలుస్తాం. ప్రజల్లో ఉండే నాయకుడు కాబట్టే జగన్‌కు ఆదరణ ఉంది" అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# నేడు మన్యం బంద్‌కు సీపీఎం మద్దతు




అమరావతి, (నినాదం): పోలవరం జిల్లాలో ఆదివాసీ ప్రాంతాలను చేర్చాలని డిమాండ్ చేస్తూ రేపు మన్యం బంద్ నిర్వహించనున్నారు. పోలవరం ఆదివాసీ గ్రామాల ప్రజలు చేపట్టిన ఈ బంద్ కు సీపీఎం సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ మేరకు సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఓ ప్రకటనను విడుదల చేశారు. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ప్రకటించి, పోలవరం ఆదివాసీ ప్రాంతాలను చేర్చకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పోలవరం జిల్లా ఏర్పాటుకు సంబంధించిన నిర్ణయం నేతిబీరలో నెయ్యి లేనట్టుగానే ఉందని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితుల పునరావాసం కోసం ప్రత్యేక జిల్లా అని ప్రకటించినప్పుడు ప్రాజెక్టు నిర్మాణం అయ్యేదే పోలవరంలో అని, ఫలితంగా పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు నిర్వాసితులవుతున్నారని అన్నారు. వారికి బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మండలాల్లో పునరావాసం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. చివరికి చింతూరు రెవెన్యూ డివిజన్ వారికి ఇక్కడే పునరావాసం కల్పిస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు రంపచోడవరం మాత్రమే జిల్లాగా ప్రకటిస్తే సగం మంది నిర్వాసితులను వదిలేసినట్లే కదా? అని ప్రశ్నించారు. రంపచోడవరం, పోలవరం ఎస్టి నియోజకవర్గాలు, షెడ్యూల్డ్ ప్రాంతాలు, 1/70 పీసా చట్టాలు అమలవుతున్న ప్రాంతం అని తెలియజేశారు. రెండూ కలిపి ఒక జిల్లా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన చట్టాల అమలుకు ప్రభుత్వ యంత్రాంగం దృష్టి పెట్టడానికి వీలవుతుందని సూచించారు. వెనుకబడన ప్రాంతాలు అయినందున శాస్త్రీయంగా ఏర్పాటు చేస్తే ప్రాంత అభివృద్ధికి కార్యాచరణ రూపొందించే వీలు ఏర్పడుతుందన్నారు. పోలవరం ప్రాంత ఆదివాసీ, ప్రజా సంఘాల ఆందోళనలో న్యాయం ఉందన్నారు. అందుకే వారు రేపు నిర్వహించే బంద్ కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు. బంద్ కు అంతా సహకరించి విజయవంతం చేయాలని కోరారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా పోలవరం ఆదివాసీ ప్రాంతాన్ని కూడా చేర్చాలని రవి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# 3 వేల మందితో జనసేన 'పదవి - బాధ్యత' కార్యక్రమం



అమరావతి, (నినాదం): కూటమి ప్రభుత్వంలో జనసేన తరపున ఇటీవల పలువురు నామినేటెడ్ పదవులు పొందారు. వారి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని గ్రాండ్ గా నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. అదే విధంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నామినేటెడ్ పదవులు పొందిన వారికి కార్యక్రమం వేదికగా దిశానిర్దేశం చేయనున్నారని పార్టీ పేర్కొంది. ఈ మేరకు పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్ర నాదెండ్ల మనోహర్ పేరిట జనసేన కేంద్ర కార్యాలయం పత్రికా ప్రకనటను విడుదల చేసింది. కూటమి ప్రభుత్వంలో జనసేన పక్షాన పదవులు పొందిన వారితో పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం (రేపు) సమావేశం అవుతారని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రకటనలో పేర్కొన్నారు. మూడు వేల మందితో పదవి - బాధ్యత పేరిట నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఇందులో నూతనంగా నామినేటెడ్ పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి జనసేనాని దిశా నిర్దేశం చేస్తారన్నారు. మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ లో జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమ విషయమై పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. పార్టీ తరపున నిర్వహిస్తున్న పదవి - బాధ్యత కార్యక్రమం చాలా కీలకమైనదని మనోహర్ స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రసంగం జనసేన శ్రేణులందరికీ మార్గదర్శకంగా ఉండబోతుందని ప్రకటించారు.

# పార్టీ ఫిర్యాయింపులో కీలక పరిణామం..



అమరావతి, (నినాదం): పార్టీ ఫిర్యాయింపుల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. 26 మందిపై చేసిన ఫిర్యాదుపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిశీలన చేశారు. అయితే 26 మందిలో 25 మందికి పార్టీ విప్ స్వయంగా అందని నేపథ్యంలో వారిపై వేటు వేయడం కుదరలేదు. కానీ ఒకరిపై మాత్రం చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. విశాఖ గ్రేటర్‌లో ఇటీవల జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకుంది. 26 మంది వైసీపీ కార్పొరేటర్లు కూటమికి మద్దతు ఇవ్వడంతో జీవీఎంసీపై తెలుగుదేశం జెండా ఎగిరింది. అయితే ఎన్నికకు ముందు తమ కార్పొరేటర్లపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసింది. అయినా సరే 26 మంది కార్పొరేటర్లు విప్ ధిక్కరించారు. టీడీపీకి అనుకూలంగా వ్యహరించారు. దీంతో వారిని అనర్హులుగా ప్రకటించాలని కలెక్టర్‌కు వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పరిశీలన చేసిన అధికారులు.. విశాఖ 80వ డివిజన్ కార్పొరేటర్ నీలిమ పార్టీ విప్‌ను ధిక్కరించినట్లు నిర్ధారించారు. మిగిలిన వారికి విప్ ధిక్కరణ నోటీసులు నేరుగా అందని కారణంగా వైసీపీ ఫిర్యాదును తిరస్కరించారు.. కాగా వచ్చే ఏడాది మార్చితో జీవీఎంసీ కౌన్సిల్ వ్యవధి ముగియనుంది. ఈ నేపథ్యంలో జీవీఎంసీలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.

## గుర్రపు డెక్కలో మృతదేహం..

### రెండు రోజుల తర్వాత లభ్యం



తూర్పుగోదావరి, (నినాదం): తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట భీమేశ్వరాలయం వద్ద ప్రమాదవశాత్తు లావరాజు అనే వ్యక్తి మృతి చెందారు. స్థానిక గోదావరి కాలువలో గుర్రపు డెక్కను తొలగించేందుకు లోవరాజు ప్రయత్నం చేశారు. అయితే కాలు జారీ గోదావరి కాలువలో పడ్డారు. కొద్దిసేపటికి కాలువ నీటిలో కొట్టుకుపోయారు. ఈ ఘటన రెండు రోజుల క్రితం జరిగింది. అప్పటి నుంచి లోవరాజు మృతదేహం కోసం స్థానికులు గోదావరి కాలువలో గాలించారు. రెండు రోజులుగా ఆచూకీ లభ్యంకాలేదు. ప్రమాదం జరిగిన చోటే ఆదివారం మృతదేహాన్ని పోలీసులు వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టంకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్‌కు వాల్యూ లేదు

### మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



అమరావతి, (నినాదం): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్‌కు విలువ లేదని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక ఎస్పీతో ఇబ్బంది ఉంటే.. జగన్‌తో చెప్పి ట్రాన్స్‌ఫర్ చేయించానని గుర్తుచేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ గగ్గోలు పెట్టినా కనీసం డీఎస్పీని కూడా ట్రాన్స్‌ఫర్ చేయించుకోలేకపోతున్నాడని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి వైసీపీ నేతల కీళ్లు విరుస్తానని బెదిరించడం చూస్తుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. కాగా, వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై నిన్న పవన్ కళ్యాణ్ స్పందించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడు. వైసీపీ రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి" అని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తాజాగా పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలపై దాడిశెట్టి రాజా స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు.

# జ్ఞానం, వినయం, భక్తి :
## అప్పలాచార్యుల జీవన సందేశం

సింగరాయకొండకు చెందిన తిరుమల వేంకట అప్పలాచార్యులు జీవితం జ్ఞానం, వినయం, భక్తి అనే త్రివేణిని ప్రతిబింబిస్తుంది. 1929 ఫిబ్రవరి 24న ప్రకాశం జిల్లా సింగరాయ కొండలో గోవిందాచార్యులు %-%ఆండాళ్లమ్మ దంపతులకు జన్మించిన ఆయన చిన్నతనంలోనే భాషలపై ప్రత్యేక ఆసక్తి చూపించారు. ముఖ్యంగా ఉర్దూ భాషలో అసాధారణ పట్టుదల కనబరిచారు. సంప్రదాయ వైష్ణవ కుటుంబంలో పుట్టినప్పటికీ, భాషా, సాంస్కృతిక అవగాహన ఆయనలో బాల్యం నుంచే ఏర్పడింది. కుటుంబంలో సంప్రదాయ పాఠాలు, వేద పఠనాలు, ఉర్దూ పాఠశాల విద్య ఆయన వ్యక్తిత్వానికి బలమైన శాస్త్రీయ%-%సాంస్కృతిక పునాది వేసాయి. వీరి విద్యాభ్యాసం కేవలం పాఠ్య పరిమితిలో మాత్రమే కాక, వేద పాండిత్యం, ధర్మశాస్త్రాల లోతైన అధ్యయనంతో, భగవద్గీత, ఉపనిషత్తులు, పురాణ%-%స్మృతులు, కర్మకాండం, శ్రౌత విధానాలపై పట్టు సాధించడంతో సమగ్రతకు నిలువుటద్దంగా నిలిచింది. ఈ లోతైన అధ్యయనంతో ఆయన వ్యక్తిత్వం ఆధ్యాత్మిక, సాంప్రదాయ ధోరణితో సమగ్రత పొందింది. 1954 ఆగస్టులో హైదరా బాదు ప్రభుత్వంలో గణిత ఉపాధ్యాయుడిగా వృత్తి ప్రారంభించినప్పటి నుండి, ఉపాధ్యాయ, ప్రధానో పాధ్యాయ, చివరికి గణాంకాధికారి పదవుల వరకు ఆయన ఉన్నత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం, సహచరులతో మరియు అధికారులు తో వినయపూర్ణ వ్యవహారం ఆయన ప్రత్యేకత. విద్యా, శిక్షణ రంగంలో చూపిన సమగ్రత, క్రమపద్ధతిలో ఉన్న ప్రవర్తన ఆయనను విద్యా, సామాజిక రంగంలో గుర్తింపు కలిగించాయి. అప్పలాచార్యులు చేసిన అత్యంత ప్రఖ్యాత సేవ భగవద్గీతను ఉర్దూలోకి అనువదిం చడం. 'నగ్మే ఇలాహి' (తర్జుమా-ఎ-గీత) పేరుతో ప్రసిద్ధి పొందిన ఈ అనువాదం మూడుసార్లు ముద్రించ బడింది. ముఖ్య ఉద్దేశాలు మత సామర స్యానికి తోడ్పాటు, కావ్య శైలిలో అనువాదం, సామాన్యులకు భగవద్గీత సూత్రాలను అర్థమయ్యే విధంగా వివరించడం. ముస్లిం సోదరులకు హిందూ ధర్మ సారాన్ని వారి మాతృభాషలో చేరువ చేయడం ద్వారా మతాల మధ్య అవగాహన పెంచడం, వచన రూపం మాత్రమే కాక, ఉర్దూ కవిత్వ శైలిలో (నజమ్/గజల్ శైలికి దగ్గరిగా) అనువదించడం, భగవద్గీతలోని ధర్మ, కర్మ, భక్తి, నిష్కామ కర్మ సిద్ధాంతాలను సాధారణ పాఠకులకు అర్థమయ్యే విధంగా వివరించడం ఆయన ప్రత్యేకత. ఈ అనువాదం భాషా, సాహిత్య రంగాల్లో అపూర్వ గుర్తింపు, ఉర్దూ పాఠకులకు భగవద్గీత సూత్రాలను జీవితంలో అన్వయించే అవకాశాన్ని కల్పించింది. భాషా పరిశోధనలో కూడా ఆయన విశిష్ట కృషి చేశారు. తెలుగు%-ఉర్దూ నిఘంటువు రూపకల్పన ద్వారా రెండు భాషల శబ్దార్థాల అనుసంధానం, భాషాభ్యాస కులకు సులభ మార్గం ఏర్పడింది. చిన్ననాటి నుంచే భాషలపై పట్టుదల, వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, భాషా, సాహిత్య పరిశోధనలో కృషి చేయడం ఆయన జీవిత లక్ష్యం. అప్పలాచార్యులు సింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహ స్వామిపై అనేక స్తోత్రాలు, పద్యాలు రచించడం, ధర్మశాస్త్ర వివరణ, కర్మకాండ-స్మార్త విధానాలపై లోతైన అవగాహన, నిత్యకర్మలు, శ్రాద్ధ విధానాలు, వివాహాది సంస్కా రాల నిర్వహణలో మార్గదర్శకత్వం చూపడం వంటి భక్తి, సంప్రదాయ, సాంస్కృతిక కృషి చేశా రు. సంప్రదాయానికి విరుద్ధంగా జరుగుతున్న అనాచారాలను సున్నితంగా, శాస్త్రీయంగా ఖండిం చడం ఆయన సాంప్రదాయ పరిరక్షణలో కృషిని సూచిస్తుంది. తిరుమల వేంకట అప్పలాచార్యులు సాదాసీదా, వినయపూర్ణ వ్యక్తిత్వం కలిగినవారు. భాషలపట్ల, సాహిత్యపరమైన కృషిలో, శిష్యులకు మార్గదర్శకత్వంలో, సమాజానికి జ్ఞానం అందించడంలో ఆయన నిబద్ధత కనబడింది. సుమారు 20 సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో పోరాడి కోలుకుని మళ్లీ భాషా, సాహిత్య, వేద పరిశోధనలో నిమగ్నమయ్యారు. ఈ పరిస్థితులు ఆయన జీవితాన్ని ప్రతిబంధకాలను అధిగమించి సమాజానికి సేవ చేయడానికి కృషి చేయడం ప్రత్యేకతగా చూపిస్తాయి. భగవద్గీత అనువాదం, తెలుగు%-%ఉర్దూ నిఘంటువు, భాషా, సాహిత్య పరిశోధనలు %-% ఇవన్నీ తిరుమల వేంకట అప్పలాచార్యులు సృష్టించిన సాంస్కృతిక, భాషా, ఆధ్యాత్మిక వారసత్వం. నేటి కాలంలో మతాల మధ్య విభేదాలు పెరుగుతున్న తరుణంలో, ఒక మత గ్రంథాన్ని మరో భాషలో ప్రజలకు పరిచయం చేయడం ద్వారా ఆయన సాంస్కృతిక వారధిగా నిలిచారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, భాషా మార్గదర్శకంగా నిలుస్తుంది. తిరుమల వేంకట అప్పలాచార్యులు 96 ఏళ్ల వయసులో హైదరాబాద్, దిల్ సుఖ్ నగర్లో కన్ను మూశారు. ఆయన అంత్యక్రియలు ఆది వారం ఉదయం నిర్వహించ బడినాయి. అనేక శిష్యులు, పాఠకులు, భక్తులు ఘన నివాళులు అర్పిస్తున్నారు. ఆయన జీవితం వ్యక్తిగతంగా, శాస్త్రవేత్తగా, భగవద్గీత రూపకర్తగా, భాషా%-%సాహిత్య చింతకుడిగా సమగ్ర ప్రతికృతిగా, వెలుగుగా తెలుగు మరియు ఉర్దూ సాహిత్య పరంపరలో నిలిచింది. భాషలు, సాహిత్యం, జ్ఞానం, ధర్మం, సమాజసేవ కలిపి ఒక వ్యక్తి జీవితాన్ని సమగ్రతగా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రతికృతిగా మారుస్తాయి

-రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# జాతీయ గణిత దినోత్సవం



20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిచెందిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన, భారతీయ గణిత చరిత్రకు మెరుగులు దిద్దిన శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతియేటా డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. గణిత శాస్త్రములో ఆర్యభట్ట, భాస్కరాచార్యులు తరువాత భారత దేశానికి గొప్ప పేరు తెచ్చిన మేధావి భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ (1887 డిసెంబర్ 22 - 1920 ఏప్రిల్ 26). తన విలక్షణ అసమాన మేధాసంపత్తితో అనన్య సామాన్యమైన కృషిచేసి భారతీయ కీర్తి పతాకాన్ని దశదిశలా ఎగరవేసిన మహా గణితజ్ఞుడు శ్రీనివాస రామానుజన్. ఆయన జీవిం చింది 32 అయినా 3900పైగా సిద్ధాం తాలను, సూత్రాలను అందించిన అపరగ ణిత మేధావి. ఆయన సిద్ధాంతాలపై నేటికీ ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు జరుగుతుండడం విశేషం. గణితం వేద కాలము నుండి భారతీయ సంప్రదాయంలో భాగమేనని మన వేద గణితం ద్వారా మనకు తెలుస్తున్నది. గణితం ప్రాచీన భారత దేశంతో పాటు ప్రాచీన ఈజిప్టు, మెసపు టేమియా, ప్రాచీన చైనా, ప్రాచీన గ్రీకు నాగరికతలలో ఎక్కువగా అభివృద్ధి చెందింది. ప్రపంచ వ్యాప్తంగా గణితము అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఎంతో ఉంది. సంఖ్యామానానికి పట్టుకొమ్మ అయి న సున్నా భారతీయుల ఆవిష్కరణే. ప్రాచీన భారతీయులు గణితంలో ఎన్నో విషయాలు కనుగొన్నారు. సంఖ్యలను కనుగొనడంలో చాల కృషి చేశారు. దశాంశ పద్ధతిని గుర్తించిన మొదటివారు భారతీయులే. ఆర్యభట్ట కాలాన్ని భారతీయ గణిత శాస్త్రా_నికి స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఇది భాస్కరా చార్యుని వరకు అప్రతిహతంగా సాగింది. భాస్కరాచార్యుని తర్వాత కాలం లో బహు విదేశీ దండ యాత్రల వల్ల గణి తం కళ తప్పింది. అనువాదాలు, వ్యాఖ్యా నాలు తప్ప పెద్దగా స్వతంత్ర గణిత సారస్వతం ఏదీ ఆవిష్కరణ కాలేదు. ఆ స్థితిలో మళ్లీ భారతీయ గణిత చరిత్రకు మెరుగులు దిద్దిన మేధావి శ్రీనివాస రామా నుజన్. గణితంపై అనేక గ్రీకు అరబిక్ గ్రం థాలు 12వ శతాబ్దం నుండి లాటిన్‌లోకి అనువదించ బడ్డాయి. ఇది మధ్యయు గంలో ఐరోపాలో గణిత శాస్త్రం మరింత అభివృద్ధికి దారితీసింది. పురాతన కాలంమధ్య యుగాల వరకు, గణితశాస్త్ర ఆవిష్కరణ కాలాలు తరచుగా శతాబ్దాల స్తబ్దతతో అనుసరించ బడ్డాయి. 15వ శతాబ్దంలో పునరుజ్జీవనోద్యమం ఇటలీలో ప్రారంభమై, కొత్త గణిత శాస్త్ర పరిణామాలు, కొత్త శాస్త్రీయ ఆవిష్కరణల పరంపర పెరుగుతున్న వేగంతో ఈ రోజు వరకు కొనసాగుతోంది. ఆధునిక కాలపు తొలినాళ్ళలో పశ్చిమ ఐరోపాలో గణిత శాస్త్రం అభివృద్ధి వేగం పుంజుకుంది. 17వ శతాబ్దం లో న్యూటన్, లీబ్నిజ్ ల కల న గణితం అభివృద్ధి చెందిది. గణితంలో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. లియొ న్హార్డ్ ఆయిలర్ 18వ శతాబ్దంలో అత్యం త ప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞుడు, అనేక సిద్ధాం తాలు, ఆవిష్కరణలకు తోడ్పడ్డాడు. 19వ శతాబ్దంపు తొలి గణిత శాస్త్రజ్ఞులలో ఒకడైన కార్ల్ ఫ్రెడ్రిక్ గాస్... బీజగణితం, విశ్లేషణ, అవకలన జ్యామితి, మాతృక సిద్ధాంతం, సంఖ్యా సిద్ధాంతం, గణాంకాలు వంటి రంగాలలో అనేక రచనలు చేశాడు. శ్రీనివాస రామానుజన్, కల్యం పూడి రాధాకృష్ణ రావు, సుజాత రాందొరై, పి.సి. మహల నోబిస్, మడకా హరిప్రసాద్ లాంటి ప్రముఖ భారతీయ గణిత శాస్త్ర జ్ఞులు విశేష కృషి చేశారు. 2012 ఫిబ్రవరి 26 న మద్రాస్ విశ్వవిద్యాలయంలో జరిగిన రామానుజన్ 125వ జయంతి ప్రారంభ వేడుకల్లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. అలాగే 2012 ను జాతీయ గణిత సంవత్సరంగా జరుపుకుంటామని ప్రకటించారు. అలా 2012 నుంచి ప్రతీ సంవత్సరం డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. యువతలో శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడం, గణిత శాస్త్రంలో పరిశోధనలను ప్రోత్సహించడం, ఆర్థిక, విజ్ఞాన శాస్త్రం, ఇతర విభాగాలలో దాని అనువర్తనాన్ని అన్వేషించడంతో పాటు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామా నుజన్ ను స్మరించుకుని, గౌరవించటం జాతీయ గణిత దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. భారత దేశంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు. రామా నుజన్ 75వ జన్మదినోత్సం సందర్భంగా 1962లో కేంద్ర సర్కార్ పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. అత్యంత చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్న రామానుజన్ మ్యాథ్య్ జీనియస్ గా పేరుగాంచిన ఆయన జీవిత ఆధారంగా ద మ్యాన్ హూ నో ఇన్ఫినిటీ పేరుతో సినిమా కూడా విడుదలైంది.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# కాకలు తీరిన రాజకీయ నేత కాకా

డిసెంబర్ 22...గడ్డం వెంకట స్వామి వర్ధంతి



రాజకీయాల్లో కాకలు తీరిన నేతగా... 'కాకా'గా చెరగని ముద్ర వేసిన కేంద్ర మాజీ మంత్రి, సుదీర్ఘ రాజకీయ అనుభవ శాలి గడ్డం వెంకటస్వామి(92). భారత రాజ్యాంగ రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్‌తో కలసి పనిచేసిన వారిలో కాకా ఒకరు. కార్మిక నేతగా ప్రస్థానం ప్రారంభించి కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవికి అతి సమీపానికి వెళ్ళి, కొందరి స్వార్థం, కుట్రల మూలంగా, ఆ పదవి పొందలేక పోయానని కాకా పదే పదే చెపుతుండే వారు. హైదరాబాద్‌లో ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేయించి గుడిసెల వెంకట స్వామిగా గుర్తింపు పొందారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు మొదటిసారి ప్రతిపాదన చేసిన వ్యక్తి వెంకటస్వామి. సుదీర్ఘ రాజకీయ జీవితంలో కార్మిక నేతగా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షుడిగా, ఎఐసిసి బాధ్యునిగా, ఎంపీగా , కేంద్ర మంత్రిగా, ఆయన అందించిన బహుముఖ సేవలు నిత్య జ్ఞాపకాలుగా మిగిలాయి. గడ్డం వెంకటస్వామి 5 అక్టోబర్ 1929న హైదరాబాద్ లో జన్మించారు. చిన్న వయసులోనే నిజాం వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. మొదట ఆర్యసమాజ్‌లో, ఆ తర్వాత రామానందతీర్థ శిష్యుడిగా కాంగ్రెస్‌లో పనిచేశారు. సాయుధ పోరాట సమయంలో జైలుకెళ్లిన కాకా.. హైదరాబాద్ విలీనం అనంతరం రాజకీయాలు వదిలేసి కుటుంబ పోషణ కోసం కూలీ పని చేశారు. అప్పుడే కార్మిక నాయకుడిగా ఎదిగారు. హైదరాబాద్‌లో నిలువనీడ లేకుండా ఉన్న పేదల కోసం ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసి వారి కోసం పోరాడారు. ఆర్థికంగా బలపడ్డాక మళ్లీ రాజకీయాల్లోకి వచ్చిన కాకా అనేక పదవులు అలంకరించారు. 1957- 62 మరియు 1978-84 ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులుగా రెండు పర్యాయాలు ఉన్నారు. 1967లో 4 వ లోకసభకు ఎన్నికైయ్యారు. 1969-71 వరకు ప్రజా పద్దుల కమిటీ సభ్యుడు. అవిభక్త కరీంనగర్ జిల్లా పెదపల్లి లోకసభ నియోజకవర్గంనుండి పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహించారు. 1971లో 5వ లోకసభకు (2వ పర్యాయం), 1977లో 6వ లోకసభకు (3వ పర్యాయం), 1989లో 9వ లోక్ సభ (4వ పర్యాయం), 1991లో 10వ లోకసభకు (5వ పర్యాయం), 1996లో 11వ లోకసభకు (6వ పర్యాయం), 2002-2004 అధ్యక్షుడి గా, ఎ.ఐ.సి.సి. ( ఎస్ సి %ఆ% ఎస్ టి ), 2004లో 14వ లోకసభకు (7వ పర్యాయం), ఎన్నికైయ్యారు. 1978 - 1982 లేబర్ మరియు సివిల్ సప్లైస్, ఆంధ్ర ప్రదేశ్ క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. ఫిబ్రవరి 1973 - నవంబర్ 1973 వరకు లేబర్ మరియు పునరావాస కేంద్ర ఉపమంత్రిగా పనిచేశారు. నవంబర్ 1973-మార్చి 1977 వరకు సప్లై అండ్ రీహాబిలిటేషన్ కేంద్ర ఉపమంత్రిగా పనిచేశారు. 21 జూన్ 1991 నుండి 17 జనవరి 1993 గ్రామీణాభివృద్ధి కేంద్ర మంత్రిగా, 18 జనవరి1993 నుండి ఫిబ్రవరి 1995 టెక్స్టైల్స్ కేంద్ర సహాయమంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్)గా, 10 ఫిబ్రవరి నుండి 1995-15 సెప్టెంబర్ 1995 వరకు టెక్స్టైల్స్ కేంద్ర క్యాబినెట్ మంత్రిగా, 15 సెప్టెంబర్. 1995 నుండి 10 మే 1996 వరకు కార్మిక శాఖ కేంద్ర క్యాబినెట్ మంత్రిగా, 20 ఫిబ్రవరి 1996-16 మే 1996 కార్మిక మరియు వస్త్రాల శాఖ కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. అలాగే డిప్యూటి లీడర్ కాంగ్రెస్ పార్లమెంట్ పార్టీ, లోకసభ మెంబర్, కమిటి ఆన్ ఎనర్జీ , మెంబర్, కమిటి ఆన్ ఇన్ స్టాలేషన్ ఆఫ్ పోట్రైస్ / స్టేటస్ ఆఫ్ నేషనల్ లీడర్స్, పార్లమెంటేరియన్ ఇన్ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌మెంబర్, కమిటీ ఆన్ ఎతిక్స్‌మెంబర్, కన్ సులేటివ్ కమిటి, మినిస్ట్రీ ఆఫ్ హెవీ ఇండస్ట్రీస్ మెంబర్, స్టాండింగ్ కమిటి ఆన్ ఎనర్జీ పని చేశారు. కాకా మొదటి కుమారుడు గడ్డం వినోద్, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, రెండవ కుమారుడు గడ్డం వివేకానందా, పెద్దపెల్లి నియోజక వర్గానికి ఎం.పి.గా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారునిగా పనిచేశారు. ఆయన 2014, డిసెంబరు 22వ తేదీ హైదరాబాదులో మరణించాడు

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్,
కాలమిస్ట్ 9440595494

# భారతదేశ వాయు కాలుష్య సంక్షోభం



అంతర్జాతీయ గళం - దేశీయ నిశ్శబ్దం భారతదేశ రాజధాని ఢిల్లీలో శీతాకాలం అంటే కేవలం ఆహ్లాదకరమైన చలి మాత్రమే కాదు, అది ఊపిరాడకుండా చేసే ఒక ప్రాణాంతక 'గ్యాస్ ఛాంబర్'. ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో దేశ ఆర్థిక వ్యవస్థ, సరిహద్దు వివాదాలు మరియు రాజకీయ విమర్శలు హోరెత్తాయి కానీ, కోట్లాది మంది భారతీయుల ఊపిరితిత్తులను దెబ్బతీస్తున్న వాయు కాలుష్య సంక్షోభంపై మాత్రం ప్రజాప్రతినిధుల మధ్య అర్థవంతమైన చర్చ జరగలేదు. దేశ రాజధాని వీధుల్లో తరచుగా 400 దాటే వాయు నాణ్యత సూచీ (%ూాు×%) చూస్తుంటే ఒక కీలకమైన ప్రశ్న మెదులుతోంది: వాతావరణ మార్పులు మరియు గ్రీన్‌హౌస్ వాయువుల గురించి అంతర్జాతీయ వేదికలపై ఇంత గట్టిగా గళమెత్తే భారత్, తన సొంత గడ్డపై నెలకొన్న వాయు కాలుష్యంపై ఎందుకు మౌనం వహిస్తోంది? వాతావరణ మార్పులపై జరిగే అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సులలో భారతదేశం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తూ, అభివృద్ధి చెందిన దేశాలు గతంలో చేసిన కాలుష్యానికి భారీ మూల్యం చెల్లించాలని, భారత్ వంటి ఎదుగుతున్న దేశాల వృద్ధిని అడ్డుకోకూడదని గట్టిగా వాదిస్తుంది. ఈ "క్లైమేట్ ఈక్విటీ" వాదన భారత్‌కు ప్రపంచ స్థాయిలో పర్యావరణ రక్షకుడిగా గుర్తింపు తెచ్చింది. కానీ, ఇదే గళం దేశీయంగా వినబడకపోవడం ఆశ్చర్యకరం. గ్రీన్‌హౌస్ వాయువుల గురించి ప్రపంచానికి హితబోధ చేసే ప్రభుత్వం, దేశంలోని నగరాల్లో విషపూరితమైన పొగమంచు వ్యాపించినప్పుడు మాత్రం నిశ్శబ్దంగా ఉంటోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) నిర్దేశించిన ప్రమాణాలను "కేవలం సూచనలు" గా కొట్టిపారేయడం లేదా అంతర్జాతీయ ర్యాంకింగ్‌లను తక్కువ చేసి చూపడం ద్వారా సమస్య తీవ్రతను తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. ఫలితంగా, సామాన్య పౌరుడు తన ప్రాథమిక హక్కు అయిన స్వచ్ఛమైన గాలి కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాలనాపరమైన జాప్యం మరియు రాజకీయ ప్రాధాన్యతలు మారకపోతే, ఈ గాలి సంక్షోభం దేశ భవిష్యత్తును మరింత అంధకారంలోకి నెట్టే ప్రమాదం ఉంది. నిపుణుల ఆందోళన మరియు కఠిన వాస్తవాలు దేశీయంగా పరిస్థితి అత్యంత భయంకరంగా ఉంది. ప్రపంచంలోనే అత్యంత అధ్వాన్నమైన వాయు నాణ్యత గల నగరాల్లో ఢిల్లీ, ఘజియాబాద్, కర్నాల్, లక్నో మరియు పాట్నా వంటివి నిరంతరం కాలుష్యంతో ఊపిరాడక కొట్టుమిట్టాడుతున్నాయి. దీనివల్ల ప్రజల సగటు ఆయుష్షు 5 నుండి 10 ఏళ్లు తగ్గుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. డాక్టర్ రోక్సీ కొల్ వంటి నిపుణులు హెచ్చరిస్తున్నట్లుగా, వాయు కాలుష్యం అనేది ఒక బహుళ రంగాల సమస్య. కేవలం వాహనాల వల్లే కాకుండా, పారిశ్రామిక వ్యర్థాలు, నిర్మాణ దుమ్ము మరియు వ్యవసాయ వ్యర్థాల దహనం వంటివన్నీ కలిసి ఈ విష వలయాన్ని సృష్టిస్తున్నాయి. సరైన డేటా మరియు పారదర్శకమైన పర్యవేక్షణ వ్యవస్థ లేకపోతే, ప్రతి శీతాకాలం ఇదే విషాదం పునరావృతమవుతూనే ఉంటుంది. గాలి లభ్యతలో సామాజిక అసమానతలు ఈ సంక్షోభంలో అత్యంత బాధాకరమైన అంశం "వాయు వివక్ష". సమాజంలోని సంపన్న వర్గాలు మరియు వైట్ కాలర్ ఉద్యోగులు ఎయిర్ ప్యూరిఫైయర్లు, ఎయిర్ కండిషన్డ్ ఇళ్లు మరియు విలాసవంతమైన కార్ల ద్వారా కాలుష్యం నుండి కొంతవరకు రక్షణ పొందుతున్నారు. కానీ, మరోవైపు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న పేదలు, నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు, డెలివరీ ఏజెంట్లు మరియు రిక్షా కార్మికులు నేరుగా రోడ్లపై ఉండి విషాన్ని పీలుస్తున్నారు. ప్యూరిఫైయర్ కొనే స్తోమత లేని పేదవాడికి స్వచ్ఛమైన గాలి అనేది ఒక విలాసవంతమైన వస్తువుగా మారింది. ముఖ్యంగా మురికివాడల్లో ఉండే పిల్లల్లో ఆస్తమా మరియు ఊపిరితిత్తుల లోపాలు పెరగడం వల్ల ఒక తరం మొత్తం ఆరోగ్య సమస్యలతో ఎదుగుతోంది.

రాజకీయ జవాబుదారీతనం మరియు ఆర్థిక విరోధాభాసం

రాజకీయంగా చూస్తే, వాయు కాలుష్యం ఇంకా ఒక ప్రధాన ఎన్నికల అంశంగా మారలేదు. పేద కూలీలకు ప్రతిరోజూ పని దొరకడమే ముఖ్యం, ఆరోగ్యం కంటే వారికి జీవనోపాధి ప్రాధాన్యతగా ఉంది. రాజకీయ నాయకులు కూడా ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా పంట వ్యర్థాల దహనం వంటి సున్నితమైన అంశాలపై రైతులకు నచ్చజెప్పడంలో లేదా కఠిన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. బొగ్గు విద్యుత్ మరియు విచ్చలవిడి నిర్మాణ రంగాలు దేశ జీడీపీ వృద్ధికి అవసరమైనప్పటికీ, అవి పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నాయి. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం కారణంగా, బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ కాలయాపన జరుగుతోంది. స్వచ్ఛమైన గాలి అందరి హక్కు "వసుధైక కుటుంబం" అని ప్రపంచానికి చాటిచెప్పే భారత్, తన దేశంలోని ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలిని అందించడంలో విఫలం కాకూడదు. అంతర్జాతీయ వేదికలపై న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్న భారత్, స్వదేశంలో తరగతుల మధ్య ఉన్న ఈ అసమానతను తొలగించాలి. కేవలం కాలుష్యం పెరిగినప్పుడు కొన్ని రోజులు ఆంక్షలు విధించడం కాకుండా, ప్రజా రవాణా వ్యవస్థను భారీగా బలోపేతం చేయడం, స్వచ్ఛ ఇంధనంపై పెట్టుబడులు పెంచడం మరియు వ్యవసాయ వ్యర్థాల నిర్వహణకు రైతులకు శాశ్వత మార్గాలను చూపడం ద్వారానే ఈ సంక్షోభం నుండి బయటపడగలం. స్వచ్ఛమైన గాలి అనేది కేవలం ధనవంతుల విలాసం కాదు, అది ప్రతి భారతీయుడి ప్రాథమిక హ క్కు.

-వెంకగారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



ఏడు నందులను పొందిన
# కాశీ విశ్వనాథ్

### డిసెంబర్ 22 చిలుకోటి కాశీ విశ్వనాథ్ వర్ధంతి



చిలుకోటి కాశీ విశ్వనాథ్ కథా రచయిత, నటు డు. 7 నంది అవార్డులు ఆయన సొంతం చేసుకున్న ప్రతిభా శాలి. వెయిట్ లిఫ్టింగ్ లో దిట్ట. ఒకే ఏడాది 11 చిత్రాలు చేసిన ఘనత ఆయ నదే. ఆయన వ్రాసిన "ఓ వర్షం కురుసిన రాత్రి" కథకు స్పందించి, ప్రఖ్యాత రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి స్వయంగా ఆయన యింటికి వెటళ్ళి అభినందించడం విశేషం. వివిధ రంగాల్లో చూపుతున్న ప్రతిభకు నిదర్శనంగా ఆసియా ఖండం విశిష్ట వ్యక్తిగా ఏషియా బుక్‌లో స్థానం పొందడం గమనార్హం. చిరంజీవి, శోభన్‌బాబు, రాజేంద్ర ప్రసాద్, కృష్ణ, సావిత్రి, అంజలి, షావుకారు జానకి, శ్రీదేవి, జయప్రద లాంటి ఎందరో ప్రముఖ నటులతో కలిసి పని చేశారు. దాదాపు 70 చిత్రాలకు రచయితగా ఆయన ఉన్నారు. అగ్రశ్రేణి దర్శకులు రేలంగి నరసింహారావు, రాజాచంద్ర, విజయ బాపినీడు, దాసరి నారాయణరావు వంటి ప్రముఖ దర్శకుల వద్ద చిత్రాలకు రచయితగా పని చేసిన ఆయన మంచిపేరు తెచ్చు కున్నారు. విశ్వనాథ్ విశాఖపట్నంలో కోటి అప్పలస్వామి, బుచ్చమ్మ దంపతులకు 1946లో జన్మించారు. ఆయన పూర్తి పేరు చిలుకోటి కాశీ విశ్వేశ్వరరావు. ఆయన పేరును కాశీ విశ్వనాథ్ గా తన పాఠశాల రోజులలో తెలుగు ఉపాధ్యాయులు మార్చారు. ఆయన విశాఖపట్నం లోని ఎ.వి.ఎన్ కళాశాలలో చదివారు. ఆయన ఆంధ్రా విశ్వ విద్యాలయంలో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో క్రీడలలో, రంగస్థల ప్రదర్శనలలో కూడా పాల్గొన్నారు. అతను ఒక జాతీయ వెయిట్ లిఫ్టర్ మరియు మూడు సార్లు విశ్వవిద్యాలయ ఛాంపియన్షిప్స్ గెలిచారు. ఆయన రాష్ట్రస్థాయి పోటీలకు కూడా వెళ్ళారు. విద్యాభ్యాసం తరువాత ఆయన 1966 లో విశాఖపట్నం పోర్టు ట్రస్టులో అకౌంటెంట్ గా ఉద్యోగం చేశా రు. ఆయన 1968 లో తన రచనా ప్రస్థానాన్ని , అలాగే సినిమా ప్రస్థానాన్ని "రామాయణంలో పిడకలవేట" సినిమాతో 1980లో ప్రారంభించారు. అయన సుమారు 131 సినిమాలకు స్క్రిప్ట్, సంభాషణలు వ్రాసారు. సుమారు 120 కథలు, 28 నవలలు, 43 నాటికలు, అనేక సినిమాలకు కథలు వ్రాసారు. ఆయన 37 సినిమాలలో నటించారు. ఆ కారణంగా సినీ పరిశ్రమలోని అందరు దర్శకులు, నిర్మాతలు నటీనటులతో ఆయనకు మంచి పరిచయాలు ఉండేవి. ఆయన 52 సినిమాలలో నటించా రు. "కళా సాగర్, మానవత్వానికి మరో కోణం, ట్రెండ్ మారింది" వంటి తన నాటకాలకు నంది అవార్డులు కూడా అందుకున్నారు. ఆయనకు మొత్తం ఏడు నంది అవార్డులు వచ్చాయి. వాటిలో మూడు నందులు సినిమా కథలకు, మూడు నందులు నాటకాలకు, ఒక నంది దర్శకత్వానికి వచ్చాయి. 1980 లో సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్నారు. చిలుకోటి కాశీ విశ్వనాథ్ 2015 డిసెంబరు 22న గుండెపోటుతో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ?
ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# తెలంగాణలో కృష్ణార్జునుల పాలన !!

-ఇటీవల హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లు క ృషా?ర్జునుల పాత్ర పోషించారని చెప్పవచ్చు..గ్లోబల్ సమ్మిట్ లో ఇన్వెస్టర్స్ పెద్దఎత్తున పాల్గొన్నవారిని వెన్నుతట్టిన ఘనత జంటగా లభించింది.ఇందులో మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ఐటీ శాఖ, తెలంగాణ పరిశ్రమల శాఖలలో పెట్టుబడుల ఆకర్షణకు మరింత ముందు వరుసలో నిలిచి సక్సెస్ అయ్యారు.ఆయా రంగాల్లో పెట్టుబడుల పరంగా చూస్తే ఐటీ,పరిశ్రమ రంగాల్లో విప్లవం విజయవంతం అయిందని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్ర అభివ ృద్ధిలో కీలకమైన ఐటీ రంగానికి వన్నె తేవడంలో మంత్రి శ్రీధర్ బాబు పాత్ర కీలకమని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు .విదేశీ పెట్టుబడుల సదస్సులో సీఎం తో సహా శ్రీధర్ బాబు ప్రేరణకలిగించే అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధిని ఫీనిక్స్ పక్షిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని చెప్పడం శ్రీధర్ బాబు కర్తవ్యం పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లు రాష్ట్ర అభివ ృద్ధిలో భాగస్వాములుగా..ఇంకా సూటిగా చెప్పాలంటే క ృషా?అర్జునులుగా మారిపోయారు.ప్రతి సభలు వేదికగా శ్రీధరన్న ఎట్లా చెబితే అట్లా ముందుకు వెళ్దామని సీఎం రేవంత్ రెడ్డి అంటూనే ఉన్నారు.ఇలా శ్రీధర్ బాబు చేస్తున్న పనితీరుకు,క ృషికి అభినందనలు అందుకుంటు న్నారు. తెలంగాణ ను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్స్ గా మార్చేందుకు క ృషి చేస్తున్న వారిలో ఇద్దరిది ప్రధాన భూమిక ఐనప్పటికీ శాఖల పరంగా దుద్దిళ్లకు తగ్గ స్థాయిలో గుర్తింపు లభించడం విశేషం.ఇక భవిష్యత్తు కోసం ఎదురు చూడ కుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభు త్వ సంకల్పమని దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా "రేపటి తెలంగాణ" కోసమే అని వివరించడం ద్వారా ఎంతో నిర్మాణాత్మకవంతమైన రీతి లో తెలంగాణ అభివ ృద్ధి ని "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్ గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్‌మెంట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టైనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" అని అన్నారు. భౌగోళిక విస్తీర?ం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినా దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. 2024 - 2025 లో రాష్ట్ర జీఎస్డీపీ వ ృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని వివరించారు. రాష్ట్ర ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎకానమీ వ ృద్ధి రేటు 7.6 శాతం కాగా, జాతీయ సగటు 6.6 శాతం మాత్రమే అన్నారు. రాష్ట్ర సేవల రంగం వ ృద్ధి రేటు 11.9 శాతంగా కాగా, అదే జాతీయ సగటు 10.7 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ఇండస్ట్రియల్ జీవీఏ 12.6 శాతం వ ృద్ధి రేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని సమగ్ర నివేదికను మంత్రి వెల్లడించారు.మాన్యుఫ్యాక్చరింగ్, కన్‌స్ట్రక్షన్, మైనింగ్, క్వారీయింగ్, ఎలెక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్, ఇతర యుటిలిటీస్ లాంటి ఇండస్ట్రియల్ సబ్ సెక్టార్లలోనూ తెలంగాణ వ ృద్ధి రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు కావడం తమ ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశంలోనే తొలి ఏఐ పవర్డ్ విలేజ్ గా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం "రేపటి తెలంగాణ"కు మార్గదర్శిగా నిలిచింద న్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్చేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ ఐటీఐలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ "వన్ బయో", సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో "తెలంగాణ"ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు. రేపటి కోసం, భవిష్యత్ తరాలకు భరోసాగా తెలంగాణతో కలిసి భవిష్యత్తును నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, నిపుణులద ృష్టికి తీసుకెళ్లారు.వారిని అభినందిస్తూ,ఆకట్టుకొని గ్లోబల్ సమిట్స్ ను సక్సెస్ చేసి అందరి మెప్పు పొందారు ..

-కట్టా నరేంద్రాచారి
సీనియర్ జర్నలిస్ట్ ,పెద్దపల్లి
6303073400



# భాషాశాస్త్రవేత్తగా 'గిడుగు'



### చారిత్రక భాష శాస్త్రం (Historical Linguistics)

ఇంగ్లీషు భాష మారి పాడైపోతూ ఉన్నదని పూర్వము భాషాతత్త్వము తెలియని కాలములో, ప్రతీతరమువారు తమ కాలపు భాషను గురించి మొరపెట్టేవారు, జాన్సన్ తన కాలపు భాష మారకుండా కట్లుకట్టి నిఘంటువులో బంధించడానికి ప్రయత్నించినాడు. నిఘంటువు పూర్తిగా రచించేసరికి అతని భ్రమ వదలిపోయినది. జీవద్భాషను మారకుండా బంధించడం అసాధ్యమని ప్రకటించినాడు. (Thomas R. Lounsbury రాసిన The Standard of Usage in English నుంచి ఉదహరించారు.) "షేక్స్పియరు కాలములో ఇంగ్లీషు భాష అశ్రుతపూర్వంగా విజృంభించినట్లు ఈ కాలములో తెలుగు భాష విజృంభిస్తున్నది. ఇంగ్లీషు భాషకు అప్పుడు కట్లూ గట్లూ ఉండాలని ఎవ్వరూ అభిలషించలేదు. అప్పుడు కావలసినది స్వేచ్ఛగాని నిర్బంధము కాదు. వెల్లువ వలె భాష ప్రవహించినది. వరదతో బురదా చెత్తా వచ్చిపడ్డది. అది అంతా క్రమంగా అడుగంటినది. స్వచ్ఛమైన భాష తేరినది. అప్పటినుండి ఇప్పటివరకూ ఇంగ్లీషు భాషావాహిని గట్టులేకుండానే ' టేమ్జ్ ' నది వలె నిర్మలముగా ఉన్నది. ఏటిలోనికి కొత్తనీరు రాకుండా గట్టుకడితే, ఏరు ఎండిపోతుంది; నీరుంటే మురిగిపోతుంది. భాషా స్వభావమును అనుసరించి, భాషలో భావ బోధమునకు కావలసిన మార్పులు కలుగుతూ ఉంటవి", (రామమూర్తి, 1958: 148). "లోక వ్యవహారములో పండిత పామర సామాన్యముగా అందరినోటను నలుగుడు పడుతూ ఉన్న భాష ఎంతో కొంత మార్పు పొందడము భాషకు సహజధర్మమే.... భాషాతత్త్వమెరిగిన వారికి భాష మారడము వింతగా కనబడనే కనబడదు. మారకపోవడమే అసంభవము.... భాషా చరిత్రమనగా భాషలో కలిగిన మార్పుల వృత్తాంతమేకదా. ఎప్పుడూ ఒక్క లాగున ఉండే భాషకు చరిత్రమేలేదు. వాడుకలో లేక గ్రంథములందు మాత్రమే నిలిచిఉన్న భాషకు మరి మార్పు ఉండదు; మరి చరిత్రమూ ఉండదు" (రామమూర్తి, 1958 : 67, 68), ఆయనే మరోచోట "జీవంతో ఉన్న ప్రతి వస్తువు మారడం సహజం. అన్ని జీవద్భాషలున్ను మారుతూ వచ్చినవి. మన తెలుగు భాష సైతము జీవద్భాష గనుక మారుతూ ఉంది. 'చేసితివేనిన్', 'చేస్తే' కావడం భాషలో కలిగిన పరిణామాన్ని చూపిస్తుంది గాని నాశనము చూపించదు. నన్నయనాటి భాషే నేటికిన్ని ఏ మార్పూ లేకుండా ఉన్నదనడం అబద్ధం; ఉండాలనుకోవడం అవివేకం. నన్నయనాటి గోదావరే ఈనాడు ప్రవహిస్తుందిగాని ఆనాటి జలం ఈనాటిది కాదు. అందుచేతనే 'నిత్యప్రవాహినీ దేశ్యా" అని అన్నారు.

చారిత్రక క్రమంలో ప్రతిభాషలోను అన్యదేశ్య పదాలు చేరడం సహజమనీ, అదేవిధంగా సంస్కృత, ప్రాకృత, ఉర్దూ, ఆంగ్ల పదాలు తెలుగులో చేరాయనీ, వాటిని తెలుగునుంచి తీసివేస్తే తెలుగు భాషకు నష్టం వాటిల్లుతుందనీ రామమూర్తిగారు అన్నారు. ఈ సందర్భంలో అన్యదేశ్య పదాల గురించి ఆయన చెప్పిన మాటలు చూద్దాం. "నార్మను రాజులు ఇంగ్లండును జయించి పాలించిన కాలమందు నార్మన్ ఫ్రెంచి పదములు ఇంగ్లీషులో చేరినట్లే, మన తెలుగులో ఉర్దూ మాటలు చేరి, భాషాభివృద్ధికి కారణములయినవి. వేలకొలదిగా ఉన్న హిందూస్థానీ మాటలు నిత్యవ్యవహారములో ఆంధ్రభారతి శరీరములోని అంగములయినవి. ఛేదిస్తే గాయములు పడక తప్పదు. ఇన్నూరేండ్లయి ఇంగ్లీషువారితో మనకు సంబంధ మేర్పడ్డది. నూరేండ్లయి వారి భాష తెలుగువారు నేర్చుకుంటున్నారు. వ్యవహారమందు అనేకమయిన ఇంగ్లీషు మాటలు పామరులు కూడా వాడుతున్నారు; వాటికి మారుగా తెలుగు మాటలు వాడితే సుబోధము కావు. పాశ్చాత్యుల జ్ఞాన విజ్ఞానములు ఇప్పుడు ఇంగ్లీషు భాష ద్వారా మనవారు కొందరు సంపాదిస్తున్నారు. అవి దేశములో వ్యాపించేటట్టు చేయడమునకు దేశ భాషలో ఇంగ్లీషు మాటలు చేర్చవలెను. ఇంగ్లీషు మాటలు, సంస్కృత శబ్దములు, ఉర్దూ పదములు మన భాషలో కలిసిపోయినవన్నీ మన మాటలే. అవి విడిచితే వ్యవహార హాని". (రామమూర్తి, 1969: 227, 228)

### తులనాత్మక భాష శాస్త్రం (Comparative Lingustics)

రెవరెండ్ హాఫ్ మాన్ రాసిన "ఎన్ సైక్లోపీడియా ముందారికా"లో పదాల ఎంపికలో అవలంభించిన పద్ధతినే తాను కూడా సవర ఇంగ్లీషు, ఇంగ్లీషు – సవర నిఘంటువుల (1938) కూర్పులో అవలంబించినట్లు చెప్పారు. ఎల్.బి. రామస్వామి అయ్యర్ సలహా ప్రకారం సవర భాష ఏ భాషా కుటుంబానికి చెందిందో ఆ భాషా కుటుంబంలోని కొన్ని భాషాపదాలతో సవర భాషా పదాలను తులనాత్మకంగా పోల్చి వాటిమధ్య ఉన్న పోలికలను చూపించారు. సవర భాషలోనూ, తక్కిన ఆస్ట్రిక్ భాషా కుటుంబంలోనూ భాషా సామ్యాలు ఎక్కువగా ఉన్నాయనీ, వీటిని పరిశీలించి ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇటువంటి భాషా పరిశీలనాలు భాషాశాస్త్ర నిర్మాణానికి ఎంతో ఉపకరిస్తవని రామమూర్తిగారు అభిప్రాయపడ్డారు. (జానకి, 1991: 47). "A Manual of Sora Language" లో సవర భాషలోని అచ్చులనూ, లింగవ్యవస్థనూ, క్రియా నిర్మాణాన్నీ, విశేషణ రూపాల తర తమ భేదాలను తెలిపే విధానాన్నీ తెలుగు, ఇంగ్లీషు భాషల రూపాలతో తులనాత్మకంగా పోల్చారు. సవర భాషలోకి ఆదానం చేసుకోబడిన సంస్కృత, పాళీ, ఒరియా, తెలుగు పదాలను గుర్తించి కూడా, తెలుగు సంస్కృతం, ఒరియా భాషా లక్షణాలు కొన్ని సవరభాషలో ఉన్నాయని గుర్తించి కూడా ఈ భాషలతో సవర భాషకు జన్మసంబంధం లేదనీ, ఈ భాష ఆస్ట్రోఏషియాటిక్ కుటుంబంలోని ముండా భాషా ఉపకుటుంబానికి చెందినదిగా నిర్ణయించారు. 1967లో విస్కాన్సిన్ యూనివర్సిటీ నుంచి Savara Syntax అనే అంశంపై పరిశోధనచేసి పిహెచ్.డి. డిగ్రీ పొందిన Stannely Starosta గిడుగు రామమూర్తిని "Pioneer in Munda Linguistics" అభివర్ణించారు. అలాగే, రామమూర్తిగారు తన సవరభాషా నిఘంటువుల్లోనూ, వ్యాకరణంలోనూ అనేక సందర్భాల్లో ముండాభాషా ఉపకుటుంబంలోని, భాషలనుంచి ఉదాహరణలు ఇవ్వ డాన్ని బట్టి ఆయన ముండా భాషా పండితుల్లో అగ్రశ్రేణి పండితుడిగా పేర్కొన్నారు. (Starosta, 1986: 213) "అరవములో పడు– పట్టాన్, ఇడు– ఇట్టాన్, విడు – విట్టాన్ అని నేటికిన్నీ డుకారాంత క్రియలకు డు వర్ణము 'ట్టు', 'ట్ట'గా క్రియారూపము లలో ఉన్నది. తెలుగులో కనుపడు, కనుపట్టి, చేయబడు, చేయంబడ్డ – (అరవ, సేయపట్ట) ప్రాచీనాంధ్రమందు 'చూడఁబట్టదే?" అనే ప్రయోగమున్నది. నన్నయ కాలమందే 'విట్టు', 'విడు' అయిపోయినది. నేటి తెలుగులో కొట్టు –కొడతాను, తిట్టు – తిడతాడు; పెట్టి పెడతావా? అని వాడుతున్నారు" (రామమూర్తి 1969: 249) అని తెలుగు క్రియలను అరవ భాషలోని క్రియలతో పోల్చిచూపారు. వ్యావహారిక తెలుగుకూ, గ్రాంథిక తెలుగుకూ ఉన్న సంబంధాన్ని సంస్కృత భాషా భేదాలతో పోల్చి ఈ విధంగా చెప్పారు. "అయితే మన వ్యావహారిక భాషకున్న ప్రాచీన కావ్యభాషకున్ను సంబంధమే లేదా అంటే లేకపోలేదు. సంస్కృత సారస్వతంలో వైదికభాషకున్ను లౌకిక భాషకున్ను గల సంబంధం వంటి సంబంధం ఉన్నది. మన ప్రాచీన కావ్యభాష వైదికభాష వంటిది. వ్యావహారిక భాష లౌకికభాష వంటిది, లౌకికభాషకు లక్షణం చెప్పిన పాణిని, కాత్యాయనుడు, పతంజలి లోకంలో ఉన్న వాడుకభాష ప్రమాణంగా గ్రహించి సూత్రాలు, వార్తీకాలు, ఇష్టులు రచించారుగాని వాల్మీకి వ్యాసాదులు రచించిన గ్రంథాలలోని భాష ప్రమాణంగా చూపించలేదు" అని అన్నారు. (రామమూర్తి, 1958: 155)

గ్రంథ రచనలో సమకాలంలోని వాడుక మాటలే వాడాలనీ, ప్రాచీన పదాలను వాడకూడదనీ, ఇతర భాషల్లోని రచయితలు వాడుక భాషలోనే రాశారనీ, రాస్తున్నారనీ చెప్తూ ఆంగ్ల రచయితల గురించీ, బెంగాలీ రచయితల గురించీ తెలిపారు. "డ్రైడెన్, వర్డ్స్ వర్త్ మొదలైన ఇంగ్లీషు కవులు వాడుక మాటలతోనే మనోహరముగా కవితలు కూర్చవచ్చునని చెప్పి, అలాగున చక్కని కావ్యాలు రచించి కవులకు మార్గదర్శకులయినారు" అనీ, "షేక్స్పియర్ తన కాలములో అందరూ వాడుకొనే మాటలు ఏలాగున ప్రయోగించినాడో అలాగున మన కాలమందు వాడుకలో ఉన్న మాటలు ప్రయోగించవలెను" అని షెల్లీకవి తన అభిప్రాయము చెప్పినాడు" అనీ, "శిష్ట వ్యవహారమందున్న "ఛలిత్" భాషలోనే నానావిధమయిన గ్రంథాలు బంగాళీవారు రచిస్తున్నారు. మహాకవి అని పేరు పొందిన రవీంద్రనాథ్ ఠాకూర్ రచించిన కావ్యములు ఇంగ్లీషు మొదలయిన యూరోపియన్ భాషలలోనికి 'తర్జుమా' అయినవి. పాతవడ్డ మాటలు ఆయన వాడరట" అనీ రామమూర్తిగారు పేర్కొన్నారు (రామమూర్తి 1969: 224,225). ఇటలీలోని ప్రాచీన కావ్యభాష అయిన లాటిన్ ఏనాడో చచ్చి ప్రజలకు అర్థంకాకుండా పోయింది. (ప్రాచీన గ్రాంథిక భాష ఇప్పుడు లాటిన్ లాగ ఉంది.). లాటిన్లో నుంచి పుట్టిన ఇటాలియన్ భాష ప్రజలు మాట్లాడుతున్న భాష, (ఆధునిక తెలుగు భాష ఇటాలియన్ లాగుంది). ఇటలీలోని పండితులు నిర్జీవమైన లాటిన్ భాషా కంకాళంతో సరాగాలాడితే "దాంతే" యౌవనంలో సజీవంగా ఉన్న ఇటాలియన్ భాషతో క్రీడించాడు..... వేద సంస్కృతం పాతబడిపోయినప్పుడు మన పురాతన మహర్షులు ఆ భాషా వ్యవహారం మానివేసి తమ కాలంలో వాడుకలో ఉన్న భాషను వాడుకలో పెట్టారు. వేద సంస్కృతాన్ని పవిత్ర భాషగా తామెంత గౌరవిస్తున్నా ఆ మత భాషను పునరుజ్జీవింప చేయాలని వాళ్ళెన్నడూ అభిలషించలేదు. సంస్కృత వ్యాకరణం నిత్యజీవిత భాష అయిన లౌకిక భాషను వ్యాకరించిందేగాని వేదభాష అయిన ఛందస్సును కాదు. ఇదీ చచ్చి ప్రాకృత మాండలికాలు దానిలో నుంచి ఉద్భవించినప్పుడు, వాటినే వాటి స్వచ్ఛరూపంలో ప్రయోగించారు". అని రామమూర్తిగారు అన్నారు. (రాధాకృష్ణ, 1991: 27).

### నిఘంటు నిర్మాణం (Lexicography)

మహాకవి ప్రయోగం, ప్రయోగ బాహుళ్యం, లోకవ్యవహారం, సోదరభాషల్లో అటువంటి శబ్దాల స్వరూపం అన్న నాలుగంశాలను గ్రహించి వాటిలో యతి ప్రాస స్థానాల్లో కాక తక్కిన చోట్ల కవుల ప్రయోగాలను స్వీకరించాలని, నిఘంటు నిర్మాణాని కుద్దేశించిన పరిధిని విస్తరింపజేసి వేల పదాలకు గతి కల్పించాలని రామమూర్తిగారు ఆశించారు. కొన్ని సంస్కృత పదాలు సంస్కృతంలోని అర్థంలో కాక తెలుగులో అటు సాహిత్యంలోను, ఇటు నిత్య వ్యవహారంలోనూ నూతన అర్థాలను సంతరించుకున్నాయి. కొన్ని దేశి పదాలు కూడా కాలక్రమంలో నూతన అర్థాలు పొందాయి. ఇవి భాషను పరిపుష్టం చేస్తాయి. ఇటువంటి నూతన అర్థాలను నిఘంటువుల్లో చేర్చాలని ఆయన అన్నారు. నిఘంటువులో కొన్ని అసాధారణ పదాలకు బహువచన రూపాలను ఇవ్వాలన్నారు. నిఘంటువులో ఆరోప పదాలకు ఇచ్చే అర్థం సమగ్రంగా, విశదంగా ఉండాలని సూచిం చారు. ఒక పక్షి విశేషము, ఒక మత్స్య విశేషము లాంటి అర్థాలు నిఘంటువు ప్రయోజనాన్ని తగ్గిస్తాయనీ, కాబట్టి అర్థం వివరంగా ఉండాలని ఆయన సూచిం చారు. తెలుగులో కలిసిపోయిన అన్యదేశ్య పదాలను నిఘంటువుల్లో ఇవ్వాలనీ, వాటి మూల రూపం ఏమిటో, ఏ భాషకు చెందినవో స్పష్టంగా తెల్పాలని అన్నారు. (జేబు– అరబ్బీ పదం) తద్భవాలను నిఘంటువులో ఇచ్చినపుడు వాటి మూల రూపాలను కూడా ఇచ్చినట్లయితే నిఘంటువు ప్రయోజనం ఇనుమడిస్తుందని అన్నారు. రూపాంతరాలన్నిటినీ నిఘంటువులో సూచించాలన్నారు. పదాల అర్థాలు స్పష్టంగా తెలియడం కోసం నిఘంటువులో కవి ప్రయోగాలు, వ్యవహార ప్రయోగాలు ఇవ్వాలన్నారు.

### వ్యాకరణం (Grammar)

"ప్రయోగశరణం వ్యాకరణం", "ప్రయోగశరణాః వైయాకరణాః" అనే మాటలు గిడుగువారు తమ వ్యావహారిక భాషా వాదానికి అనుకూలంగా వాడుకున్నారు. ఆధునిక భాషాశాస్త్ర గ్రంథాలు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. శిష్టానాముక్తౌ సూత్రాణమభావే అనుశాసన కారిణేవ దండనీయాః (శిష్టులు వాడిన మాటలకు అనుశాసనం చెయ్యకపోతే, తప్పు అనుశాసనము చేసే వాడిదేగాని వ్యవహర్తలది కాదు). వ్యాకరణంలో సాధించకపోయినంత మాత్రాన ఏ శబ్దమూ అసాధువుకాదు అని గిడుగువారు సప్రమాణంగా నిరూపించారు. "లోకములో ఉన్న శబ్దమును కోశములోగాని, వ్యాకరణములోగాని చేర్చుకోకపోతే కోశమున్ను వ్యాకరణమున్ను తప్పులవుతవిగాని శబ్దము తప్పుకాదు". (రామమూర్తి, 1976: 34) ఏ భాషకైనా వ్యాకరణాలు వర్ణనాత్మకం (Descriptive) గా ఉండాలనీ, నిర్దేశాత్మకం (Prescriptive) గా ఉండకూడదనీ Henry Sweet చెప్పిన మాటలను "నేటి తెలుగు; నివేదిక"లో రామమూర్తిగారు ఉట్టంకించారు (రాధాకృష్ణ, 1991: 55) ఆ మాటలు ఇవి: "వచన భాష తరుచుగా సాధారణ సంభాషణకు చాలా దగ్గరగా ఉంటుంది. వ్యాకరణాధ్యయనం ప్రథమ లక్ష్యం భాషకు సంబంధించిన వాస్తవాలు ఎలా ఉన్నాయో పరిశీలించి తెలుసుకోవటమేగాని, అవి ఎలా ఉండాలో, భాష పూర్వస్థితి ఎలా ఉండేదో నేర్చుకోవటం కాదు". "సంస్కృతమనే భాషకు అనుశాసనము చేసినవారు పాణినికి పూర్వము అనేకులున్నారు. వారు చేసిన పని తాను స్వీకరించి కొంతపని పాణిని చేస్తే, కాత్యాయనుడు మొదలయినవారు దానిలో పదివేల "లోపాలు", "దోషాలు" కనిపెట్టి దిద్దినారు. ఇంకా లోపాలుంటే పతంజలి మహర్షి మరికొన్ని సవరణలు చేసినారు. వ్యాకరణములో ధాతుపాఠాలు, గణపాఠాలు ఉన్నవి. ఎన్నో భాష్యాలు, వాటికి టీకలు ఉన్నవి. ఇన్ని ఉన్నా, గొప్ప వైయాకరణులు తగవులాడుతూనే ఉంటారు. సంస్కృతము వాడుక భాషగా ఉన్నప్పుడే దానికి అనుశాసనము పుట్టినది. అనుశాసించినవారు ప్రమాణముగా స్వీకరించినది గ్రంథస్థ భాషకాదు. శిష్ట వ్యవహారమందుండిన భాష, ఆ భాషకు పేరు "లౌకికభాష"; గ్రంథస్థ భాషకు "వైదిక భాష" అని పేరు శాసనములో ఉన్నది. ఏ శబ్దము ఎలా గున శిష్టులు ఉచ్చరిస్తారో అలాగుననే ఎత్తుకుని ప్రకృతి ప్రత్యయ విభాగముచేసి సంస్కరించినారు పాణిన్యాదులు.... ఒక పొల్లయినా లోకుల వాడుకలో ఉన్నది తీసివేయకూడదు; లేనిది చేర్చకూడదు. వైవిధ్యము ఎంత ఉన్నా ఉపేక్షింపకూడదు. అది అంతా అనుశాసనములో చేరవలెను. (రామమూర్తి, 1958: 144). వ్యాకర్తలు భాషను నడిపించరు. భాషనే వ్యాకర్తలు అనుసరిస్తారు. గతంలో ప్రజలు ఇలా మాట్లాడారు. ఇప్పుడు మీరు కూడా అలాగే మాట్లాడండి అని చెప్పేవాడు మంచి వ్యాకర్తకాదు. తన కాలంనాటి భాషను చేతనైనంత వ్యాకరించడమే వ్యాకర్త చెయ్యాల్సిన పని అని హెచ్.సి. వైల్డ్ మాటలను ఉట్టకించారు (రామమూర్తి, 1958: 68) వైల్డ్ మాటలు ఈ కింది విధంగా ఉన్నాయి:

"Grammarians do not lead speech: they follow it. If a grammarian said, this is the way people used to speak in times past. Therefore this is the way people ought to speak now, he would not be a wise or good grammarian/because a language is not the same all times; and if it has changed well it has changed, for better or for worse, and all that the grammarian has to do is to accept the fact and describe the best usage of his time to the best of his ability" (Wyld). ఒకనాటి వ్యాకరణం మరోనాటి వ్యాకరణం కాదు; ఇంకా ఏ ఒక్క కాలంలోనైనా వకభాష, జాతి, కులం, మాండలికం అనేవాటిని బట్టి విభిన్న వ్యాకరణ ధర్మాలను ప్రదర్శించవచ్చును. భౌతికంగానూ ప్రాంతీయ భేదాలవల్లనూ వ్యాకరణం మారుతుంటుంది. (రామమూర్తి, 1958: 92). "తెలుగు సమాజం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రాచీనాంధ్ర వ్యాకరణ ప్రేతాన్ని పురావస్తు గృహాలలో బంధించటం ఎంతో అవసరం. పండితుడికి దాస్యం నుంచి విమోచనం కలిగించి, జీవద్భాషను విధిగా ప్రేమించి గౌరవించేటట్లు చేయడం అవసరం. అప్పుడుగాని ఛాందస ప్రజలూ, బడిపిల్లలూ మాతృ భాషాధ్యయనం అంటే భయపడటం మానరు. ఆధునికోపాధ్యాయుడు ఆధునికాంధ్ర వ్యాకరణాన్ని బడిపిల్లలకు నిగమన విధానం ప్రకారం బోధించి, వ్యాకరణం అంటే ఏమిటో అది ఎలా ఏర్పడుతుందో చెప్పటానికి సిద్ధంగా ఉన్నాడు. పండితులూ, సాహిత్య పరిషత్తు వాళ్ళు ప్రకటించినట్లు ఆధునికాంధ్ర భాష 'వ్యాకరణ విరుద్ధం' కాదు ; 'వ్యాకరణ రహితమూ కాదూ" (రాధాకృష్ణ, 1991: 57) అని ప్రాచీనాంధ్ర వ్యాకరణాల నిష్ప్రయోజకత్వాన్ని రామమూర్తిగారు తెలిపారు. సాహిత్య భాషకు వ్యవహారభాషే మూలాధారమన్న Henry Sweet మాటలను రామమూర్తిగారు పేర్కొన్నారు (రాధాకృష్ణ, 1991: 26), హెన్రీ స్వీట్ మాటలు ఇవి: "అత్యధిక సంఖ్యాకులైన వ్యాకరణ వేత్తలు సాహిత్యభాషకు భ్రష్టరూపమే వ్యావహారికమని పైకి అనరుగాని విశ్వసిస్తుంటారు. వాస్తవం మాత్రం ఇందుకు కేవలం విరుద్ధం. సాహిత్యభాషకు నిజమైన మూలాధారం వ్యవహారభాష". పైన తెలిపిన గిడుగువారి అభిప్రాయాలు చాలావరకు ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలకు అనుగుణంగానే ఉన్నాయి. ఈ అభిప్రాయాల ఆధారంగా, గిడుగువారు ఉట్టంకించిన ఆంగ్ల గ్రంథాల ఆధారంగా వారిని తెలుగువాడైన తొలి భాషాశాస్త్రవేత్తగా చెప్పవచ్చు.

**ఉపయుక్త గ్రంథ సూచి:**

1. జానకి, వి. మార్చి 1991, *గిడుగు రామమూర్తి విమర్శనాత్మక పరిశీలన.* వరంగల్లు రచయిత్రి.
2. ముద్దు నరసింహనాయని, స్వామినేని, 1986. *హితసూచని.* రాజమహేంద్రి. ఆంధ్రకేసరి యువజన సమితి. (మొదటి ముద్రణ 1862).
3. రాధాకృష్ణ, బూదరాజు, అనువాదకుడు. 1991. *నేటి తెలుగు; నివేదిక.* హైదరాబాదు; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ (ఆంగ్ల మూలం. Memorandum on Modern Telugu by Gidugu Ramamurthi. 1913).
4. రామమూర్తి, గిడుగు. పీఠిక, టేకుమళ్ళ కామేశ్వరరావు, 1938. వాడుకభాష; రచనకి కొన్ని నియమాలు. గుంటూరు: నవ్య సాహిత్య పరిషత్తు.
5. రామమూర్తి, గిడుగు. 1958 రెండవ ముద్రణ. *వ్యాసావళి,* విజయవాడ, విశాలాంధ్ర ప్రచురణాలయం. (మొదటి ముద్రణ 1933)
6. రామమూర్తి, గిడుగు. 1969, మూడవ ముద్రణ. *బాలకవి శరణ్యము,* విజయవాడ; విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్ (మొదటి ముద్రణ 1933)
7. రామమూర్తి, గిడుగు. 1976, మూడవ ముద్రణ. *ఆంధ్ర పండిత భిషక్కుల భాషా భేషజం.* విజయవాడ; విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్ (మొదటి ముద్రణ 1933)
8. రామారావు, చేకూరి, పి.సి. నరసింహారెడ్డి. 1972. "భాషాకృషి" మహతి. సంపా. జి.వి. సుబ్రహ్మణ్యం, సికిందరాబాదు: యువభారతి, పుటలు 33–48.
9. సత్యనారాయణ, ఎస్వీ, జూలై–సెప్టెంబర్ 2008. "తొలి తెలుగు భాషాశాస్త్ర వేత్త గిడుగు రామమూర్తి". వాఙ్మయి. సంపా. వై. సుధాకర్, హైదరాబాదు; పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. పుటలు 11–14.
10. Sheshagiri Rao, B. 1986. "Our Master and the Modern Telugu Movement" మరోసారి గిడుగు రామమూర్తి. సంపా. చేకూరి రామారావు. హైదరాబాదు; . 223–234. (This essay is first published in A Miscellany of Papers: Presented in honour of G.V. Ramamurthi. 1933. pp. 1–11
11. Starosta, Stanely. డిసెంబర్ 1986. "Ramamurthi: A Munda Linguist's Appreciation".
12. మరోసారి గిడుగు రామమూర్తి. సంపా. చేకూరి రామారావు. హైదరాబాదు, హైదరాబాదు: బుక్ ట్రస్ట్. పుటలు 211 – 217.
13 దాశరథుల నర్సయ్య –గిడుగు రామమూర్తి జీవితము, రచనలు

డాక్టర్ బాణాల భుజంగరెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
తెలుగుశాఖ ,
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
హైదరాబాద్ - 500046
సెల్: 72178 72141



మార్కెట్

## అందరికీ బీమా సాధ్యమే

దేశంలోని ప్రజలందరికీ బీమా రక్షణ కల్పించాలనే లక్ష్య సాధనకు చేరువ అయ్యే అవకాశం బీమా చట్టాల సవరణతో లభిస్తుందని కేర్ ఎడ్జ్ రేటింగ్స్ తాజాగా విశ్లేషించింది. 2047 నాటికి ప్రజలందరికీ తప్పనిసరిగా బీమా కవరేజీ ఉండాలని కేంద్రం లక్ష్యం పెట్టుకున్న విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే సబ్‌కా బీమా, సబ్కీ రక్షా పేరుతో బీమా చట్టాల (సవరణ) బిల్లు–2025ని ఈ నెల 17న రాజ్యసభ ఆమోదించింది. బీమా సంస్థలు, రీ–ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇంటర్మీడియేట్స్‌కు సంబంధించిన నియమ నిబంధనలు, వృద్ధి అవకాశాలు, బీమా వినియోగదార్ల సంరక్షణకు సంబంధించిన పలు అంశాలు ఇందులో ఉన్నాయి. 100% ఎఫ్‌డీఐకి అవకాశం.... ఈ సవరణ బిల్లుతో బీమా చట్టం–1938, ఎల్ఐసీ చట్టం–1956, ఐఆర్‌డీఏఐ చట్టం– 1999లో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా బీమా సంస్థల్లో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్‌డీఐ)కి అవకాశం కలుగుతోంది. ప్రస్తుతం ఈ పరిమితి 74% వరకూ ఉంది. ఇకపై విదేశీ సంస్థలు భారతీయ భాగస్వామి లేకుండానే 100% పెట్టుబడితో బీమా వ్యాపారంలోకి అడుగుపెట్టవచ్చు. ప్రస్తుత చట్ట సవరణ వల్ల విదేశీ రీ–ఇన్సూరెన్స్ సంస్థలకు నికర సొంత నిధుల (నెట్ ఓన్డ్ ఫండ్స్) అవసరాలు తగ్గుతాయి. బీమా సంస్థలు, ఇంటర్మీడియేట్ సంస్థలపై ఐఆర్‌డీఏఐకు ఇంకా అధిక నియంత్రణ అధికారాలూ లభిస్తాయి. ముఖ్యంగా బీమా ఏజెంట్లకు ఇచ్చే కమీషన్లను నియంత్రించే అవకాశం కలుగుతుంది. 'పాలసీ హోల్డర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్' ఏర్పాటు చేయటానికీ మార్గం సుగమం అయ్యింది. ఇకపై డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) యాక్ట్–2023 నిబంధనల ప్రకారమే సమాచారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని బీమా సంస్కరణలకు ప్రస్తుత చట్ట సవరణలో చోటు దక్కలేదు. కాంపోజిట్ లైసెన్స్ జారీ, కొత్త బీమా సంస్థలకు మూలధన నిబంధనల సడలింపు, క్యాప్టివ్ ఇన్సూరర్స్, ఓపెన్ ఏజెంట్ విధానం... తదితర అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు.

పరిశ్రమకు మేలు.... 100% ఎఫ్‌డీఐకి అనుమతి ఇవ్వటం వల్ల బీమా సంస్థలకు మూలధన నిధుల లభ్యత పెరుగుతుందని, తత్ఫలితంగా బీమా పాలసీలకు ప్రజలు మరింత దగ్గర అయ్యే అవకాశం ఉంటుందని కేర్ ఎడ్జ్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్ పేర్కొన్నారు. అంతేగాక బీమా కంపెనీలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని తెలిపారు. మొత్తం మీద ఈ సంస్కరణలతో బీమా సదుపాయం విస్తరించటంతో పాటు బీమా పరిశ్రమ స్థిరమైన వృద్ధి బాట పట్టే అవకాశం ఉంటుందని వివరించారు. ఐఆర్‌డీఏఐకి అదనపు అధికారాలు ఇవ్వటం వల్ల పరిశ్రమకు మేలు జరుగుతుందని విశ్లేషించారు.

## అందరికీ బీమా సాధ్యమే

దేశంలోని ప్రజలందరికీ బీమా రక్షణ కల్పించాలనే లక్ష్య సాధనకు చేరువ అయ్యే అవకాశం బీమా చట్టాల సవరణతో లభిస్తుందని కేర్ ఎడ్జ్ రేటింగ్స్ తాజాగా విశ్లేషించింది. 2047 నాటికి ప్రజలందరికీ తప్పనిసరిగా బీమా కవరేజీ ఉండాలని కేంద్రం లక్ష్యం పెట్టుకున్న విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే సబ్‌కా బీమా, సబ్కీ రక్షా పేరుతో బీమా చట్టాల (సవరణ) బిల్లు–2025ని ఈ నెల 17న రాజ్యసభ ఆమోదించింది. బీమా సంస్థలు, రీ–ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇంటర్మీడియేట్స్‌కు సంబంధించిన నియమ నిబంధనలు, వృద్ధి అవకాశాలు, బీమా వినియోగదార్ల సంరక్షణకు సంబంధించిన పలు అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ సవరణ బిల్లుతో బీమా చట్టం–1938, ఎల్ఐసీ చట్టం–1956, ఐఆర్‌డీఏఐ చట్టం– 1999లో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా బీమా సంస్థల్లో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్‌డీఐ)కి అవకాశం కలుగుతోంది. ప్రస్తుతం ఈ పరిమితి 74% వరకూ ఉంది. ఇకపై విదేశీ



సంస్థలు భారతీయ భాగస్వామి లేకుండానే 100% పెట్టుబడితో బీమా వ్యాపారంలోకి అడుగుపెట్టవచ్చు. ప్రస్తుత చట్ట సవరణ వల్ల విదేశీ రీ–ఇన్సూరెన్స్ సంస్థలకు నికర సొంత నిధుల (నెట్ ఓన్డ్ ఫండ్స్) అవసరాలు తగ్గుతాయి. బీమా సంస్థలు, ఇంటర్మీడియేట్ సంస్థలపై ఐఆర్‌డీఏఐకు ఇంకా అధిక నియంత్రణ అధికారాలూ లభిస్తాయి. ముఖ్యంగా బీమా ఏజెంట్లకు ఇచ్చే కమీషన్లను నియంత్రించే అవకాశం కలుగుతుంది. 'పాలసీ హోల్డర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్' ఏర్పాటు చేయటానికీ మార్గం సుగమం అయ్యింది. ఇకపై డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) యాక్ట్– 2023 నిబంధనల ప్రకారమే సమాచారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని బీమా సంస్కరణలకు ప్రస్తుత చట్ట సవరణలో చోటు దక్కలేదు. కాంపోజిట్ లైసెన్స్ జారీ, కొత్త బీమా సంస్థలకు మూలధన నిబంధనల సడలింపు, క్యాప్టివ్ ఇన్సూరర్స్, ఓపెన్ ఏజెంట్ విధానం... తదితర అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. 100% ఎఫ్‌డీఐకి అనుమతి ఇవ్వటం వల్ల బీమా సంస్థలకు మూలధన నిధుల లభ్యత పెరుగుతుందని, తత్ఫలితంగా బీమా పాలసీలకు ప్రజలు మరింత దగ్గర అయ్యే అవకాశం ఉంటుందని కేర్ ఎడ్జ్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్ పేర్కొన్నారు. అంతేగాక బీమా కంపెనీలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని తెలిపారు. మొత్తం మీద ఈ సంస్కరణలతో బీమా సదుపాయం విస్తరించటంతో పాటు బీమా పరిశ్రమ స్థిరమైన వృద్ధి బాట పట్టే అవకాశం ఉంటుందని వివరించారు. ఐఆర్‌డీఏఐకి అదనపు అధికారాలు ఇవ్వటం వల్ల పరిశ్రమకు మేలు జరుగుతుందని విశ్లేషించారు.

## ఎలాన్ మస్క్‌కు భారీ ఊరట



టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు న్యాయస్థానంలో భారీ విజయం లభించింది. 2018లో టెస్లా ఆయనకు ప్రకటించిన 55 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ విషయంలో డెలావేర్ సుప్రీంకోర్టు నుంచి మస్క్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. టెస్లాను వృద్ధి పథంలో నడిపించినందుకు గాను ప్రోత్సాహకం కింద ఈ ప్యాకేజీని ఆ సమయంలో కంపెనీ ఇవ్వాలనుకుంది. అయితే మస్క్‌కు ఇంత భారీ మొత్తంలో వేతన చెల్లింపుపై అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ కంపెనీకి చెందిన ఒక వాటాదారు కోర్టును ఆశ్రయించారు. మస్క్‌కు అనుకూలంగా ఉన్న బోర్డే ఈ వేతన ప్యాకేజీని రూపొందించిందని, అనుమతుల ప్రక్రియలో నిబంధనలనూ పాటించలేదని పేర్కొంటూ ఆ వేతన ప్యాకేజీని రద్దు చేస్తూ 2024లో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే కింది కోర్టు ఇచ్చిన ఈ ఆదేశాల్లో పలు రకాల లోపాలు ఉన్నాయని చెబుతూ 2018 నాటి వేతన ప్యాకేజీ పునరుద్ధరించాలని తాజాగా డెలావేర్ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

## 2033 నాటికి 2 లక్షల ఉద్యోగాలు



'దేశీయంగా ఏరోస్పేస్, డ్రోన్, అంతరిక్ష సాంకేతిక రంగాలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ రంగం పరిశోధనల స్థాయి నుంచి పూర్తి స్థాయి వాణిజ్య పరిశ్రమగా రూపాంతరం చెందనుంది. ఇందులో హైదరాబాద్ కీలక పాత్ర పోషించనుంది. 2033 నాటికి ఈ రంగాల్లో దాదాపు 2 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు రానున్నాయి' అని అడెక్కో నివేదిక వెల్లడించింది. ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు, ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతో ఈ పరిశ్రమ అయిదు రెట్ల వరకూ విస్తరించి, దాదాపు రూ.3.98 లక్షల కోట్ల మార్కెట్‌గా అవతరించనుందని అంచనా వేసింది. అంతరిక్ష రంగం ఉద్యోగాల సృష్టిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, పుణెలు కీలకంగా మారనున్నాయి. ఇంజినీరింగ్, రీసెర్చ్, డేటా సైన్స్ విభాగాల్లో నిపుణులకు ఇక్కడ గిరాకీ పెరగనుందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఏవియానిక్స్, క్రయోజెనిక్స్, రిమోట్ సెన్సింగ్, స్పేస్ హాబిటాట్ ఇంజినీరింగ్ వంటి అత్యున్నత సాంకేతిక నైపుణ్యం ఉన్న వారికి ఇతర టెక్ రంగాలతో పోలిస్తే 20 నుంచి 30 శాతం అధిక వేతనాలు లభించే అవకాశం ఉందని అడెక్కో ఇండియా డైరెక్టర్ దీపేశ్ గుప్తా తెలిపారు. సుమారు 100కు పైగా సంస్థల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం.. ఇంజినీరింగ్ పోస్టులే కాకుండా, స్పేస్ పాలసీ విశ్లేషకులు, రోబోటిక్స్ ఇంజినీర్లు, ఏవియానిక్స్ స్పెషలిస్టులు, గైడెన్స్–నావిగేషన్ అండ్ కంట్రోల్ (జీఎన్‌సీ) నిపుణులకు గిరాకీ పెరగనుందని తెలిపింది. 'ఇండియన్ స్పేస్ పాలసీ–2023'లో భాగంగా ఇన్–స్పేస్ వెంచర్ క్యాపిటల్ ఫండ్‌కు రూ.1,000 కోట్లకు పైగా నిధులు కేటాయించడం ఈ రంగంలో ఆవిష్కరణలకు ఊతం ఇస్తున్నాయి. ఇప్పటికే దేశంలో 250కి పైగా అంతరిక్ష అంకురాలు తమ సత్తా చాటుతున్నాయి. మరోవైపు వైజ్ ఫెలోషిప్, విజ్ఞాన్ జ్యోతి, ఇస్రోకు చెందిన యువికా వంటి పథకాల ద్వారా మహిళలు, యువతను ఈ రంగం వైపు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా కేవలం 2 శాతమే. గగన్‌యాన్ మిషన్, భారత సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో 2033 నాటికి ఈ వాటాను 7–8 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. ఇందులో 11 బిలియన్ డాలర్ల మేరకు ఎగుమతులూ ఉండాలని భావిస్తోందని నివేదిక తెలిపింది.

# ఘనంగా టివిఆర్ అధినేత కోటిరెడ్డి జన్మదిన సంబరాలు

## టివిఆర్ విద్యాసంస్థల అధ్యాపక బృందం సిబ్బంది మధ్య కేక్ కట్ చేసిన కోటిరెడ్డి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించ బడుతున్న టివిఆర్ విద్యాసంస్థల ఫౌండర్, చైర్మన్, టి కోటిరెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు టి విఆర్ విద్యా సంస్థల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆదివారం సుభాష్‌నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హైస్కూల్లో కోటిరెడ్డి 69వ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా, బిపి ఎస్ ఒలంపియాడ్ చింతల్, బిపిఎస్ ప్లే స్కూల్ సూరారం, బిపిఎస్ స్కూల్ ఆర్ ఆర్ నగర్, టి విఆర్ గీతాంజలి,టి విఆర్ హైస్కూల్ చింతల్, సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ ఎస్సార్ నాయక్ నగర్, టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీలో కేక్ కట్ చేసి కోటిరెడ్డిని ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మానవతా "విలువలకు నిలువెత్తు నిదర్శనం""క్రమశిక్షణకి మారుపేరుగా కోటిరెడ్డి సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు.

60 మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభించి నేడు 7 విద్యాసంస్థలు వేల మంది విద్యార్థులు వందల మందికి ఉద్యోగ ఉపాధి కల్పించి కల్పతరువులా నిలిచిన ఆచార్యులు కోటి రెడ్డి అని అధ్యాపక బృందం కొనియాడారు. కుటుంబ బాధ్యతలను అరుణకుమారి సహచర్యంతో విద్యాసంస్థల నిర్వహణ బాధ్యతలను సమపాలుగా నిర్వర్తిస్తూ ధర్మాన్ని నీవు రక్షించు, ఆ ధర్మం నిన్ను కాపాడుతుంది అన్న సూక్తిని నిజం చేసి గెలిచి నిలిచిన ఆదర్శమూర్తి, నిత్య విద్యార్థి, ఆచార్యులు కోటి రెడ్డి కి అత్యంత సాన్నిహిత్యం కలిగిన" ఐఐటి చుక్కా రామయ్య భావాలను అనుసరిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా విదేశాలలో విద్యా వ్యవస్థలను చుట్టుముట్టి సింగపూర్ దేశంలో "కీర్తిరత్న" అవార్డు పొందినారని అభినందించారు. ఇలాంటి గొప్ప ఆదర్శమూర్తి మార్గాన్ని అనుసరిస్తూ ఉపాధ్యాయులుగా పనిచేయడం మా అదృష్టం అని ఉపాధ్యాయ బృందం తమ మనోభావాన్ని వ్యక్తం చేశారు. టివిఆర్ విద్యాసంస్థల అధినేత టి. కోటిరెడ్డి నిండు నూరేళ్ళు సంపూర? ఆరోగ్యంతో, కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తూ ఆనందమయ జీవితాన్ని గడపాలని మరిన్ని విద్యాసంస్థలు నెలకొల్పి కొన్ని వందల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా టివిఆర్ విద్యాసంస్థల అధ్యాపక బృందం, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

**పేదల ఉపాధిని**
**దెబ్బ కొట్టేందుకు పేరు మార్పు**
**కాంగ్రెస్ హయాంలో జాతీయ ఉపాధి హామీతో కూలీలకు భరోసా**
**అజీజ్ నగర్ నిరసనలో లక్ష్మారెడ్డి కిచ్చెన్న**



**మహేశ్వరం, డిసెంబర్ 21 (నినాదం):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరును మార్చుతూ... కేంద్ర సర్కార్ తీసుకున్న నిర?యంపై తెలంగాణ కాంగ్రెస్ కన్నెర్ర చేసింది. ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపాలిటీ అజీజ్ నగర్ లో మహాత్మాగాంధీ విగ్రహం ముందు టిపిసిసి ఆందోళన చేపట్టింది. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సహా రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య ఉద్యమం నాటి నుంచి నేటి వరకు భారతీయుల గుండెల్లో జాతిపిత పేరు చిరస్మరణీయమని చెప్పారు. ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ.. గాంధీజీ పేరును చరిత్ర పుటల్లో కలిపే కుట్రలు చేస్తున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు. గాంధీజీ పేరు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం అంతర్జాతీయ స్థాయిలో బాపూజీని అవమాన పర్చటమేనని కిచ్చెన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# 100 పిట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌కు వినతి




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 (నినాదం)**: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ వారు కెపిహెచ్బి నుండి గాజుల రామారం వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, శ్రీ వేణి ఎంక్లేవ్ నుండి మెట్కున్ గూడా మీదుగా సూరారం వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు మంజూరు చేయించాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ రెండు రోడ్లలో ప్రతి రోజు వేలాదిమంది సుమారు 20 డివిజన్ల ప్రజలు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారని, ఈ రోడ్లు ఇరుకుగా ఉండటం వల్ల నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతుందని ఈ రోడ్లను విస్తరణ చేయాలని కాలనీవాసులు శ్రీశైలం గౌడ్ ను వినతి పత్రంలో స్థానికులు కోరారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ సమస్యను ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే రోడ్ల విస్తరణ పనులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని కాలనీ వాసులకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడీ ఎలిగెన్స్, సుప్రియ ప్రైడ్, మోడీ స్ప్లెండర్, కోలన్ ఎస్టేట్స్, దేవ భూమి నగర్, మోక్షిత్ వన్, టూ కాలనీ,సంస్కృతి ఎంక్లేవ్, శ్రీ వేణి ఎంక్లేవ్, మెట్కున్గూడ, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్య రహిత ఆదర్శ నియోజకవర్గం తీర్చిదిద్దడమే లక్ష్యం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, డిసెంబర్ 21 (నినాదం):** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ప్రతి కాలనీలలోని ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మల్కాజ్గిరి నియోజకవర్గం లోని వినాయక నగర్ డివిజన్లో ఆదివారం నాడుకలుషితం లేని శుభ్రమైన మంచినీరు ప్రజలకి అందించాలని, షేక్ ఫరీద్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముందుకు వచ్చి తన సొంత ఇంట్లో మినరల్ వాటర్ ప్లాంట్ స్థాపించి స్థానిక శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీద గా వినాయక నగర్ బస్తీ వాసులకి ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. ప్రతిరోజు ఈ యొక్క ఉచిత మినరల్ వాటర్ బస్తీ వాసులు ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ యొక కార్యక్రమానికి మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బద్దం పరశురాం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ? గుప్తా సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాయకురాళ్ళు , అన్ని పార్టీల నాయకులు మరియు బస్తీ వాసులు పాల్గోవడం జరిగింది. ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టినందుకు. వినాయక్ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు



**మహేశ్వరం, డిసెంబర్ 21 (నినాదం):** బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అండే కార్ రాంచందర్ జీని కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన. మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ ఈరోజు కడ్తాల్ మండలంలోని రావిచెడ్ గ్రామ బిజెపి మాజీ అధ్యక్షుడు అండే కార్ రామచందర్ జి బిజెపి నుండి బిఆర్ఎస్‌లో చేరారు. రావిచెడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ సమక్షంలో చేరారు. దశరథ్ నాయక్ మాట్లాడుతూ రాబోవు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు వచ్చే సార్వత్రికఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు సేవ్యానాయక్ ప్రియా రమేష్ శీను నాయక్ మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీఎంపీటీసీ యాదయ్య నాయకులు నాయకులు బాలకృష్ణ లింగం పవన్ కృష?య్య కుమార్ లక్ష్మణ్ చందర్ ప్రేమ్ బాబా కిషన్ సక్రు రాజు శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 21 ( నినాదం ) :** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్‌స్టార్ డయాగ్నస్టిక్స్ %డ% హార్ట్ క్లినిక్స్ ఉచిత ఆరోగ్య శిబిరంను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంపు లు మరెన్నో ఏర్పాటు చేయాలని సూచించారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మురలి పంతులు, యాకయ్య, అతిథి రాజు రాజేందర్ చారి, జ్ఞానేశ్వర్ నిర్వాహకులు కరుణాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అమ్మానాన్న ఫౌండేషన్ చేయూత



**కొడంగల్, డిసెంబర్,21(నినాదం):** తల్లి తండ్రులను కోల్పోయిన అభాగ్యులకు అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో తనవంతు చేయూతనిచ్చి ఆసరాగా నిలిచారు. కొడంగల్ మండలంలోని అంగడి రాయిచూర్‌కి చెందిన ఒకుటుంబానికి చెందిన పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబసభ్యులకు, విషయం తెలుసుకున్న అమ్మానాన్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ తన బృందంతో కలిసి వెళ్ళి, నిత్యావసర సరుకులు,కొంత నగదును ఆర్థిక సాయం గా అందించి అండగా నిలిచారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై
# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నిరసన



**వికారాబాద్, డిసెంబర్ 21(నినాదం):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఆదివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల కడుపు నింపాలని ఉపాధి కల్పించాలని వామపక్ష నాడు కాంగ్రెస్ ప్రభుత్వం నామకరణం చేసిన పేరును మార్చాలనుకోవడం దారుణ విధానం కాదన్నారు. స్వతంత్ర పోరాటం చేసిన మహాత్మ గాంధీ పేరునే మార్చాలనుకోవడం ప్రభుత్వం చిత శుద్ధి తెలిసిపోయిందని అన్నారు. పథకాలను కొనసాగిస్తూ లోపాలుంటే సరిచేసే సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పేరును మార్చాలని కోవడం మూర్ఖత్వమని ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్య అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి నిరసన వ్యక్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125-గాజులరామారం డివిజన్ గాజులరామారం గ్రామంలో సుమారు 47 లక్షల రూపాయలతో చేపట్టి పూర్తిచేసిన సీసీ రోడ్డును బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదు పాయాలు కల్పించి అభివృద్ధే ప్రభుత్వ ప్రాధా న్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా బస్తీలు కాలనీల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో గాజుల రామారం డివిజనను మరింత అభివృద్ధి పరుస్తా మన్నారు. అనంతరం స్థానికంగా వెలసిన శ్రీ నల్లపోచమ్మ, రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోపాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, బోయిని మహేష్,చెట్ల వెంకటేష్, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, రాములు గౌడ్, హమీద్, ప్రసాద్, జునైద్, శ్రవణ్, గౌస్, అఖిల్, విజయ్ కుమార్, కాలనీ వాసులు శ్రీశైలం, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, కిరణ్, జగన్, వెంకటస్వామి, రవి, కృష్ణ గిరి, జీతయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యం

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, డిసెంబర్ 21 (నినాదం):** అల్వాల్ డివిజన్ ను అన్ని విధాలుగా ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి చేయడమే ప్రధానలక్ష్యమని స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అల్వాల్ డివిజన్ లోని రామ్‌నగర్ కాలనీలో పాద యాత్ర నిర్వహించి కాలనీవాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌కు కాలనీవాసులు డ్రైనేజీ రోడ్డుపై పారుతున్న సమస్యను. కరెంట్ రోజు పోవడంపై కార్పొరేటర్‌కు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కాలనీవాసులతో కార్పొ రేటర్ తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌నాయకులు సాజిత్, జార్జ్, సన్నీ, పాల్గొన్నారు.

## సారంబండాతండా
# కాంగ్రెస్ విజయకేతనం

**మిగిలిన స్థానాల్లో గట్టిపోటీ ఇచ్చిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు**
**వరుస విజయాలతో కాంగ్రెస్ పై పెరిగిన మరింత బాధ్యత**




**మహేశ్వరం, డిసెంబర్ 21 (నినాదం):** జరిగిన 3వ విడత స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. సారం బండా తండా గ్రామపంచాయతీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామావత్ లక్ష్మి గోబ్రియా నాయక్, ఉపసర్పంచ్ రామావత్ చందు లాల్ నాయక్ లకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పలు గ్రామాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజారిటీతో ప్రజల మనసులను గెలుచుకున్నారు. అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం వరకు తనదైన శైలిలో రాజకీయ ముద్ర వేశారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణఅధికారంలో ఉండడం, ఆపై ప్రభుత్వం నుండి" అందించే సంక్షేమ పథకాలు ప్రజలకువివరించడంలో సఫలీకృ తుడు అయ్యాడు. మరో వైపు గట్టి పోటీ ఇచ్చిన కొన్ని స్థానాల్లో త్రుటిలో చేజార్చుకున్నాయి. ఇప్పుడు ఇచ్చిన తీర్పు ద్వారా కాంగ్రెస్ పై మరింత పెరిగింది. రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని పదేళ్ల తర్వాత రెండేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు పరుస్తున్న, అమలు చేయబోయే పథకాలను తెలియజేస్తూ ప్రజలకు గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యే వంశీకృష్ణ సారధ్యంలో పరిష్కారం అవుతాయని బలంగా విశ్వసించారు. ఈ విజయాలతో రెట్టింపు ఉస్తాహంతో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అచ్చంపేట్ నియోజవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం' ఎగరవేయడం పక్కా అని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామావత్ సాయికుమార్, రూప్ సింగ్, మాజీ ఎంపిటిసి జడ్పిటిసి గుండె వెంకటేష్ గౌడ్, బలరాం గౌడ్, ఇస్లావత్ శ్రీను, దీప్లా నాయక్, నాను లాల్ నాయక్, దస్రు నాయక్, రమేష్ నాయక్, తావుర్య నాయక్ అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరెగూడెం సర్పంచ్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి



**పాలేరు,డిసెంబర్ 21(నినాదం):** నేలకొండపల్లి మండలంలోని ఆరెగూడెంగ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డే విశాలను కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ సన్మానించారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డె విశాల ఆధ్వ ర్యంలో ఆదివారం ఏపీలోని మంగళగిరిలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్ ను,తన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిన శేషగిరి, వార్డు సభ్యులు చారీ.వడ్డె విజయ్, నవీన్, వినయ్, కోలేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ జనరల్ బాడీ సమావేశం



**అల్వాల్, డిసెంబర్ 21 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ జనరల్ బాడీ సమావేశంకాలనీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీవాసులు హాజరై గత రెండు సంవత్సరముల నుండి కాలనీ నిర్వహించుకునిన కాలనీ అభివృద్ధి పనులు సమస్యలను చర్చించుకున్నారు. కాలనీలో బాక్స్ డ్రైన్ డ్రైనేజీ లైన్లను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంజూరీ చేయించుకొని పూర్తి చేసుకున్నందుకు హనుమంతరావుకుకమిటీ సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్లో ఉన్న సిసి రోడ్డును పూర్తి గావించుకోవాలని , కాలనీ ముందు ఆర్చ్‌ను నిర్మించుకోవాలని సమావేశంలో తీర్మానించారు. కాలనీలోని సమస్యలను కష్టంలోనూ సుఖంలోనూఒక కుటుంబ సభ్యులుగా ఒకరికొకరు సహకరించుకొని తీర్మానించారు.రాబోయే రెండు సంవత్సరములకు గాను నూతన కమిటీని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు .అధ్యక్షులుగా బి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, సాయిరాం గౌడ్, జనరల్ సెక్రెటరీగా శ్రీకాంత్ రావు, జాయింట్ సెక్రటరీలుగా రవిశంకర్,రవి,క్యాషరుగా కె.నారాయణ ,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా గోపాలకృష్ణ, శ్రీశైలం యాదవ్, భాస్కరరావు, ధన్ రామ్, శివ ప్రసాద్, నూతన్ప్రసాద్,ఆదినారాయణ, సలహాదారులుగా భాస్కర్ గౌడ్, అనంతశర్మ, తాటికొండ రాజు, అనిల్ కుమార్, ఎన్నుకున్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**అల్వాల్, డిసెంబర్ 21 (నినాదం)** మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోనిఈస్ట్ ఆనం ద్బాగ్ డివిజన్ పరిధిలోని వసంత్ విహార్ కాలనీలో బిఆర్ఎస్ నాయకులు ఏకే మురుగేష్, శ్రీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన యువతీయువకులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ,పార్టీలో చేరిన యువతకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ, యువతే సమాజ మార్పుకు మూలాధారమని, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావంతో యువత పార్టీ వైపు ఆకర్షితులవు తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు,అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు హిమబిందు, నరేష్, ప్రణవ్, వినీత్, శ్రీకాంత్ కార్తీక్, కృష్ణ, సంతోష్, బాలమణి, సంతోష ముంతాజ్,ఈ కార్యక్రమంలో బద్దం పరుశురాం రెడ్డి ఏకే మురుగేష్,కృష్ణ సంజీవరావు, వంశీ, ఇబ్రహీం,స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ..
# పిఎస్‌లో ఫిర్యాదు చేసిన భార్య



**జవహర్ నగర్, డిసెంబర్ 21 (నినాదం):** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పరిధి, లోని బాలాజీ నగర్ వెంకటేశ్వర కాలనీలో కే. సంజయ్ కుమార్, విజయలక్ష్మి దంపతులు నివాసంటున్నారు. వీరికి అభినవ్ కుమార్ అనే ఏడు సంవత్సరాల కుమారుడు కూడా ఉన్నారు. సంజయ్ కుమార్(40)జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వాడైనప్పటికీ హైదరాబాదులోనే పెరిగాడు.సంజయ్‌టెంట్‌హౌస్‌లో పని చేసి ప్రస్తుతం పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈనెల17న సాయంత్రం ఇంటి అద్దె విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరగగా ఈనెల 18న ఉదయం పాలు తేవడానికి అని వెళుతున్నానని చెప్పి తన ఫోనను ఇంట్లోనే వదిలి వెళ్లి మరల తిరిగి రాలేదు. గతంలో సంజయ్ ఇలాగే వెళ్లి రెండు మూడు రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడని భార్య తెలిపింది. ఈసారి కూడా అలాగే వస్తాడని భార్యభావించింది. ఈనెల 21న ఉదయం పదిన్నర గంటలకు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ రావడంతో పోలీస్ స్టేషన్కు వెళ్లగా బాలాజీనగర్ పరిధిలోని వికలాంగుల కాలనీలో తన భర్త చెట్టుకు ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్న ఫోటోలు చూపించగా అతను తన భర్తయే అని నిర్ధారించింది. ఈమేరకు సంజయ్ ఆర్థికఇబ్బందులు లేదా మానసిక ఒత్తిడి కారణంగాఆత్మహత్యచేసుకుని ఉండవచ్చునని ఫిర్యాదులో పేర్కొంది. కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# దోమల బెద నుండి కాపాడండి : బిఆర్ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్ డిసెంబర్ 21 (నినాదం):** మణికొండ సర్కిల్ పరిధిలో బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల అధ్యక్షతన దోమల బెదదపై నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. సీతారాం దూళిపాళ్ల మాట్లాడుతూ నిక్కాంపూర్, అలకాపూర్ టౌన్ షిప్ చుట్టుప్రక్కల నివసించే స్థానిక ప్రజలు దోమల బెడదపై గడచిన కొన్ని సంవత్సరములుగా పలుమార్లు మునిసిపల్ అధికారులకు, అప్పటి ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న నాథుడే లేడన్నారు . చెవిటోడి ముందు శంఖం ఊదిన చందంగా వ్యవహరించారన్నారు. సంబంధిత అధికారులు నాయకులు ఉలుకక పలుకు లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండిపోయారన్నారు. ఇప్పటికే మున్సిపల్ శాఖ పని తీరుపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్త పరిస్తున్నారని కావున ఏ రకమైన అధికారిక హెూదా లేని మాజీ ప్రజా ప్రతినిధులకు కొమ్ము కాయకుండా, వారి అడుగులకు మడుగులు ఒత్తకుండా ప్రభుత్వ అధికారులు సెక్యూరిటీ ఆఫీసర్ల మాదిరి ప్రవర్తించకుండా ప్రజా అవసరాలను గుర్తించి అధికారులు కళ్ళు తెరిస్తే మంచిదనీ హితవు పలుకుతూ లేనియెడల పరిస్థితి బెడిసికొట్టి, స్థానిక ప్రజలు మూకుమ్మడిగా మణికొండ మున్సిపల్ సర్కిల్ కార్యాలయమును ముట్టడించక ముందే జాగ్రత్త పడాలని అధికారులను హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కొ కుంభ గళ్ళ ధనరాజ్, గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి ,అందె లక్ష్మణరావు ,ఏర్వ శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్ ,బొడ్డు శ్రీధర్ ,మొహమ్మద్ ఆరిఫ్ ,భానుచందర్, మల్యాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కృష్ణమూర్తి సేవలు.. ఆశయాలు వెలకట్టలేనివి

## గిరి ప్రసాద్‌నగర్‌లో కృష్ణ మూర్తి ప్రధమ వర్ధంతి
## సిపిఐ మేడ్చల్ ఇన్చార్జి తోటపల్లి శంకర్



**జవహర్ నగర్, డిసెంబర్ 21 (నినాదం):** కామ్రేడ్ రొయ్యల కృష్ణమూర్తి సేవలు ఆశయాలు వెల కట్ట లేనివని ఆయన అడుగుజాడల్లో యువత పయనించాలని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ అన్నారు. కామ్రేడ్ రొయ్యల కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా జిహెచ్ఎంసి జవహర్‌నగర్‌లోని గిరిప్రసాద్ నగర్‌లో కామ్రేడ్ రొయ్యల కృష్ణ మూర్తి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ మేడ్చల్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ హాజరై కృష్ణ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ రొయ్యల కృష్ణమూర్తి యువజన సంఘం నుండి అంచ లంచలుగా ఎదిగి సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులుగాను ఎదిగారని వీరు నిరంతరం పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రజా సమస్యల మీద పోరాటాలు సాగించారని మల్కాజిగిరి ప్రాంతం లోని వినాయక్ నగర్, జవహర్ నగర్ లోని గిరి ప్రసాద్ నగర్, సిపిఐ కాలనీ, కీసర, మేడిపల్లిలలో భూ పోరాటాలలో చురుకైన పాత్ర పోషించారని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో అగ్రగామిగా నిలిచారన్నారు. కామ్రేడ్ రొయ్యల కృష్ణమూర్తి సేవలు అజరామరణం అన్నారు. కామ్రేడ్ కృష్ణమూర్తి పేద ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఆయన తుదిశ్వాస విడిచే వరకు పార్టీ ప్రజా సంఘాల పట్ల ఎనలేని సేవలతో ప్రజాభిమానాన్ని చూరగొన్నాడన్నారు. ఆయన ఆశయాల కోసం కృషి చేస్తూ జవహర్ నగర్ ప్రజలు ఆయన అడుగుజాడల్లో నిలవాల న్నారు. కార్యక్రమంలో కాప్రా మండల సిపిఐ కార్య దర్శి దర్శనం యాదగిరి, మాజీ వార్డ్ మెంబర్ రొయ్యల గిరిజా కృష్ణ మూర్తి, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి శ్యామలాలత, స్వరూప నాయక్, మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు మోతె రాజేశ్వరి, గిరిప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి కొండా సత్యం సాగర్, సహాయ కార్యదర్శి సురేష్, కురుమయ్య, రవీంద్ర చారి, కవిత, వెంకటయ్య, శ్రీను, వెంకటేష్, సురేష్, లింగోజి, ఫాతిమా, కవిత, శ్రీదేవి, రుక్కునయ్య పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రావులకార్ (ఆర్కే) వెంకటేష్

### ఉపాధ్యాయ సమస్యలపై పోరాడతాం : వెంకటేష్



**జమ్మికుంట, డిసెంబర్ 21 (నినాదం) :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రావులకార్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెంకటేష్ స్వగ్రామం హుజురాబాద్. అయన గత 25 ఏళ్లుగా ఉపాధ్యాయ సంఘం నేతగా ఉన్నారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జగన్నాథపూర్ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ గా పనిచేస్తున్నారు. పి ఆర్ టీ యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హనుమకొండ గోపాల్పూర్ లోని వెలాసిటీ జూనియర్ కళాశాల (ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆర్కే వెంకటేష్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి యూనియన్ మాజీ అధ్యక్షులు మన్నే చంద్రయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్త కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మహమ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శిగా పులి దేవేందర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా (ఆర్కే) రావులకార్ వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ సందరరేగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు పిన్రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు శేఖర్ రెడ్డి కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు క ృషి చేయాలని కోరారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించి సిపిఎస్ రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఏ లతో పాటు పి ఆర్ సి అమలు చేయాలని, కామన్ సర్వీసు రూల్స్ అమలుకు క ృషి చేయాలని, ప్రమోషన్ల కోసం క ృషి చేయాలని కోరారు. యూనియన్ పటిష్టతకు నడుం బిగించి నిరంతరం న్యాయపరమైన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ.. తమపై బాధ్యత పెరిగిందని, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడతామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు మన్నే చంద్రయ్యతో పాటు ఆయా జిల్లాల యూనియన్ నేతలు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను కొత్త కార్యవర్గాన్ని పలువురు సంఘం నేతలు అభినందించి ఘనంగా సన్మానించారు.

## వాహనాల వేలం

**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 21( నినాదం):**
జగిత్యాల ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంట్ ఆదేశాల మేరకు ధర్మపురి ఎక్సైజ్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు తేదీ 23.12.2025 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ధర్మపురి ఎక్సైజ్ ఎస్సై ఎం.ఏ.జమీల్ తెలిపారు. వేలం పాట లో పాల్గొనాలనుకునేవారు 50% రుసుము చెల్లించి పాల్గొనవచ్చని మిగతా వివరాల కొరకు ప్రొఫెషన్ ఎక్సైజ్ స్టేషన్ ధర్మపురి సంప్రదించాలని కోరారు.

# హత్య కేసు ఛేదించిన పోలీస్‌లు

### ఐదుగురు నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు రూరల్ ఏసిపి విజయ్‌కుమార్



**కరీంనగర్, డిసెంబర్ 21 (నినాదం):** రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామా నికి చెందిన గాదె అంజయ్య (36) అనుమా నాస్పద మ ృతి కేసును పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అం జ య్యను హత్య చేయించినట్లు విచారణలో తేలింది. ఈ దారుణానికి పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీపూర్ నివాసి గాదె లచ్చయ్య (63) తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలించాడు. దీనితో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి, భార్య పథకం వేశారు. నేరుగా చంపితే అనుమానం వస్తుం దని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించాడు. రవి తన బంధువైన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్‌లకు అంజయ్యను చంపేందుకు రూ. 3 లక్షల ఒప్పం దం కుదుర్చుకున్నాడు. అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్‌లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారు.

**పథకం ప్రకారం హత్య.**
ఈ నెల 02న మద్యం తాగుదామని అంజ య్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచారు. అక్కడ అతనికి అమితంగా మ ద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అం జయ్యను హతమార్చారు. నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేంవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మ ృతదేహాన్ని డి -8 కెనాల్‌లోకి తోసేశారు. ఈ నెల 5న కాలువలో శవం దొరకడంతో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మించేందుకు నిందితులు ప్రయత్నించారు. అయితే, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అను మానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడింది. నిందితులను అరెస్ట్ చెసి వారి వద్ద నుండి సెల్ ఫోన్, మోటార్ సైకిల్, 40వేలు రికవరీ చేయవలసి వుంది. అరెస్టయిన నిందితులు గాదె లచ్చయ్య మృతుడి తండ్రి, గాదె శిరీష వృతుడి భార్య, ఉప్పరపల్లి కోటేశ్వర్, మహమ్మద్ అబ్రార్, కొలిపాక రవి తదితరులను అరెస్ట్ చెసి రిమాండ్ కు పంపినారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధి కారులు అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## ఓర్వలేకే ఆరోపణలు : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దినేష్



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 21 (నినాదం):** ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివ ృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రవేశ పెట్టిన పథకాలు జనాదరణ పొందడం , ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఓర్వలేకే బారాస నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వాటిని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ధాన్యం సేకరణ విషయంలో బారాస నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ గురించి మాట్లాడిన విధానము ప్రజాస్వామికమన్నారు. రైతులకు అన్యాయం జరిగిందని తెలుసుకున్న మంత్రి వెంటనే జిల్లా అధికారులకు సమాచారం అందించి అదనపు కలెక్టర్ ద్వారా విచారణ జరిపించి సంబంధిత అధికారిని సస్పెండ్ చేయించారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు అండదండగా నిలిచి ఆనాటి ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కలిసి రైతులను మోసం చేసే విధానాన్ని లక్ష్మణ్ కుమార్ ఎండగట్టారన్నారు. తప్ప తాలూ పేరిట రైతులను మోసం చేసిన పార్టీ నాయకులు నేడు ప్రజాక్షేత్రంలో ప్రజలతో ఉన్న నాయకుడిపై అవాక్కులు చవాకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరమని మంత్రి ఎవరిని ప్రోత్సహించలేదని గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి అనుభవజ్ఞులైన నాయకులను తామే స్వయంగా ఆహ్వానించామని వేముల రాజు అన్నారు. బా రా స నాయకులు మాట్లాడిన విధానము చూస్తుంటే ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నట్లున్నదని, అధికారం కోల్పోయిన తర్వాత మాట్లాడే విధానము కూడా మారిందన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న మంత్రిని ఏక వచనంతో మాట్లాడం సరి కాదని ఇకపై అగౌరవంగా కించపరచినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. గత నెలలో జరిగిన విషయాన్ని దాదాపు నెల రోజుల తర్వాత తెరపైకి తీసుకుని రావడం వెనుక ఉన్న రాజకీయ కోణాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో బారాస పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. గతంలో కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్న సమయంలో ధాన్యం కొనుగోలు విషయంలో జరిగిన అవకతవకలు భరించలేక ఓ రైతు ధాన్యాన్ని క్యాంపు కార్యాలయం ముందు పారబోయడం నాయకులు మరిచిపోయినట్టు ఉన్నారన్నారు

### స్టేట్ లెవెల్‌కు ఎంపికైన ధర్మపురి ప్రభుత్వ పాఠశాల



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 20 ( నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో హరితహారం నిర్వహణపై గతంలో స్టేట్ లెవెల్ కమిటీలు అధ్యయనం చేశాయి. పలు పాఠశాలను సందర్శించి పాఠశాలల్లో అవలంబిస్తున్న వివిధ కార్యక్రమాలతో పాటు పరిశుభ్రత హరితహారం వంటి అంశాల్లో ఆయా పాఠశాలలకు గ్రేడులు ఇచ్చారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టేట్ లెవెల్ హరితహారం పోటీలో ఐదు నక్షత్రాల గుర్తింపుతో ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పెండ్యాల మహేందర్ తెలిపారు. ఇందుకు సహకరించిన డిఎఫ్ఓ రవిప్రసాద్ ధర్మపురి మున్సిపల్ సిబ్బందికి పాఠశాల పక్షాన విద్యా ర్థుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో హరితహా రం లో ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గుర్తింపు పొందడం పట్ల పూర్వ విద్యార్థుల తో పాటు అధ్యాపక బృందం పట్టణ పుర ప్రము ఖులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషిని ధర్మపురి మండల విద్యాశాఖాధికారి సీతా లక్ష్మి అభినందించారు.

### త్రిధా హెటల్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, డిసెంబర్ 21(నినాదం)
కలెక్టర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన త్రిధా హెటల్ ను ప్రారంభించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి కేంద్ర మంత్రి హెటల్ మొత్తం పర్శిలించి నిర్వకులను అభినందించారు. ఈ సందర్భంగా హెటల్ నిర్వాకులు రాచకొండ రాకేష్, గౌతమ్ మీడియతో మాట్లాడుతూ, నగరం లో అదునాతన హంగుల తో అభివ ృద్ధి చెందిన నగరాలకు డిటుగా మంచి సూట్ రూమ్స్, బంకెట్ హాల్స్, డైనింగ్ రూమ్స్, మంచి రుచికరమైన వంటకాలను అందించేందుకు నిస్నాతులైన షేఫ్ లను నియమించినట్లు తెలిపారు. నగరానికి వచ్చే వ్యాపారులకు, అందరికి అందుబాటులో వుండే ధరలు, అహలధాకరమైన వాతావరణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు అనూప్ కుమార్, కచ్చాకాయల రాజేంద్ర ప్రసాద్, హెటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 21 ( నినాదం):**
జగిత్యాల జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ జువ్వాడి శ్రీదేవి దంపతులు వారి కుటుంబసభ్యులు ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థాన సాంప్రదాయం ప్రకారం అర్చకులు సిబ్బంది పూర?కుంభ స్వాగతం పలికిన పిదప న్యాయమూర్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం చేయగా స్వామి శేష వస్త్ర ప్రసాదం చిత్రపటాన్ని సిబ్బంది అందజేశారు.

## రైస్ మిల్ కార్మికుల వేతనాలు,కూలీ రేట్లు పెంచాలి



**జమ్మికుంట, డిసెంబర్ 21 (నినాదం):** రైస్ మిల్లుల్లో పనిచేసే కార్మికులకు కూలీలకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ, పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లులో పనిచేస్తున్న, కార్మికులకు వేతనాలు కూలీ రేట్లు పెంచాలని, ఆయన డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణ కేంద్రంలో రా రైస్ పారాబైల్డ్ తదితర మిల్లులో పనిచేస్తున్న వివిధ కేటగిరీల కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మిల్లర్స్ యజమాన్యం యూనియన్ ప్రతిని ధులు కార్మిక సంఘం నాయకుల తో, చర్చించి నూతన వేతన అగ్రిమెంట్ చేసేదని, గత 11నెలలు గడిచిపోయినప్పటికీ కార్మికులకు వేతనాలు కూలి రేట్లు పెంచకుండా, దాటవేత ధోరణి యజమాన్యాలు ప్రదర్శిస్తున్నారని వెంటనే నూతన వేతన ఒప్పందం చేయాలని లేదంటే దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, యూనియన్ మండల అధ్యక్షులు బహిరంగ సమ్మయ్య, కార్యదర్శి గడ్డం శోభన్, కమిటీ సభ్యులు కన్నం సదానందం, కుసుమ రవి, రాచపల్లి వెంకటేష్, ప్రసాద్, రాములు తదితరులు పాల్గొన్నారు.రైస్ మిల్ కార్మికుల వేతనాలు,కూలీ రేట్లు పెంచాలి...

### రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కిసాన్ గ్రామీణ మేళా

**-మేళా ప్రారంభకులు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**



**కరీంనగర్, డిసెంబర్ 21(నినాదం):**
రైతులు, మహిళా సంఘాలు, గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని కాంక్షిస్తూ, కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా మరోసారి భారీ ఎత్తున కిసాన్ గ్రామీణ మేళా ను నిర్వహిస్తున్నట్లు, కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. ఈ సందరరేగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత 2022, 23 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రదర్శనలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైన రికార్డు ఉందని, ఈసారి అంతకు మించి వినూత్న కార్యక్రమాలతో మేళాను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రదర్శనలకు దూరప్రాంత రైతులు వెళ్లలేక పోతున్నారని, అందుకే రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు. లాభదాయక ప్రత్యామ్నాయ పంటలు: కేవలం వరి సాగుకే పరిమితం కాకుండా.. పామాయిల్, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం వంటి మార్గాల ద్వారా ఎకరాకు కనీసం లక్ష రూపాయల ఆదాయం ఎలా పొందాలనే అంశంపై రైతులకు దిశానిర్దేశం చేయనున్నారు. నీరు నిలిచే పొలాల్లో మత్స్య సాగు: ఎస్ఆర్ఎస్పి కెనాల్ పరివాహక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి వరి పంట దెబ్బతింటున్న పొలాల్లో.. చేపలు, రొయ్యల పెంపకం ద్వారా అధిక లాభాలు గడించే విధానాలను వివరిస్తారు. ఎఫ్‌పిఓ ల బలోపేతం. చింతకుంట ఎఫ్‌పిఓ శంకరయ్య ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల టర్నోవర్, కోనరావుపేట ఎఫ్‌పిఓ పురుషోత్తం రావు,తేనెటీగల ప్రాజెక్ట్, బోయినపల్లి ఎఫ్‌పిఓ వేణుగోపాల్ రావు సాధిస్తున్న విజయాలను ఆదర్శంగా తీసుకుని ఇతర రైతులను చైతన్యపరచనున్నారు. నూతన సాంకేతికత యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ వినియోగం, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు తెచ్చే తేనెటీగల పెంపకం, గీత కార్మికుల కోసం చెట్లు ఎక్కే ఆధునిక పరికరాలపై అవగాహన కల్పిస్తారు. ఈ మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన ప్రగతిశీల రైతులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోనున్నారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశం లో రైతు నాయకులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ప్రమాణ స్వీకారోత్సవాలు జరుపుకోవాలి

**జమ్మికుంట, డిసెంబర్ 21 (నినాదం) :**
జమ్మికుంట మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, ఆయా కార్యక్రమాలను ప్రజలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జమ్మికుంట పట్టణ సే రామక ృష? గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ,ప్రమాణ స్వీకార కార్యక్రమాలు వేడుకల సందరరేగా డీజేలు,భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదన్నారు.

### రైతులకు యూరియా సొసైటీ, డీలర్ల ద్వారా

## సరఫరా చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



**జమ్మికుంట, డిసెంబర్ 21 (నినాదం):** రబీ సీజన్ లో స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వం తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించు కోవాలని రైతు పోలీస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాము మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందికరంగా యూరియా బుకింగ్ యాప్ వెంటనే రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ యాప్ ద్వారా చదువు రాని రైతులు, స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పొందడం కష్టం అవుతుంది అని అన్నారు, పంటలకు యూరియా అవసరమైన అప్పుడు రైతులు స్మార్ట్ ఫోన్లు ద్వారా యూరియా బుక్ చేస్తే వారం, పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉంటుంది అని అన్నారు. గతం లో లాగా సొసైటి లు, డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు, రైతు ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యాప్ ద్వారా రైతాంగాన్ని విస్మ రించడానికి దీనిని తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని కోరారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని ఉధృతంచేస్తామని హెచ్చరించారు.

### పీవీ సేవలు దేశానికి గర్వకారణం ప్రణవ్

**-అట్టహాసంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహావిష్కరణ**

**- భవిష్యత్ తరాలకు మార్గదర్శి**

**- పీవీ జిల్లాకు నా వంతు కృషి చేస్తా**



**జమ్మికుంట, డిసెంబర్ 21 (నినాదం):** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చరిత్ర భావి తరాలకు సూర్తిదాయకమని,దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు వారు చూపెట్టిన సంస్కరణలు దేశానికి మార్గదర్శమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో పీవీ విగ్రహావిష్కరణకు ఆయన హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ మా కుటుంబానికి అత్యంత దగ్గరి వ్యక్తి పీవీ అని,దేశ ఆర్థిక వ్యవస్థలో నూతన సంస్కరలను తీసుకొచ్చారని,విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నవోదయ పాఠశాలలను స్థాపించి అనేక పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని అలాంటి మహా నాయకుడి గురించి మాట్లాడే అవకాశం నాకు రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు.గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతం వారు హుజురాబాద్ ను పీవీ జిల్లాగా చేయాలని కోరారని,నా వంతుగా పునర్విభజన జరిగే కార్యక్రమంలో పీవీ జిల్లాకు క ృషి చేస్తాననీ తెలిపారు.జమ్మికుంట లో ఘనంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట,డిసెంబర్21 ( నినాదం ):**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. వేడుకల సందరరేగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, నియోజకవర్గ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తున్న నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి అని ప్రశంసించారు. ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ , మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## రెండు కాలనీల దూరాన్ని తగ్గించిన మాజీ కార్పొరేటర్



**కరీంనగర్, డిసెంబర్ 21(నినాదం)** కొత్త 10వ డివిజన్ పరిధి లోనీ వినాయక నగర్ రోడ్ నెంబర్ 4 ఇరువైపులా ఉన్న ప్రజలకు అల్కాపురికి, కోతి రాంపూర్ త్వరగా తక్కువ సమయంలో వెళ్ళుటకు గాను రోడ్ నే.10ని కలిపే లింకు రోడ్డు లేక చాలా రోజుల నుండి అవస్థలు పడుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు స్థానిక మాజీ కార్పొరేటర్ కోడూరి రవీందర్ గౌడ్ ద ృష్టికి తీసుకురాగ, ప్రజలకు గల అవసరము ద ృష్ట్యా కోరిక మేరకు రెండు కాలానిల దూరాన్ని తగ్గించేందుకు ముందు కు వచ్చి, ఆదివారం రోజున తన సొంత ఖర్చులతో అక్కడ పేరుకుపోయిన మట్టి గుట్టలను జేసీబీ తొ చదును చేయించి, గ్రేవెల్ మెటీరియల్ పోయించి రోడ్ నెంబర్ 10కి కలిపే లింకు రోడ్డుని కొత్తగా తయారు చేయించ డంతో స్థానిక ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. మాజీ కోడూరి రవీందర్ గౌడ్ ను పలువురు కాలనీ వాసులు అభినందనలు తెలిపారు.గాంధీ పేరును తొలగించే కుట్రలో భాగమే ఉపాధి హామీ పథకం పేరు మార్పు మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు ,చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం . జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్త పథకాన్ని తెస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఆదివారం రోజున నగరంలోని కారా?నా గడ్డ గాంధీ రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్, కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు , చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , కరీంన గర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందరరేగా మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ పిసిసి అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంత రావు మాట్లాడుతూ, ఈ దేశానికి నాయకత్వం వహించి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జవహర్లాల్ నెహ్రూ, గాంధీ కుటుంబం పై కుట్ర చేస్తున్నారు, నాడు తిండి గింజలేని ఈ దేశంలో పరిశ్రమలు స్థాపించడంతో పాటు, వ్యవసాయాన్ని ప్రోత్సహించి ప్రపంచ దేశాలకు ఈ దేశాన్ని పరిచయం చేసిన గొప్ప నేతగా నెహ్రూ చరిత్రలో నిలిచి పోయారు, హిందూ ముస్లిం సిక్ లాంటి అన్ని మతాల వారు ఈ దేశంలో ఉన్నారు అందరూ కలిసి ఐక్యమత్యంగా ఉండాలనేది నాటి నేతల ఉద్దేశం, భారతదేశ సంస్కృతిలో అన్ని కులాలు అన్ని మతాల వారిని సమానత్వంతో చూడాలని ఒక చట్టంతీసుకురావాలన్నారు.

### రాష్ట్రపతి ఎట్ హెూమ్ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్



**కరీంనగర్, డిసెంబర్21(నినాదం):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతకాల విడిది సందరరేగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన'ఎట్ హెూమ్' రిసెప్షన్ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందరరేగా పరిచయ కార్యక్రమంలో రాష్ట్రపతి కి నమస్కారం చేసి పరిచయం చేసుకొని అనంతరం ముఖ్యమంత్రి, గవర్నర్,మంత్రులు, ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి తేనీటి విందులో పాల్గొన్నారు.

# అందర్నీ కలుపుకుంటూ సర్పంచ్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

### నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**మునుగోడు, డిసెంబర్ 21 (నినాదం):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు వార్డ్ మెంబర్లను సన్మానించి అభినందనలు తెలిపారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో నూతన సర్పంచుల,వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, ఘట్టుప్పల్, చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాల నూతన సర్పంచులు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ని నారాయణ పూర్, చౌటుప్పల్ మండలాల గెలిచిన గ్రామ సర్పంచులను, వార్డ్ మెంబెర్ లను ప్రతి ఒక్కరికి శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.సర్పంచి పదవి అనేది గ్రామానికి చుక్కాని లాంటిదని తన పర బేధాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి గెలిచిన సర్పంచులు వార్డ్ మెంబర్లు తోడ్పడాలని సూచించారు. ఎన్నికల వరకే పార్టీలు అని ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీలకతీతంగా నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు.. గ్రామ ప్రథమ పౌరుడిగా, పౌరురాలిగా ప్రతి ఒక్కరికి కష్టసుఖాలలో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల ముఖ్య నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లు మునుగోడు లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవడంతో క్యాంపు కార్యాలయం అంతా కోలహలంగా మారింది. ఈ కార్యక్రమంలో, అన్ని మండలాల ముఖ్య నాయకులు,ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తలతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు.

**పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

మునుగోడు మండలం పలివెల గ్రామానికి చెందిన, బడుగు రాజు ఈనెల 18వ తారీఖున టాంజానియా లో మృతి చెందాడు.వారి పార్థివ దేహం తన స్వగ్రామైన పలివెలకు చేరుకోగా అట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదివారం వారి నివాసానికి చేరుకొని, వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సర్పంచ్ అభ్యర్థికి ఆర్థిక సహాయం



**నూతనకల్,డిసెంబర్ 21(నినాదం):** నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో మొదటి దశలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని బత్తుల పద్మ నాగమల్లు స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారు.దీంతో ఆర్థికంగా నష్టపోయి ఇబ్బంది పడుతున్న వారికి సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో తల కొంత డబ్బు పోగు చేసి రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థిని కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ... సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాబోయే భవిష్యత్తు తరాలకు కూటమి కార్యకర్తలకు ఏ ఆపద సాపద వచ్చిన అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు దగ్గుల మల్లయ్య , దేశోజు మదు, గడ్డం శ్యాము ,భూపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అశోక్, లింగయ్య, సోమయ్య ,రమేష్, వెంకట్ రెడ్డి ,పరమేష్, సైదులు, నాగమల్లు ,రవి తదితరులు ఉన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం

### జిల్లా కే వి చంద్రశేఖర రావు



**మిర్యాలగూడ డిసెంబర్ 21(నినాదం):**చిన్న చిన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని సత్వరం ప్రశాంతత పొందాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్ అందజేసిన సందర్భంగా కోర్టులో ప్రమాద బాధితులు రూ.15 లక్షలు చెల్లించాలని 2022లో కేసు వేశారని, సంవత్సరాలు పట్టిందని, నేడు భీమా కంపెనీతో రాజిమార్గం లోక్ అదాలత్ లో 5లక్షల రూపాయలు పొంద గలిగారని ఆయన అన్నారు. చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు భార్య భర్తల తగాదాల కేసులు పెండింగ్ పెట్టకుండా సత్వరం పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. కేసుల పరిష్కారమే లక్ష్యంగా పట్టుకు పోకుండా మెట్టు దిగి, మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి, గేమ్స్ కార్యదర్శి కొంక వెంకన్న పాల్గొన్నారు.

### రజక రైతు సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం



**మహాదేవపూర్ డిసెంబర్ 21 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ శ్రీజ, వార్డు మెంబర్ హరీష్ లను ఆదివారం రజక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని మడేలయ్య మందిరం వద్ద వారిని ఆహ్వానించి అభినందనలు తెలిపి శాలువాలతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి స్వగృహంలో మిర్చి సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చెన్నూరి వెంకటయ్య, చంద్రయ్య, చిన్నన్న, మల్లయ్య , చంద్రశేఖర్ , రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోత రామకృష్ణ, కవ్వాల చంద్రశేఖర్, తడకల జగదీష్, ఇమ్మడి సనత్ పాల్గొన్నారు.

## పాకాల తైబందీ నిర్ణయంలో ఎమ్మెల్యే మొండి వైఖరి

### బీఆర్ఎస్ మండల కమిటీ



**ఖానాపురం డిసెంబర్ 21 (నినాదం):** నిండుకుండలా పాకాల చెరువు ఉన్నప్పటికి పాకాల తైబంది నిర్ణయంలో ఎమ్మెల్యే మొండివైఖరి అవలంభిస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నాడని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,నర్సంపేట ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్యలు అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సొంత కాంట్రాక్టుల పై ఉన్న ప్రేమ రైతులపై చూపించడం లేదన్నారు. పాకాల తైబంది పై నిర్ణయం తీసుకోని యెడల రైతాంగంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టిడిస్తామని హెచ్చరించారు. రెండు పంటల బోనస్ మరియు రైతుబంధు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముందస్తు ప్రణాళికతో పాకాల చెరువుకు గోదావరి నీటిని ఖానాపురం మండల రైతాంగానికి రెండు పంటలకు అందించి రైతుల పక్షపాతి అయ్యాడన్నారు. కాని నేడు పాకాల చెరువు నిండుకుండలా నీటితో కలకలలాడుతూ ఉంటే రైతులకు నీటిని అందించే సాహసం, ధైర్యం లేక సీజన్ అయిపోయే సమయానికి కూడా తైబందీ పై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి రైతులను గందరగోళానికి గురి చేస్తున్నాడని విమర్శించారు. నిన్నటి వరకు ఎడమొహం పెడ మొహం పెట్టుకున్న ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే నేడు మాటలు కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై కాకుండా ఒకరికి రియల్ ఎస్టేట్ పై ప్రేమ, ఒకరికి సొంత కాంట్రాక్టుల పై ప్రేమతో, రైతులపై సాగునీటిపై ఒక విజన్ లేకుండా సూట్ కేసులు, బస్తా సంచులు నింపుకుంటున్నారన్నారు. రైతులు సకాలంలో యూరియా అందక రెండు తుఫాన్ ల వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడి తగ్గి, పెట్టుబడి కూడా చేతికి రానటువంటి పరిస్థితులతో రైతులు దుఃఖిస్తున్నారన్నారు. 20వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే 2వేల ఎకరాలు మాత్రమే రైతుల పంటనష్టపోయారని అధికారులు నివేదిక అందించినను ప్రభుత్వం నష్టపరిహారం అందించలేని దుస్థితిలో ఉందన్నారు. ఈ పాపం ఊరికే పోదు రానున్న ఎన్నికలలో చూపించే ఫలితాలు సాక్షాలవుతాయన్నారు. ఇప్పటికైనా రైతుల పక్షాన నిలబడి రైతు భరోసా, బోనస్ లను అందించి పాకాల తైబందీ ఖరారు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం నూతన సర్పంచ్ దాసరి రమేష్ , వార్డు మెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు అండగా సిలివేరు విష్ణు



**మునుగోడు, డిసెంబర్ 21 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం. దామెర భీమనపల్లి గ్రామంలో, ప్రజలకు ఏ ఆపద వచ్చిన పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు తావు లేకుండా అండగా ఉంటున్న యువనాయకుడు సిలివేరు విష్ణు ఇటీవల గ్రామానికి చెందిన చిత్రపు రాములు ప్రమాదవశాత్తు రోడ్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. యువనాయకుడు సిలివేరు విష్ణు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి 50 కేజిల బియ్యం, మరియు నిత్యావసరాలకు సంబంధించిన సరుకులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్రపు రాములు రోడ్ ప్రమాదం జరిగి మృతి చెందడం బాధాకరమని కుటుంబానికి తీరని లోటని అన్నారు.కుటుంబ సభ్యులు మనోధైర్యంగ ఉండాలని తెలుపుతూ, కుటుంబానికి మరియు కుటుంబం లో చదువుకుంటున్న విద్యార్థులకు అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మా గ్రామంలో ఏ ఆపతి వచ్చిన ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామానికి సేవలతో పాటు సహాయ సహకారాలు అందిస్తున్నాడు మా యువ నాయకుడు విష్ణు అని అన్నారు.ఈ కార్యక్రమం లో, కంటెస్టెడ్ సర్పంచ్ నడిమింటి కలమ్మ శ్రీను, 5 వ వార్డు సభ్యుడు పెంబళ్ల శేఖర్, 6 వ వార్డు సభ్యుడు ఐతరాజు రమేష్, 7వ వార్డు సభ్యుడు సిరగోని సుమతి రవి, 9 వ వార్డు సభ్యుడు నడిమింటి రాజేశ్వరి రవి, 11 వ వార్డు సభ్యుడు అంబళ్ల భవాని రవి, 12 వ వార్డు సభ్యుడు జిల్లా సరిత రాజు,గోరిగే రమేష్, సిరికొండ సత్తయ్య,మునుగాల నాగిరెడ్డి, గొడ్డటి నర్సింహా,నడిమింటి యాదయ్య, కన్నెగోని యాదయ్య, గొడ్డటి యాదయ్య,నడిమింటి ఏసు,చిత్రపు శ్రీను,సిరికొండ వెంకటయ్య,కడారి యాదయ్య, సిరగోని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి వచ్చి నన్ను ఆశీర్వదించండి

### తొమ్మిదవ వార్డ్ ప్రజలకు వార్డు మెంబర్ పందుల రంజిత్ కుమార్ పిలుపు



**మునుగోడు, డిసెంబర్ 21 (నినాదం):** మునుగోడు గ్రామపంచాయతీ ఎన్నికలలో 9వ వార్డు సభ్యులుగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన వార్డ్ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని 22న సోమవారం జరగబోయే నా ప్రమాణ స్వీకారం మహోత్సవానికి 9వ వార్డ్ ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని, నా ప్రమాణస్వీకారాని తిలకించి నన్ను మరోసారి ఆశీర్వదించగలరని 9వ వార్డు సభ్యులు పందుల రంజిత్ కుమార్ వార్డు ప్రజలను కోరారు. అలాగే నా గెలుపుకు అన్ని విధాలుగా సహకరించిన, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## గొర్రెలు, మేకలలో నట్టల నివారణ కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పశు, వైద్య, పశు సంవర్ధక అధికారి రమేష్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (నినాదం):** జిల్లాలోని మొత్తం 10 లక్షల గొర్రెలకు మరియు 3 లక్షల మేకలకు డిసెంబరు 22 నుండి 31 వరకు. సామూహికంగా నట్టల నివారణ మందులు ఉచితంగా త్రాగించబడతాయని నల్లగొండ జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా జి.వి. రమేష్ పేర్కొన్నారు.జిల్లా లోని 32 మండలాలలో మొత్తం 250 మంది సిబ్బంది 78 జట్లుగా ఏర్పడి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియచేశారు. గొర్రెల, మేకల శరీరంలో నులిపురుగులు, కారపు జలగలు,పొట్ట జలగలు , బద్దె పురుగులు మొదలయినవి ఉండటం వలన జీవాలు నీరసిస్తాయి,వీటిలో పెరుగుదల మందగించడం, రక్తహీనత , ఎద రాకపోవటం, బలహీనమైన పిల్లలు జన్మించటం,వ్యాధుల బారినపడటం మొదలయినవి సంభవిస్తాయి. జీవాలలో ఒక క్రమ పద్ధతిలో నట్టల నివారణ మందులు త్రాపించటం వలన అంతరపరాన్న జీవులు నశించి ఆరోగ్యంగా ఉంటాయి.ప్రతి గొర్రె ,మేక కనీసం రెండు కిలోల బరువు పెరుగతుంది.వీటిలో ఒకే ఈతలో ఎక్కువ పిల్లలు పుట్టే అవకాశం వుంటుంది. ఇతర అంటు వ్యాధులు సోకే అవకాశాలు తక్కువగా ఉంటాయి. కావున జీవాల పెంపకందార్లు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని వారి మందలకు నట్టల నివారణ మందులు త్రాగించుకోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం. అదే విధంగా అంతర్ పరాన్నజీవుల బారిన పడకుండా మేపులో కూడా జాగ్రత్త వహించాలి .మేపిన ప్రాంతంలోనే మరల మేపకుండ కనీసం 21 రోజుల వ్యవధి పాటించినట్లయితే పరాన్నజీవి జీవిత చక్రాన్ని నశింప చేయవచ్చు ఇలా చేయటం వలన పరాన్నజీవులు నశిస్తాయి. ఇవే కాకుండా ప్రభుత్వం నుండి గొర్రెలకు చిటుక వ్యాధి,బొబ్బ రోగం, పారుడు వ్యాధి,నీలి నాలుక వ్యాధి టీకాలు,మేకలలో బొబ్బ రోగం , పారుడు వ్యాధి టీకాలు ప్రతి సంవత్సరం ఉచితంగా ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని ప్రజా ప్రతినిధులు పాల్గోని వారి విలువైన సలహాలు, సూచనలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

# ఖర్చుల వివరాలు చెప్పాల్సిందే..

### ఖర్చుల వివరాలు చెప్పని వారిపై చర్యలు

### ఖర్చు చేసిన లెక్కలు ఆన్లైన్‌లో నమోదు




**కోదాడ (నినాదం):** సర్పంచ్ ఎన్నికలు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించారు.ఈనెల 22 సోమవారం కొత్తగా ఎన్నికైన సర్పంచులు,వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ క్రమంలో సర్పంచ్ అభ్యర్థులకు కీలక అలర్ట్ జారీ చేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు.. 45 రోజుల్లోగా తమ ఖర్చు వివరాలను వెల్లడించాలని స్పష్టం చేశారు.లేదంటే వారిపై కఠిన చర్యలు తప్పవని..రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) హెచ్చరించింది.సరైన వివరాలు ఇవ్వని అభ్యర్థులు తమ పదవులను కోల్పోతారని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎస్ఈసీ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాలను ఎంపీడీవోలకు సమర్పించాలని సూచించారు. ఆ తర్వాత ఆ వివరాలను టీఈపోల్ వెబ్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని అభ్యర్థులను ఆదేశించారు.ఈ నివేదికలను 2026, ఫిబ్రవరి 15లోపు ఎస్ఈసీకి పంపాలని స్పష్టం చేశారు.

**గడువు లేపు ఇవ్వని వారిపై చర్యలు**

రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆదేశాల ప్రకారం.. గడువులోగా వివరాలు ఇవ్వనివారు, తప్పుడు సమాచారం అందించినవారు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 23 ప్రకారం తమ పదవులను కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించింది. అది మాత్రమే కాకుండా, మరో మూడేళ్లపాటు ఏ నిబంధనల ప్రకారం, 5వేల లోపు జనాభా ఉన్న పంచాయతీల్లో. సర్పంచ్గా పోటీ చేసే అభ్యర్థి గరిష్టంగా రూ.1,50,000 ఖర్చు వరకు చేయవచ్చు. అదే వార్డు మెంబర్ గా పోటీ చేసే అభ్యర్థి అయితే 5.30,000 ?? చేయవచ్చు. 5 వేలకు పైగా జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి గరిష్టంగా రూ.2,50,000 వరకు.. వార్డు సభ్యుల అభ్యర్థి రూ.50,000 వరకు ఖర్చు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇదిలా ఉంటే జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తొలివిడత ఎన్నికల్లో పాల్గొన్నవారు 2026, జనవరి 24 లోపు, రెండో విడతలో పాల్గొన్నవారు జనవరి 27న, మూడో విడతలో పాల్గొన్నవారు జనవరి 30 లోపు తమ ఖర్చుల వివరాలను ఎంపీడీవోలకు సమర్పించాలి.

# పాలేరు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు





### మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**పాలేరు డిసెంబర్ 21 (నినాదం):** ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెబుతూ, సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన పాలేరు నియోజకవర్గ గ్రామీణ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు,అందించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు,ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలని కోరారు. అధికార పార్టీ నుంచి మీకు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడవద్దు.మీ వెన్నంటి ఉండి పోరాడేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను.ఈ సర్పంచ్ ఎన్నికల ఫలితాలతోనే కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైంది.రానున్న జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ప్రజావ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు.బిఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో అఖండ విజయాన్ని అందించిన ప్రతి గ్రామీణ ఓటర్‌కు ధన్యవాదాలు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా బిఆర్ఎస్ సర్పంచులు ఆదర్శవంతమైన పాలన అందిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆర్మూర్ సి.ఐకి వినతి



**ఆర్మూర్, డిసెంబర్ 21 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో ఆర్మూర్ సిఐ కి, ట్రాఫిక్ నియంత్రణ విషయంలో కెనాల్ బ్రిడ్జ్ వద్ద భారీ గేట్ల వలన చాలా ప్రమాదాలు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. భారీ గేట్లు, బుధవారం జరిగే అంగడి రోజున దొంగతనాలు జరగకుండా, ట్రాఫిక్ ను నియంత్రించి అక్కడ ఇద్దరు కానిస్టేబుల్ ని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాందేష్ ప్రశాంత్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు కలిగోట ప్రశాంత్, పెద్దోళ్ల భరత్, మనీష్,వంశీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కౌన్సిల్ మెంబర్‌గా కందికొండ శ్రీనివాస్ ఏకగ్రీవం



**పాలేరు, డిసెంబర్ 21 (నినాదం):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ గా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఫోటోగ్రాఫర్ కందికొండ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత శనివారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందరేగా కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్గా బాధ్యతలు అప్పగించిన జిల్లా,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు, తెలుపుతున్నాను యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్గా రానున్న కాలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు.పాలేరు నియోజకవర్గంలో యూనియన్ బలోపేతానికి అవసరమైన కార్యాచరణను రూపొందిస్తామని జర్నలిస్టులందరినీ ఐక్యం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కందికొండ శ్రీనివాస్ నేషనల్ కౌన్సిల్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల నేలకొండపల్లి మండలంలోని వివిధ పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టు సోదరులు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు దేగల వెంకటేశ్వరరావు, జక్కంపూడి కృష?, అంజయ్య,బైరం ప్రసాదరావు,మారేపల్లి రామదాసు,మైస శ్రీనివాసరావు,సంజయ్ ఆదాం,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.


## నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

### కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం, డిసెంబర్21(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఘన విజయం సాధించి, ప్రమాణ స్వీకారం చేయనున్న నూతన గ్రామ సర్పంచులకు కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచులు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. "గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకం. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని ప్రధాన అజెండాగా ముందుకు తీసుకెళ్లింది. అదే స్ఫూర్తితో నూతనంగా బాధ్యతలు స్వీకరించనున్న సర్పంచులు ప్రజలకు చేరువగా ఉండి, పారదర్శక పాలన అందించాలి" అని సూచించారు. అలాగే, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయి" అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేస్తూ, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని నూతన సర్పంచులకు కాపు సీతాలక్ష్మి ఆకాంక్షించారు.

# గాంధీ విగ్రహం ఎదుట నిరసన



**కొత్తగూడెం, డిసెంబర్21(నినాదం):** లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మహాత్మ గాంధీ 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు వ్యతిరేఖంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. 2005సం.లో నాటి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం డా. మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రధానికి ఉన్న సమయంలో దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో బడుగు, బలహీన, పేద, దళిత, అణగారిన, నిరుద్యోగు లకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో ఎం.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ 100 రోజుల ఉపాధి హామీ పథకం రూపకల్పన చేశారని, కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసి పేదల నడ్డి విరిచి ఆదానీలకు, అంబానీలకు మేలు చేయాలని కుట్రలను తిప్పికొట్టాలని మహాత్మ గాంధీ ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి, భావోజీతండ, సంజయ్ నగర్, సాటివారిగూడెం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు తాటి.అనిత, తాటి.బాలకృష?, అజ్మీర లైలా, వాంకుడొత్ హథిరాం, వజ్జ.భాస్కర్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం. శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. గౌస్ పాషా, ఎండి. అఫ్సర్ ఖాన్, వజ్జ.చందు, బాణోత్.రమేష్, వంకుడొత్. హెమ్లు, తేజావత్.రమేష్, బాలకిషన్, జర్పుల.హరిచంద్, భీముడు, మోహన్, ప్రేమ్ కుమార్, వాంకుడొత్.నరేష్, సాయి కుమార్, జర్పుల. తారచాంద్, సీపీఐ నాయకులు జర్పుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ధ్యాన దినోత్సవం వేడుకలు

**మహేశ్వరం డిసెంబర్ 21 (నినాదం)**
పి ఎస్ ఎస్ ఎం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామం కైలాసపురిలోని మహేశ్వర మహాపిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహాయాగం- 4 అంగరంగంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాజీ సీబీఐ డైరెక్టర్ డాక్టర్ కార్తికేయన్, ఫౌండర్ బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ పి.చంద్ర శేఖర్, మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం తమ సందేశాలను విన్పించారు. ఈ సందర్భంగా ధ్యానం,శాకాహారం, పిరమిడ్ జగత్ కోసం బ్రహ్మర్షి పత్రీజీ చేసిన సేవలను కొనియాడారు.అలాగే పత్రీజీ ధ్యాన మహాయాగం- 4 కార్యక్రమం అద్భుతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని మహేశ్వర మహాపిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహాయాగం- 4 లో మొదటి రోజు సంగీత నాథ ధ్యానం ధ్యానులకు చక్కటి అనుభూతిని కల్గించింది. వాయిస్ - ఉదయం జరిగిన సంగీత నాథ ధ్యానంలో పెద్ద సంఖ్యలో పిరమిడ్ మాస్టర్లు,ధ్యానులు పాల్గొని ఎంతో శ్రద్ధగా మూడు గుంటల పాటు ధ్యానం చేసారు. ఈ సందర్భంగా ఎంతో ఆనందానుభూతులకు లోనయ్యారు. కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామం కైలాసపురి పత్రీజీ శక్తి స్థల్ శ్రీ సరస్వతి సభా ప్రాంగణంలో ప్రతీజీ ధ్యాన మహాయాగం విజయవంతంగా జరుగుతోంది. కార్యక్రమంలో మొదటి రోజు నిర్వహించిన ప్యానల్ డిస్కెషన్ ప్రొగ్రామ్ ధ్యానులకు మంచి జ్ఞానాన్ని పంచింది. ప్యానల్ డిస్కషన్ లో జర్మన్ మాస్టర్ రమేశ్, ఫ్రాన్స్ మాస్టర్ సుధాకర్ ,మాస్టర్ ఇవాన్, కెనాడ మాస్టర్ సుమన్, యూఎస్ఏ మాస్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ధ్యానం గొప్పతనం, ధ్యానం విశిష్టత, ధ్యానంతో మనిషిలో ఎలాంటి సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి అనే విషయాల గురించి, అలాగే ధ్యాన ద్వారా తాము పొందిన ప్రయోజనాల గురించి చక్కగా వివరించారు.ఈ కార్యక్రమానికి మెంటారుగా ఫౌండర్ బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ పి.చంద్రశేఖర్ వ్యవహరించారు. మండలం కైలాసపురి లోని పత్రీజీ శక్తి స్థల్ శ్రీ సరస్వతి సభా ప్రాంగణంలో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఆధ్యాత్మిక వేత్తల సందేశాలు ధ్యానులకు అద్భుతమైన జ్ఞానాన్ని అందిస్తున్నాయి. కార్యక్రమంలో మొదటి రోజు నిర్వహించిన కార్యక్రమంలో థైయిలాండ్ కు చెందిన రాజయోగి ప్రొఫెసర్ డాక్టర్ ఇటికాన్ వాటాన పాల్గొని అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గౌతమి బుద్దుడి బోధనల గురించి క్వాంటమ్ ఫిజిక్స్ గురించి అందరికీ అర్థమయ్యే విధంగా చక్కగా వివరించారు. అలాగే తాను ధ్యానం మొదలుపెట్టిన తర్వాత తన శరీరంలో తనలో చోటుచేసుకున్న మార్పుల గురించి వివరించి ధ్యానులకు విశేషమైన జ్ఞానాన్ని అందించారు. అనంతరం పీస్ ట్రీ ఇన్నోవేషన్స్ సొసైటీ సహ-వ్యవస్థాపకులు డాక్టర్ సుమన్ కొల్లిపొర, ధ్యానం, అలాగే ధ్యానం ద్వారా పొందే ప్రయోజనాల గురించి అద్భుతంగా వివరించారు అలాగే సూక్ష్మధ్యానం, మందస్మితం,చైతన్యం, ఆరోగ్యం అనే అంశాల గురించి చక్కగా తెలియజేసి ధ్యానులకు జ్ఞానాన్నిపంచారు.





## పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయం

**-హైకోర్టు జస్టిస్ జువ్వాడి. శ్రీదేవి , జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 21 ( నినాదం ):**
గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురి మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంపౌండ్ వాల్,ఆర్ఓ ప్లాంట్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .మాధవరం కృషా?రావు ఆండాళ్ దేవి జ్ఞాపకార్థం వారి కుమారుడు మాధవరం విషు? ప్రకాశరావు ఆధ్వ ర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఈసందరరేగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువాడి శ్రీదేవి,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పిల్లల విద్యాభివృద్ధికి దోహదం చేయడం తో పాటు వారు భవిష్యత్తులో మరిన్ని సామాజిక అభివ ృద్ధి కార్యక్రమాలు చేయగలిగే దిశగా సూర్తిదాయకమవుతుందన్నారు. సామాజిక సేవల ద్వారానే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని సమాజ అభివృద్ధిలో దాతల పాత్ర కీలకమని తెలిపారు. ప్రభుత్వ విధానాలతో పాటు వ్యక్తుల సేవాభావం ఎంతో కీలకమని పేర్కొన్నారు.. విదేశాల్లో నివసించే స్థానికులు గ్రామ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,డీఈవో రాము,ఎమ్మార్వో శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల.లావణ్య తదితరులు పాల్గొన్నారు

## అక్రమ కూల్చివేతలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**-బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని, డిసెంబర్ 21 (నినాదం):**
గోదావరిఖనిలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి తీవ్రంగా విమర్శించారు. చట్టాలు, నిబంధనలు పక్కనపెట్టి ప్రజల ఆస్తులను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె అన్నారు.అక్రమ కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, బాధితులను ఫోన్ ద్వారా బెదిరించిన వారిపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.అక్రమ కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరఫున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని సంధ్యారాణి స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

## దశలవారీగా ఎన్నికల హామీలను నెరవేరుస్తా



**సుల్తానాబాద్, డిసెంబర్ 21(నినాదం):**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంచిరామిప్రజలకు ఇచ్చిన హామీలనుదశలవారీగానెరవేరుస్తానని స ర్పంచి ఉప్పు లక్ష్మి తిరుపతి హామీ ఇచ్చారు. ఆ దివారం సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రా మంలో పలు అభివ ృద్ధి ప నులకు శ్రీకారం చుట్టా రు. ప్రమాణ స్వీకారానికి ముందే ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా 50 వేల సొంత ఖర్చులతో మా నేరు వాగు నుండి మంచినీటి పైపులైను వేసి ఇం టింటికి నీటి సరఫరాను ప్రారంభించి,మంచరామి నుంచి కనుకుల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొల గించారు. ఈ సందరరేగా సర్పంచ్ లక్ష్మి ఇంటింటి కి వెళ్లి మంచినీటి సరఫరాను పరిశీలించారు. అ లాగే గ్రామపంచాయతీ కార్యాలయానికి రంగులు వేయించారు. సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయి లో నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. మంచిరామి సర్పంచ్ గా తనను ఓట్లు వేసి భారీ మెజార్టీతో గె లిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని చెప్పారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మంథని టౌన్ డిసెంబర్ 21 (నినాదం):**తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ సెట్)- 2026 ద్వారా 2026-2027 వచ్చే విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లుగా పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకు లాల సంస్థ సమన్వయ అధికారి వుటూరి శ్రీనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 21 వరకు దరఖాస్తులు తీసుకుంటామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని ఆయన వివరించారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి దరఖాసు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష ద్వారా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటా మన్నారు.
రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో రాష్ట్రస్థాయి మెరిట్ ఆధారంగా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దగ్గర్లోని మీసేవ, ఇంటర్ నెట్ కేంద్రాలను సంప్రదించ వలసిందిగా ఆయన సూచించారు. ఒక విద్యార్థి ఒక ఫోన్ నెంబర్ మీద మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు.

## ఖే లో ఇండియా ఆధ్వర్యంలో 3 కే సైక్లింగ్



**సుల్తానాబాద్, డిసెంబర్ 21(నినాదం):**
ఖేలో ఇండియా ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా సైకి ల్ ఆన్ సండే ప్రోగ్రాం డివైఎస్ఓ సురేష్ ఆదేశాల మేరకు ఆదివారం సుల్తానాబాద్ ఖేలో ఇండియా ఆధ్వర్యంలో 3కె సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 30 మంది విద్యార్థులు 3 కే సైకిలింగ్లో పా ల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులు స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమీరీ శెట్టి తిరుపతి, సుల్తా నాబాద్ మండల్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ప్రణయ్, ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్, పిడి వెంక టేష్ , వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్ తదిత రులు పాల్గొన్నారు.

## ధర్మారంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



**ధర్మారం డిసెంబర్ 21 (నినాదం)**
ఈరోజు మండల కేంద్రంలో గుంత భాస్కర్ పిరమిడ్ ప్రాంగణంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని పిరమిడ్ స్పిరిచువాల్ సొసైటీస్ మూమెంట్ మాస్టర్ గాగిరెడ్డి ఢిల్లీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక ధ్యాన%శీ% ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ వ్యవస్థాపకులు గుంత భాస్కర్ అభ్యాసకులు ఎలగందుల అశోక్ మామిడి శెట్టి శ్రీనివాస్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ ఉమాశంకర్ దేవి రాజలింగు గౌడ శేఖర్ ఈగం ప్రసాద్ బీరెల్లి రాము అమరపల్లి మల్లేశం చినబోయిన ప్రసాద్ తాళ్ల పెల్లి ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపుపై ఆగ్రహం

### గాంధీ విగ్రహం వద్ద భారీ నిరసనలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 21 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు నుంచి ' మహాత్మా గాంధీ ' పేరును తొలగించి, దాని స్థానంలో ' వికసిత్ భారత్ - జి.రామ్.జి ' గా మారుస్తూ తీసుకున్న నిర?యంపై , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కౌటాల,కాగజ్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందరరేగా కాగజ్ నగర్ పట్టణంలో గాంధీ విగ్రహం వద్దకు చేసుకుని పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. కౌటాలలో కొమురం భీం చౌరస్తాలో నిరసనలు వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం పేదల ఆకలి తీర్చే పథకం అని దీనికి గాంధీ పేరు తొలగించడం అంటే పేదలని మరియు జాతిపితను అవమానించడమే అని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నాయకులు మాట్లాడుతూ, "పేదల కడుపు నింపే పథకానికి గాంధీజీ పేరు ఉండటం దేశానికే గర్వకారణం. రాజకీయ కక్షతో పేరు మార్చడం దుర్మార్గం. వెంటనే ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకుని పాత పేరునే కొనసాగించాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దస్తగీర్, షబ్బీర్ హుస్సేన్, యూసుఫ్ ఖాన్, మహేష్, రమేష్, ముజంమిల్ సాబీర్, కాంగ్రెస్ నాయకులు గంగారం, కలీం భాషా, గట్టయ్య, రామ్ కుమార్, నయీమ్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లతో సమ న్యాయం..

**-జడ్జి దుర్గం గణేశ్ ..**



**సుల్తానాబాద్ , డిసెంబర్ 21(నినాదం):**
లోక్ అదాలత్లతో ఇరు వర్గాలకు సమన్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణే శ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో స్థానిక కోర్టు ఆవరణలో ఆదివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందరరే గా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీమార్గంద్వారా కేసుల ను పరిష్కరించుకోవచ్చని అన్నారు.ఈ సందరరే గా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 300 కేసులు ప రిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య,, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, ఆవుల లక్ష్మీరాజం, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్ , ఆవుల శివక ృష?, సామల రాజేం ద్ర ప్రసాద్, రుద్రారపు నర్సయ్య, వేముల స్నేహ, మదూరి ప ృథ్వీ, రాహుల్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన 3వ జిల్లా స్థాయి మైనారిటీ గురుకుల క్రీడా పోటీలు

**కాగజ్ నగర్ డిసెంబర్ 21(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం బలగాల చింతగూడలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల కాగజ్‌నగర్ బాలురు1లో గత మూడు రోజులుగా నిర్వహించిన 3వ జోష్ డిస్ట్రిక్ట్ లెవెల్ గేమ్స్ స్పోర్ట్స్ %--%2025 ఆదివారంతో ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ నదీమ్ ఖుద్దుసీ హాజరై, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పథకాలు అందజేశారు.కాగజ్‌నగర్ రూరల్ సీఐ కె. కుమార స్వామి పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు పతకాలు ప్రదానం చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, విద్యార్థులు క్రీడల్లో ముందుండి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్త డా. దాసరి రాజేందర్, విజిలెన్స్ అధికారి తహెరుద్దిన్, డీపీసీ రిజ్వాన్, పాల్గొన్నారు.

## గౌడ సర్పంచులను సన్మానించిన గౌడ శ్రేణులు

**సుల్తానాబాద్, డిసెంబర్ 21(నినాదం):**



ఇటీవల జరిగిన సర్పంచుల ఎన్నికల్లో విజయం సాధించిన గౌడ సర్పంచులు సుల్తానాబాద్ మం డలం గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్,చిన్న కల్వల సర్పంచ్ ఏరుకొండ స్రవంతి రమేష్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రా మ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ తోపాటు గౌడ ఉపసర్పంచ్లుగా ఎన్నికైన చిన్నకల్వల బొంగోని కు మార్ గౌడ్ , గట్టేపల్లి ఉప సర్పంచ్ గుర్రం రేణుక శ్రీనివాస్ గౌడ్, నారాయణరావుపల్లి ఉప సర్పంచ్ పొన్నం మణికాంత్ గౌడ్, ఎలిగేడు మండలం ర్యా కల్ దేవ్పల్లి ఉప సర్పంచ్ బొడిగె శివరా మకృష? గౌడ్లను సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొ న్నం తిరుపతి గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ సంతోష్ గౌడ్, పంతంగి శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, వేముల కి రణ్ గౌడ్, మేడగొని వీరయ్య గౌడ్, పెరుమాండ్ల సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ కి సన్మానం

**ధర్మారం డిసెంబర్ 21 (నినాదం) :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ



ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన నర్సింగాపూర్ గ్రామ 5వ వార్డు సభ్యుడు బద్దం సత్యనారాయణ రెడ్డి నీ ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు ఈ సందరాన్నీ పురస్కరించుకొని ఆయన యొక్క మిత్రులు ఆయనకు ఈరోజు శాలువా కప్పి బొకేను ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నెడ నరసింహారెడ్డి, గోనె మల్లేశం, రమేష్, సింగంశెట్టి రాజిరెడ్డి, గోనె నాగయ్య తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# ఆపేదేలే.... అడిగేదేలే...





### -ఖనిలో లో యదేఛ్ఛగా ఇసుక రవాణా

### -పట్టపగలే ఇసుక దోపిడీ.. ట్రాక్టర్లు పట్టుకున్నా ఆగని దందా

గోదావరిఖని, డిసెంబర్ 21 (నినాదం): గోదావరిఖనిలోని గోదావరి నదిని దోచుకుంటున్న ఇసుక దందా రోజురోజుకు మరింత రెచ్చిపోతోంది. చట్టాలు, నిబంధనలు అన్నీ గాలికొదిలేసి పట్టపగలే ట్రాక్టర్లు నది గరరేలోకి వెళ్లి ఇసుకను బహిరంగంగా తరలిస్తున్నా ఎవరికీ పట్టని పరిస్థితి నెలకొంది. అధికారుల కళ్లముందే అక్రమ రవాణా సాగుతుందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.అప్పుడప్పుడు అధికారులు తనిఖీలు చేసి రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం పరిపాటిగా మారింది. కానీ అది కేవలం నామ మాత్ర చర్యలేనని స్థానికులు మండిపడుతున్నారు. పట్టుబడిన ట్రాక్టర్లు సీజ్ అయినంత మాత్రాన గంటల వ్యవధిలోనే అవే వాహనాలు రంగంలోకి దిగుతున్నాయి. దీంతో అక్రమ దందాకు అడ్డుకట్ట పడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ ఇసుక దోపిడి వల్ల గోదావరి నది పరివాహక ప్రాంతం అస్తవ్యస్తంగా తయారైందనీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు ఆ టాక్టర్ల ఇసుక ఓ బడా ప్రజా ప్రతినిధి ఇంటికి వెళ్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ ఇసుక రవాణా వెనుక పెద్దల అండదండలున్నాయనే అనుమానాలు బలపడుతున్నాయి. లేకపోతే పగటిపూటే ఇంత దందా ఎలా సాగుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉండటం వల్లే గోదావరి ఇసుక మాఫియా చేతుల్లో బందీ అయిందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# గ్రామ పాలనలో బాధ్యతాయుతంగా పనిచేయాలి

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి : మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**కోదాడ, డిసెంబర్ 21( నినాదం ):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, నూతనంగా ఏర్పడ్డ సర్పంచులు గ్రామ పాలనలో బాధ్యతాయుతంగా పనిచేయాలని,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.కోదాడ నియోజక వర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను కోదాడ పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,గెలిచిన వారికి అభినందనలు తెలుపుతూ ఓడిపోయిన వారికి పార్టీ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి 25 నుంచి 30 ఇందిరా ఇల్లులు మంజూరు చేసేందుకు అర్హుల జాబితా తయారు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదోడు కడుపు నిండా అన్నం తినేలా ఆరు కేజీల ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, యువతకు ఉద్యోగ కల్పన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కోదాడ






పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 26 కోట్లతో వంద పడకల ఆసుపత్రికి అప్డేట్ చేపించి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అలాగే 50 కోట్ల రూపాయలతో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేపించి త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో వందల కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామని పాత సబ్ స్టేషన్ లకు మరమ్మత్తులు చేపించి, నూతన సబ్ స్టేషన్ లను నిర్మించి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. మోతె మండలంలో 300 కోట్ల రూపాయలతో 45 వేల ఎకరాలకు నీరు అందించే మోతె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేసి భూసేకరణ పనులు జరుగుతున్నాయని, రెడ్లకుంట లిప్ ఇరిగేషన్ కు 40 కోట్లు మంజూరు చేసి వచ్చే జూన్ నాటికి అందుబాటులో కి తెచ్చేలా పనులు జరుగుతున్నాయని, శాంతినగర్లో 50 కోట్లతో 5000 ఎకరాలకు నీరు అందించేలా నూతన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు జరుగుతున్నాయని జూన్ చివరి నాటికి పూర్తయి సాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని, లిఫ్ట్ ఇరిగేషన్ కు మరమ్మతులు చేపట్టి పైపులైన్లు నిర్మించామని,రెడ్లకుంట మేజర్ కాల్వకు లైనింగ్ చేస్తున్నామని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీరందించి సస్య శ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

### రాజకీయాలు కమర్షియల్ కావడం బాధాకరం..

ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమయమయ్యాయని గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఓట్లు వేశారని ఇప్పుడు పూర్తిగా కమర్షియల్ కావడం చాలా బాధాకరమని ఇలాంటి రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించ కూడదని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.గ్రూప్ తగాదాల వల్ల కొన్నిచోట్ల తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజక వర్గ స్థాయిలో నాయకుల తగాదాల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హెచ్చరించారు. కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,నేను నిరంతరం కృషి చేస్తున్నామని 2023 డిసెంబర్ 7న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి నేటి వరకు ఎలాంటి సెలవులు తీసుకోకుండా రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచాలో అలా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని మీరు గర్వించేలా మీ ఉత్తమన్న నిజాయితీగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చే ఐదేళ్లు కూడా మన ప్రభుత్వం ఉంటుంది కాబట్టి ఈ ఎనిమిదేండ్లు కోదాడ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ నియోజకవర్గం గా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తదుపరి కోదాడ నియోజకవర్గంలో గెలిచిన నూతన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,పి సి సి డెలిగేట్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# నమ్మికొలిచే దైవం దుబ్బమల్లన్న క్షేత్రం

## తరతరాలకు మరువని ఇలవేల్పు: నినాదం సిఇఓ మోహన్ పూసాల

**జమ్మికుంట, డిసెంబరు 21 (నినాదం):** పాలకులు,ఆధ్యాత్మిక పిపాసకులు అభివృద్ధిపై దృష్టిసారిస్తే ధర్మారం దుబ్బమల్లన్న క్షేత్రం మరో కొమురవెల్లిగా విరాజిల్లుతుందని నినాదం దినపత్రిక సిఇఓ మోహన్ పూసాల అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం,ధర్మారం లోని దుబ్బ మల్లన్నను ఆయన కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ఆలయ కమిటీ చైర్మన్ ముద్దమల్ల రవి ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడారు. దుబ్బ మల్లన్న ఆలయానికి ఎంతోచరిత్ర ఉందన్నారు. కోరుకున్న మొక్కులు ఖచ్చితంగా తీరుతాయనే నమ్మకంతో భక్తుల భవిష్యత్తు తరాలు సైతం కొలుస్తున్నట్లు చెప్పారు. సుమారు 14 ఎకరాల స్థలం,రోడ్డు రవాణాతో పాటు రైల్వే ప్రయాణ సదుపాయం గల సదరు ఆలయానికి తగిన అభివృద్ధి తోడైతే జిల్లాలో మరో



అతిపెద్ద దైవ క్షేత్రంగా మారుతుందని మోహన్ తెలిపారు.అనంతరం మోహన్ కుటుంబ సభ్యులు బోనం చెల్లించగా,పూజారులు వారితో నదరు పట్నం వేయించారు .అటుపై గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ రవి వెంట మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ దేవేందర్ రెడ్డి మల్లయ్య ఓదెలు తదితరులు ఉన్నారు.

# పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 21( నినాదం ):** తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు వేడుకల ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులను ఉత్సాహపరిచారు.నేపథ్యం ఏదైనా... విజయం మీదే విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ, ఒక వ్యక్తి నేపథ్యం వారి భవిష్యత్తును నిర్ణయించదని అన్నారు. ఇందుకు ఉదాహరణగా, ఒక సాధారణ ఆటో డ్రైవర్ కుమారుడైన హైదరాబాద్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన తీరును వివరించారు. అలాగే క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ గొప్పతనాన్ని, క్రీడల పట్ల ఆయనకున్న అంకితభావాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు.క్రీడల్లో గాయాలు సాధారణమని పేర్కొన్న ఆమె, న్యూరోప్లాస్టిసిటీ అనే శాస్త్రీయ అంశం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మెదడు శరీరం కష్టాలను తట్టుకుని, తిరిగి కోలుకుని కొత్త నైపుణ్యాలను ఎలా నేర్చుకోగలదో వివరించారు.

### ఇతర ప్రముఖుల ప్రసంగాలు:

ఖయ్యూం (అసిస్టెంట్ సెక్రటరీ): విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికితీసి, వారిని క్రీడా రంగంలో ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రేరణ నింపుతూ



ప్రసంగించారు. జీవితంలో గానీ, ఆటలో గానీ వెనుకబడినప్పుడు తిరిగి అంతే వేగంతో పుంజుకోవాలని ఓటమి విజయానికి తొలిమెట్టు అని తెలిపారు.

ఖ్వాజా ఫరీద్: నల్గొండలో ఇన్స్టిట్యూట్ స్థాపన, అక్కడి మౌలిక సదుపాయాల గురించి వివరించారు. సంస్థ విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమం చివరలో, వివిధ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ మరియు ఇతర అతిథులు బహుమతులు, మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.



# ఓటీటీలోకి రివాల్వర్ రీటా

నాయికా ప్రాధాన్య చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచే వారిలో కీర్తి సురేశ్ ఒకరు. ఆమె నటించిన లేటెస్ట్ లేడీ ఓరియెంటెడ్ మూవీ 'రివాల్వర్ రీటా'. నవంబరులో థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ఓటీటీ రిలీజ్ డేట్ తాజాగా ఖరారైంది. ఈ నెల 26 నుంచి ఇది 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. క్రైమ్ కామెడీ నేపథ్యంతో దర్శకుడు జె.కె. చంద్రు ఈ సినిమాని తెరకెక్కించారు. రాధికా శరత్‌కుమార్, సునీల్, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కథేంటంటే?: డాన్ డ్రాకులా పాండ్యన్ (సూపర్ సుబ్బరాయన్) ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టిస్తాడు. అతన్ని ఎలాగైనా హత్య చేసి తన సోదరుడి చావుకు ప్రతీకారం తీర్చుకోవాలని నర్సింహారెడ్డి (అజయ్ ఘోష్) ఓ ముఠాతో రూ.5 కోట్లకి ఒప్పందం కుదుర్చుకుంటాడు. దీనిలో భాగంగా పాండ్యన్‌ను హనీట్రాప్ చేసేందుకు ప్రణాళిక రచించగా.. అతడు డ్రగ్స్ మత్తులో ఓ ఇంటికి వెళ్లబోయి పొరపాటున పక్క వీధిలో ఉన్న రీటా (కీర్తి సురేశ్) ఇంటికి వెళ్తాడు. అక్కడ అనుకోకుండా జరిగిన గొడవలో రీటా తల్లి (రాధికా శరత్ కుమార్) కొట్టిన దెబ్బకు పాండ్యన్ అక్కడిక్కడే మరణిస్తాడు. మరి, ఆ తర్వాత ఏమైంది? డ్రాకులా పాండ్యన్ హత్య వల్ల రీటా కుటుంబం ఎలాంటి చిక్కుల్లో పడింది? పాండ్యన్‌ను హత్య చేసి రూ.5 కోట్లు కొట్టేయాలనుకున్న మార్టిన్ ముఠా వల్ల రీటాకి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? తన తండ్రి జాడ వెతుక్కుంటూ వేట మొదలు పెట్టిన బాబీ పాండ్యన్ (సునీల్)కి రీటా కుటుంబం చేసిన పని గురించి తెలిసిందా? లేదా? అన్నది ఈ సినిమా కథ.

# లాభాల బాటలో మోగ్లీ..

## రోషన్ కనకాలకి తొలి సూపర్ సక్సెస్!

యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా నటించిన లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టెనర్ 'మోగ్లీ' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. సందీప్ రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా నటించగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించారు. డిసెంబర్ 12, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, విడుదలైన తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. సినిమా విడుదలైన తొలి వారంలోనే బ్రేక్ ఈవెన్‌ను దాటడం విశేషం. సుమారు రూ.8 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'మోగ్లీ', థియేట్రికల్‌తో పాటు నాన్-థియేట్రికల్ రైట్స్ ద్వారా మొత్తం దాదాపు రూ.10 కోట్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం. దీంతో నిర్మాతలకు లాభాలు అందించిన సినిమాగా 'మోగ్లీ' నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం విజయవంతంగా రెండో వారంలోకి అడుగుపెట్టింది.రోషన్ కనకాల నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. యంగ్ హీరోగా ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, యాక్షన్ సన్నివేశాల్లో చూపిన ఎనర్జీ ఆకట్టుకుంటున్నాయని విమర్శకులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా విలన్ పాత్రలో బండి సరోజ్ కుమార్ చేసిన నటన సినిమాకు పెద్ద ప్లస్‌గా మారింది. ఆయన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌కు ప్రత్యేకంగా ప్రశంసలు దక్కుతున్నాయి. లవ్, యాక్షన్, ఎమోషన్ మేళవింపుతో తెరకెక్కిన



'మోగ్లీ' యువతను థియేటర్లకు రప్పించడంలో సక్సెస్ అయింది. ఈ విజయంతో రోషన్ కనకాల కెరీర్‌కు మంచి బూస్ట్ లభించినట్లుగా టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. రెండో సినిమాతోనే లాభాల బాట పట్టిన హీరోగా రోషన్ పేరు నిలవడం విశేషం. మొత్తానికి తనయుడు సినిమా మంచి హిట్ కొట్టడంతో సుమతో పాటు రాజీవ్ కనకాల ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి.

NINADAM CINEMA



# యశ్ టాక్సిక్‌లో కియారా ఫస్ట్ లుక్ రిలీజ్

యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాలోని కియారా ఆడ్వాణీ లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. నదియా అనే పాత్రలో ఆమె నటిస్తున్నారని తెలిపింది. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరీనా కపూర్, నయనతార, శ్రుతి హాసన్ తదితర పేర్లు తెరపైకి వచ్చాయి. వీరిలో ఎవరు నటిస్తున్నారన్న దానిపై స్పష్టత లేదు. కియారాను పరిచయం చేసినట్లే పోస్టర్లతోనే మిగతా హీరోయిన్ల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు సమాచారం. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టామన్నారు. యశ్ 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతుంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రోషన్ ఛాంపియన్ టీంకు సమంత సపోర్ట్



టాలీవుడ్ యాక్టర్ రోషన్ మేక లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ఛాంపియన్. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాను డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన గిర గిర గింగిరాగిరే సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా మరో సాంగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఐయామ్ ఏ చాంపియన్ లిరికల్ వీడియో సాంగ్‌ను సాయంత్రం 5 గంటలకు స్టార్ హీరోయిన్ సమంత లాంచ్ చేయనుంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రానుందని.. రోషన్ ఇందులో ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించబోతున్నాడని హింట్ ఇచ్చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గానటిస్తుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787